ప్రజాశక్తి

Vol. 1, no. 218

(Jul. 14, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 218

(Jul. 14, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

అణాలు

శ్రీ

ప్రతి

టి 1] బెజవ -46 ఆదివారం [సంచిక 218

ఈ సంచికలో

దేశమంతటా పోస్టల్ కార్మికుల సమ్మె

బొంబాయి, జూలై 13

బొంబాయి వరుసవర్ కౌర్కి సంబంధించిన 150 మంది పోస్టల్ ... సమ్మె ... పోస్టలువమ్మె పార్యమైనంతవరకు జరుపు కుందుకు బొంబాయి పోస్టలు డిపార్టుమెంటు వారు ప్రయత్నిస్తున్నారు. పోస్టుమాస్టరు జనరల్ మిస్టర్ షాలాం ఈవేళ బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్‌తోనూ, పోస్టలు పనివారి సంఘ కార్యదర్శి శ్రీ దాల్వీతోనూ సంప్ర దించడానికి పూనా వెడుతున్నారు.

"మిలిటరీ సహాయంవలన మన సమస్య తీరదు పోస్టలు గుమాస్తాలు బట్వాడా చేయడానికి ఒప్పుకోవడంలేదు. 14 రాత్రినుంచి టెలిగ్రాపు పనివారుకూడా సమ్మె కడితే, ఒక్కవార్తకూడా నడవదు" అని చెప్పేను, షాలాం.

ప్రధాన కేంద్రాలలో సమ్మె ముమ్మరం

బొంబాయి, జూలై 12

ప్రెసిడెన్సీ పోస్టుమాస్టరు ఖాన్ బహద్దరు ఖంబట్టా, పనివారు దొరకడం లేదని వాపో యేరు. పుద్యోగాలు కోరుతూ 8 వందల దర ఖాస్తులు మాదగ్గర విలువపున్నాయి. అందులో 250 మందిని పిలిచేం. 75 గురు వచ్చేరు, కమర్ని సమ్మెదారుల స్థానాలలో పెడు తున్నారని వినగానే వలబై మందికి పైగా వెళ్ళిపోయేరు "అని పరిస్థితుల తీవ్రతను చెప్పారు.

గిర్నీకాంగార్ యూనియను, బొంబాయి విద్యార్థిసంఘము మొదలయిన 12 సంఘాలు సమ్మెను సమర్థిస్తూ, సమ్మెదారుల కోర్కె లకు సానుభూతి తెల్పాయి.

పూనా, జూలై 12

పూనా, మిరాజ్, కొల్హాపూర్‌లలో సమ్మె రెండోరోజు జరుగుతూంది. మారల్, అహ మ్మదాబాద్‌లలోకూడా నిన్నటినుంచీ పనివారు సమ్మె చేస్తున్నారు.

కలకత్తా, జూలై 12

కలకత్తాలో పోస్టలు పనివారు నూటికి మూరుగురు సమ్మెలో చేరారు. ... ప్రాం లో కొద్దిమంది మాత్రమే సమ్మెలో పాల్గొంటు న్నారు.

కలకత్తా, జూలై 12

సమ్మెను ధ్వంసం చేయడానికి ఏభయి మంది సైనికులను పోస్టలుపనిలో వినియో గించేరు.

మద్రాసు, జూలై 12

మద్రాసు రాష్ట్ర పోస్టల్ పనివారిసంఘం యొక్క అత్యవసర సమావేశంలో 13 వ తేదీ రాత్రినుంచి సమ్మెలో చేరడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

లాహోరు, జూలై 12

ఇంతవరకు కార్యనిర్వాహక వర్గంవారు సమ్మె చేయాలన్నా అంగీకరించని ఇక్కడి పనివారు ఈవేళ సమావేశమై వెంటనే సమ్మెలోచేరాలని ఏకగ్రీవంగా తీర్మానించేరు.

మద్రాసులోకూడా ప్రారంభం

లక్నో, జూలై 12

బరెల్లీ, ఫైజాబాద్, ఝాన్సీ, బనారస్, అలహాబాద్, నైనిటాల్, లక్నో మొద లయిన కేంద్రాలన్నింటికీ సమ్మె పాకింది. నైనిటాల్, లక్నోలలో పనివారు నూటికి మూర్గురూ సమ్మెలో చేరేరు.

న్యూఢిల్లి జూలై 12

బొంబాయి, పూనా, కాలికట్, కలకత్తా, ఢిల్లీ, ఆగ్రా, డెహరాడూన్, అలహాబాద్, బరెల్లీ, కాన్పూర్, లక్నోలలో నూటికి మూరుగురూ పోస్టలు పనివారు సమ్మెలో పాల్గొంటున్నా రనీ, ముస్సోరీ, ఝాన్సీ చిట్టగాంగ్, ఢక్కా, రాయపూర్, బిలాస్‌పూర్, జబ్బల్‌పూర్, కోయంబత్తూర్ మధుర, బెంగళూర్ లలో సమ్మెలో హెచ్చు మంది చేరినారనీ అధి కార వార్తలవల్ల తెలుస్తూంది.

దాల్వీ - ఖేర్ సంభాషణలు

పూనా, జూలై 12

అఖిలభారత పోస్టలు పనివారల సంఘ కార్యదర్శి దాల్వీ నేడు బొంబాయి బి. జి. ఖేర్‌తో సమ్మె విషయమై గంటన్నర సంభా షించారు. తర్వాత సర్వెంట్సు ఆఫ్ ఇం డియా సొసైటీ కార్యాలయంలో గాంధీజీతో 15 నిమిషాలు మాట్లాడేరు. సంభాషణ వివ రాలు తెలుప నిరాకరించారు.

పనివారికోర్కెలు న్యాయమైనవి

జబల్పూర్, జూలై 12

నేషనుపద్ద జవహర్లాల్‌నెహ్రూను కలుసు కున్న పోస్టలు సమ్మెదారులను గురించి నెహ్రూ ఇలా చెప్పేరు.

"పోస్టలు పనివారికిస్తున్న జీతాలు చాలా తక్కువ, పని చాలా ఎక్కువ. పోస్టలు పని వారి కోరికలు న్యాయసమ్మతమైనవి. ఈవిష యంలో ప్రభుత్వానిదే తప్పు".

ప్రజలనుంచి కాంగ్రెసు దూరమై పోతూంది

జయప్రకాశ నారాయణ ప్రకటన

బొంబాయి, జూలై 12

కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకుడు జయ ప్రకాశ్ నారాయణ్ ఇలా ప్రకటించాడు.

బ్రిటిష్‌వారేర్పరచే రాజ్యాంగ నిర్మాణ సభలో కాంగ్రెస్ పాల్గొనాలన్న కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నిర్ణయాన్ని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆమోదించింది. ఆ సభను ప్రజా పరిత్యక్తని అనడం పొరబాటు. ఇప్పుడు వర్కింగ్‌కమిటీ విధానాన్ని వ్యతిరే కించినవారొక దాని కార్యక్రమం నిర్ణయించు కోవాలి.

"ఇప్పుడు రాజ్యాంగ సభలో పాల్గొన డం మన దృక్పథాన్ని చెరగొట్టుతుంది. విప్లవ శక్తిని తగ్గించి సంతృప్తిని, సోమరితనాన్ని పెంపొందిస్తుంది. కేవలం రాజ్యాంగ సభలోకి వెళ్ళకున్నా మనమొక కార్యక్రమాన్ని ఇచ్చి నట్టు కాదు.

"రాజ్యాంగ సభ చర్చలలో స్వతంత్రం ప్రజాస్వామ్యం సాధించగలమన్న భ్రమలను ఆదియావలను. సోమరితనాన్ని మనం ఎదు ర్కోవడం అత్యంత ముఖ్యం.

ఈ సంప్రతింపుల మూలంగా బ్రిటిష్ ప్రభు త్వంతో మనం చేయవలసిన సమగ్ర పోరాట దృక్పథం వెనుక్కు నెట్టివేయబడకుండా చూడాలి. ఆ పోరాటానికి ప్రజలను ఆయత్త పరచడం మన కర్తవ్యం.

"అందుకు మనం ఈ క్రింది పనులు చెయ్యాలి కాంగ్రెస్‌కూ ప్రజలకూ మధ్య అఘాతం ఏర్పడింది అందుతో కాంగ్రెసు బలహీనమవుతోంది. దానిని తొలగించాలంటే రైతు కూలీ విద్యార్థి యువకులవద్దకు వెళ్ళాలి. పట్టణాలకు పల్లెలకు వ్యాపించాలి. ప్రజాబలం పెంపొంది సామ్రాజ్య తత్వాన్ని ఎదుర్కో గల విధంగా నిర్మాణయుతులం కావాలి. విప్లవ కార్యక్రమానికి సన్నద్ధులు కావాలి.

"కాంగ్రెస్ నాయకత్వంకూడా ప్రజలను సంఘటిత పరచాలంటూంది కాని వారు రాయబారాలలో పాలనా వ్యవహారాలలో మునిగిపోయ్యారు. పెమూటలు పట్టే కట్టుబ్లుగా తయారయ్యాయి.

(మిగతా 2 వ పేజీలో)

బాధ్యత అధికారులదే

కలకత్తా, జూలై 13

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మృణాల్ కాంతిబోస్ ఈవేళ ఒక ప్రకటనలో ఇలా చెప్పారు.

"పోస్టలు సమ్మెవలన పరిస్థితులు మరింత అధ్వాన్నం గాకపూర్వమే ప్రభుత్వం కద లాలి. అధిక శ్రమ, అల్పజీతాలు; పనివారం దరికీ వెంటనే సహాయం అందేటట్లు చేయ డానికి పరిష్కార కర్తను వేయుతమో, మరొక విధానమో గనక జరిగితే, పోస్టలు పనివారి నాయకులు సమ్మె నాపడానికి సిద్ధంగా వున్నారు. పోస్టలు - టెలిగ్రాఫు కా ... డైరెక్టరు జనరలుయొక్క తెలివితక్కువతనం వలన ప్రజోపయోగకరమైన ఈ కాలనిలిచి పోయ్యే దుస్థితి ఏర్పడింది. ఆయన వెంటనే రాజీనామా నిచ్చి, న్యాయమైన ... మార్గం సరిచెయ్యాలి."

నెహ్రూకు అస్సాం ప్రధాని తంతి

షిల్లాంగ్, జూలై 12

పోస్టల్ కార్మికుల సమ్మెను పరిష్కరించ డానికి వెంటనేచర్యతీసుకోవలసిందని కోరుతూ అస్సాం ప్రధాని బర్దొలాయి నెహ్రూకూ, ఇండియా ప్రభుత్వానికీ తంతి యిచ్చాడు.

షిల్లాంగ్‌లో యీవేళ సమ్మె తీవ్రంగా సాగుతోంది. సమ్మెదారులు పికెటింగు ప్రారంభించారు.

సమ్మెకు సహాయపడండి

ఆంధ్ర కార్మికనాయకుని విజ్ఞప్తి

బెజవాడ, జూలై 13

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు, పి. వి. కె. రావు, ఇలా వ్రాస్తు న్నారు:

"ఆంధ్ర రాష్ట్రంలోని ట్రేడ్‌యూనియను లన్నీ పోస్టలుపనివారల సమ్మెను బలపరుస్తూ వారి హక్కులకై ఆందోళన జరిపి పూర్తి సహాయ మివ్వాలని కోరుచున్నాను. తక్కువ జీతగాండ్రగు లక్షమంది పోస్టు ...తుల యితర పనివారల జీతాల ... పెలకడ గురించి విచారించ... ప్రొవిన్షి పోస్టలు డైరక్టరు జనరలు ప్రభుత్వము మూర్ఖపుపట్టుదల అవలంబిస్తున్నారు. సమ్మెకు కారకులయ్యారు. అయిదు సంవత్సరాల్లో 28 కోట్ల రూపాయలు లాభాలు సంపాదించికూడా పనివారల జీతాలు పెంచడానికి వితండ వాద వలు సాగిస్తున్నారు.

"న్యాయమగు పరిష్కారమార్గ మవలం బించకుండా సమ్మెను భగ్నము చేయుటకు మిలటరీని, స్కౌటుపిల్లలను దినానికి రూ 5/ జీతంతో దొంగ కూలీయిగా ఉపయోగించి కార్మిక వర్గాని కంతకూ దెబ్బతీయ ప్రయత్ని స్తున్నారు. ఆంధ్రకార్మికులు మేల్కొని తమ సోదర తపాలా పనివారల పోరాటానికి అన్ని విధాల సహాయపడి సమ్మెను విజయ వంతం చేయాలని హెచ్చరిస్తున్నాను."

Microfilmed from photocopy

అన్నదమ్ముల మధ్య వైరం కూడదు!

బాధ్యత ... త్యా...

నే

సిలోన్ భారతీయులసమస్యపైగాంధీజీ

పూనా, జూలై 12

ఈవేళ ప్రార్థన సమయంలో గాంధీజీ, సిలోన్ భారతీయుల సమస్యపై యిలామాట్లాడారు.

"సిలోన్‌లో రాజ్యాంగ సంస్కరణలు అమల్లోకి వచ్చాయి కాని, అందులో చెప్పుకో దగ్గ ఘనత యేమియూలేదు. భారతీయుల్ని సిలోన్ నుంచి పంపివేయాలని వారు సంకల్పించుకున్నారు. భారతీయులక్కడికి కార్మికులుగా వెళ్ళేరు. అతికష్టమైన, అనారోగ్యమైన, పరిస్థితుల్లో వారు పనిచేస్తున్నారు. ఆ దేశాన్ని వారిప్పుడు విడిచిపెట్టటం దుర్భరంగా ఉంది.

సిలోన్ ప్రజలతోబాటు వారు సమాన హక్కులు కోరుతున్నారు. కాని, సిలోన్ ప్రభుత్వం నిరాకరిస్తోంది భారతీయులు రెండు గ్రూపులపై స్వాధీనపరచుకుని చేసుకోవడమే కొంత వాదన తెస్తుంది. వారు భారతీయులైతే భారతదేశానికి వెళ్ళిపోవాలంటూంది. భారతీయులు కాకపోతే, సిలోన్ ప్రజలలో కలిసి పోవాలంటూంది. మరికొంతమంది, ఎట్టి పరిస్థితుల్లోను భారతీయుల్ని సిలోన్‌లో ఉంచకూడదని మొండిపట్టు పడుతున్నారు.

"ఇది చాలా విచిత్రంగా ఉంది. భారతీయులు సిలోన్ ప్రజలు అన్నదమ్ములవంటివారు ఇండియా, సిలోన్‌ల మధ్య ఒకచిన్న సముద్రపు పాయ ప్రవహిస్తుంది. బలమైన ఒక మనిషి దాన్ని సులభంగా ఈది, అవలిఒడ్డును వెళ్ళవచ్చు. భారతీయులు, సిలోన్ ప్రజలు ఒకే సంగుజాతికి చెందినవారు. సిలోన్ ప్రజల మతం బౌద్ధమతం, బౌద్ధమతానికి జన్మస్థానం భారతదేశం, కాబట్టి, ఉభయులమధ్య కలహాలు సహించరాని విషయం.

"ఈసమస్యనుపరిశీలించడానికిఅఖిలభారత కాంగ్రెసు కమిటీ 4 గురితో కూడిన ఒక ఉప సంఘాన్ని నియమించింది. అందులో కాంగ్రెసు అధ్యక్షుడు, రాజాజీ, రామచంద్రన్, అరణ్యకమ్‌గారలు సభ్యులుగా ఉన్నారు.

"సిలోన్‌లోఉన్న భారతీయ కార్మికులు సమ్మెచేశారు. దాన్ని ఉపసంహరించవలసిందని కాంగ్రెసు సలహాయిచ్చింది. సిలోన్ ప్రభుత్వాన్ని చిక్కుల్లో పెట్టడం కాంగ్రెసు ఉద్దేశంకాదు; సోదరభావంతో రాజీ చేసుకోవటమే కాంగ్రెసు ఉద్దేశం.

"ఈవిషయంలో మీ కర్తవ్యం ఏమిటో ఉభయులకు సరియైన మార్గం చూపవలసిందని భగవంతుని ప్రార్థించండి. మీ సోదరులైన సిలోన్ భారతీయుల కష్టసుఖాలను తెలుసుకోండి."

సిలోన్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కొలంబో, జులై 12

సిలోన్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు తొండమాన్, ఒక ప్రకటనలో యిలా తెలియజేస్తున్నాడు:

"సిలోన్ రాజ్యాంగచట్టాన్ని గురించి సిలోన్ మంత్రులు బ్రిటిష్ ప్రభుత్వంతో రాయబారాలు చేయగా లేదిది. భారతీయులకు వోటింగు హక్కు, పౌర హక్కు ఇచ్చే విషయంలో ఇండియా ప్రభుత్వముతో రాయబారాలు చేయడానికి అభ్యంతరం చెప్పకుండా బోధపడదు. ఇతరదేశాల్లో వసించే భారతీయుల విషయమై ఇండియా ప్రభుత్వానికి ఆయా ప్రభుత్వాలకూ మధ్య సంప్రదాయమైన ఏకాభిప్రాయం ఉంది అనేకసార్లు ఇండియాప్రభుత్వం సంప్రతింపుల జరపడానికి ప్రయత్నిస్తే, సిలోన్ ప్రభుత్వమే అటంకపరుస్తూ వచ్చింది. ఉభయ ప్రభుత్వాలమధ్య త్వరలో రాజీ జరగడానికి బ్రిటిష్ ప్రభుత్వం కూడా వ్యతిరేకించదు."

సిలోన్ భారతీయ నాయకునికి నెహ్రూ టెలిగ్రాం

కొలంబో, జులై 12

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ సిలోన్ భారతీయ కాంగ్రెసు అధ్యక్షునికొక టెలిగ్రాం ఇచ్చాడు. తాను త్వరలో సిలోన్ వస్తానని. ఈలోగా రామచంద్రన్, అరణ్యకం గారు ప్రాథమిక విచారణ కోసం సిలోను వస్తారని. తెలియజేశాడు.

తోటల యజమానులతో సంప్రతింపులు

కొలంబో, జూలై 12

చిన్న టీ, రబ్బరు తోటల యజమానులకూ, భారత నాయకులకూ మధ్య హట్టన్‌లో సంప్రతింపులు ప్రారంభమయాయి. దీన్నిమ చేయబడ్డ కార్మికులు తిరిగి పనుల్లో ప్రవేశించడానికి రిజిస్టర్ చేయించుకొనేసమస్య ఈసమావేశంలో చర్చించబడింది. వ్యక్తుల్నిబట్టి విషయాలు తీసుకోవాలని అభిప్రాయాలు వచ్చాయి.

ఈ వేళ కూడా సంప్రతింపులు జరుగుతున్నాయి.

(1వ పేజీ తరువాయి)

"కాబట్టి అసెంబ్లీని వ్యతిరేకించే కాంగ్రెస్ వాదులందరూ, కేవలం కాంగ్రెస్‌ను పోరాటానికి సన్నద్ధం చెయ్యాలి. పోరాట మెలాగూ తప్పదు.

"బ్రిటిష్‌వారేర్పరచేరాజ్యాంగనిర్మాణసభకు నెహ్రూ కొత్త వ్యాఖ్యానం చేస్తున్నాడు ఇదెలా సర్వస్వతంత్రమైందికాదో ప్రజలకు తెలపాలి నిజమైన స్వతంత్ర మెలాంటిదో ప్రజల్లో ఆందోళన చెయ్యాలి.

"రాజ్యాంగసభ అధ్యక్షుడు భారత స్వతంత్రం ప్రకటించి స్వతంత్ర తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలి. బ్రిటిష్ సేనలను పై పాయిని బ్రిటిష్ పెట్టుబడిని భారతదేశం నుండి పంపించి వేయాలని ప్రజలు డిమాండు చెయ్యాలి.

"ఆనకలో బ్రిటిష్ వారులతో ప్రజాస్వామ్య వ్యతిరేకశక్తులతోరాజీచేసుకోవడమేఅవుతుంది. అవకాశం స్వతంత్ర పోరాటరంగంగా మారిస్తే అదిసఫలమై కాంగ్రెస్ సరైన మార్గానికి వస్తుంది.

"నిజమైనస్వతంత్ర పోరాటానికిసన్నద్ధులు కావడమే ప్రతి కాంగ్రెస్‌వాది కర్తవ్యం."

హైద్రాబాదు పరిస్థితులు - అనీజ్

హైద్రాబాదు జూలై, 11

ముస్లిం లీగు అధ్యక్షుడు జిన్నా బహిరంగ సభలో ఉపన్యసించాడు.

"కాశ్మీర సంస్థానంలో ముస్లిం మహాసభ ఆందోళన మహారాజా గారి అధికారాన్ని బాధ్యతాయుత ప్రభుత్వానికి చెప్పాను కాని అదె. సుకుచెప్పానంటే రాజేపోవాలంటున్నారు కొందరు ఆందోళన చేస్తున్నారని ముస్లింసభ ఆశయం అది కాదని చెప్పేందుకే" "కాశ్మీర సంస్థాన పరిస్థితి వేరు ఇక్కడి పరిస్థితి వేరు"అన్నాడు.

హైదరాబాదులో అక్కడిపరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగ సంస్కరణలు సంపాదించడమే రాజకీయ పార్టీల ఆశయంగా ఉండాలని తప్పుకున్నాడు.

ప్రజాస్వామ్యం అంటే చాలవని యదార్థ పరిస్థితులు చూడాలని పాకుచెప్పారు. ఎన్నికలలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పోటీచేయాలన్నాడు. హైదరాబాదు సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయన్నాడు

ముస్లింస్త్రీలు జిన్నాకు 13 వేల రూ. నిధి ఇచ్చారు.

బ్రిటిష్ ప్రతిపాదనలను అంగీకరించరాదు.

పాట్నా, జులై 12

జులై 27, 28 వ తేదీల్లో బొంబాయిలో జరుగనున్న ముస్లింలీగ్ కౌన్సిల్‌కు పయ్యాద్ బద్రుద్దీన్ (బీహార్ రాష్ట్ర లీగు కార్యదర్శి) ఒక తీర్మానం పంపాడు.

బ్రిటిష్ ప్రతిపాదనలను అంగీకరిస్తూ గత సమావేశంలో చేసిన తీర్మానాన్ని రద్దుచేయాలని, కాంగ్రెసు వ్యాఖ్యానంబట్టి రాజ్యాంగ శాసనం రాకుండా నిరోధించాలని ఆ తీర్మానంలో ఉంది.

సింధు మంత్రివర్గంపై విశ్వాసరాహిత్యం

కరాచి, జులై 12

రాజ్యాంగ నిర్మాణసభకు ఎన్నికలు ముగిస్తూనే అధ్యక్షుడు గవర్నర్ సందేశం చదివాడు. అందులో అసెంబ్లీ సమావేశాన్ని వాయిదా వేసినట్లువుంది. అందువల్ల మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం చర్చకు రాలేదు.

కాంగ్రెస్‌పార్టీవారు వైస్రాయికి ఈవిషయము వ్రాస్తున్నారు.

కొత్త ఎన్నికలు కావాలి

సింధు ప్రధాని ఇలా అన్నాడు.

"సెప్టెంబరులో అసెంబ్లీ సమావేశమవుతుంది. అందులో మేము ఓడిపోతే తిరిగి ఎన్నికలు జరగాలని కోరుతాము.

"ఇప్పటి అసెంబ్లీ రాజ్యాంగ ఎన్నికలకే సమావేశమయింది. కాబట్టి విశ్వాసరాహిత్య తీర్మానం చర్చకు రాక వీల్లేకపోయింది"

రాజ్యాంగ సభ మద్రాసు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

మదరాసు, జూలై 12

మదరాసు కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ ఈరోజు మధ్యాహ్నం రాజ్యాంగ నిర్మాణ సభ ఎన్నికలకు తమప్రతినిధులకు నామినేట్ చేసే నిమిత్తం సమావేశమయ్యారు. ప్రకాశం గారు వర్కింగు కమిటీ సూచనలను చదివి వినిపించారు ఇక్కడిమంది పంపవలసినవర్యులలో 9 మందిని వర్కింగ్ కమిటీ సూచించిందని. వారితో చేర్చి 45 మంది పేర్ల జాబితా చిత్తుప్రతిని చదివి వినిపించారు.

విద్యార్థులకు కార్మికులకు సరయిన ప్రాతినిధ్యం ఆ జాబితాలోలేదని విమర్శ వచ్చింది. జాబితాను తయారుచేసేందుకు, ప్రకాశం, రాజాజీ, ఆంధ్ర మద్రాస్ తమిళ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులతో ఒక కమిటీని వేయాలని కాశేశ్వరరావు చేసిన సూచన ఓడిపోయింది.

★

మద్రాసు, జులై 13

మదరాసు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగ నిర్మాణసభకు ప్రతినిధులనుగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

1 రాజగోపాలాచారి 2 డాక్టర్ [illegible] 3 సర్. యన్. గోపాలస్వామి అయ్యంగార్ 4 సర్ అల్లాడి కృష్ణ స్వామి అయ్యర్ 5 కె సంతానం 6 బి శివరావు 7 కమలాదేవి 8 అమ్ము స్వామినాథన్ 9 యన్. హెచ్. ప్రాటర్ 10 టి జె. యం. విల్సన్ 11 జీరం దిసోజా 12 మునిస్వామి పిళ్ళె 13 పి యమ్. వేలాయుధం 14 పి. కక్కన్ 15 దాక్షాయణి వేలాయుధం 16 [illegible] గోవిందదాస్ 17 వి కేశవరావు 18 యన్. నాగప్ప 19 బొబ్బిలిరాజా 20 కుమారరాజా సర్ ముత్తయ్య చెట్టియార్ 21 కె. మాధవమీనన్ 22 [illegible] రామమీనన్ 23 హెచ్ సీతారామరెడ్డి 24 యన్. సంజీవరెడ్డి 25 [illegible] గోపాలరెడ్డి 26 కె చంద్రమౌళి 27 కళావెంకటరావు 28 శ్రీమతి దుర్గాబాయి 29 వి. యల్. యన్ రాజు 30 టి. ప్రకాశం 31 యన్. జి రంగా 32 అనంతశయనం అయ్యంగార్ 33 పి. పి. రామస్వామి రెడ్డియార్ 34 అంగేశన్ 35 సుబ్రహ్మణ్యం [illegible] 36 టి. టి. కృష్ణమాచారి 37 రామనాథ గోయంకా 38 టి. ఎ. రామలింగం చెట్టియార్ 39 కె. కామరాజ నాడార్ 40 సీతారామరెడ్డి. 41 [illegible] రెడ్డియార్. 42 కృష్ణస్వామిభారతి. 43 డాక్టరు సుబ్బరాయన్. 44 వి. నాదిముత్తు పిళ్ళె. 45 సుబ్రహ్మణ్యం శ్రీకంఠం.

కొత్త శాసనసభ్యుడు

మదనపల్లి జూలై 12

టి. యన్. రామకృష్ణారెడ్డిగారి మరణం వల్ల ఏర్పడిన అసెంబ్లీ స్థానానికి ఆర్. నారసింహరెడ్డి (కాంగ్రెస్)గారు పోటీలేనే ఎన్నుకోబడినారు.

గుంటూరులో మెడికల్ కాలేజీ ప్రారంభం

గుంటూరు, జులై 12

గుంటూరులో మెడికల్‌కాలేజీ ప్రారంభించారు. తాత్కాలికంగా ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ భవనాల్లోనే మెడికల్ కాలేజీ కూడ ఏర్పాటు చేయబడింది. 80 మంది వరకు విద్యార్థులు వచ్చారు.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో

అతివాద నాయకుల ఘోరపతనం

ప్రత్యేక కార్యక్రమం చూపలేక పోయ్యారు

అందుకే వారికాగతి పట్టింది

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కొవాస్జీ జహంగీరు హాలులో జరుగుతున్నది. ఆ సభ సంఘటనకు గుమిగూడిన అతివాద యువకులందరికీ, ప్రధాన తీర్మానంపై ఓటింగుఫలితం తెలియగానే తీవ్రమైన ఆశాభంగం, అసంతృప్తి కలిగాయి.

వర్కింగుకమిటీ తీర్మానానికి వ్యతిరేకంగా 85 ఓట్లు వస్తాయని వారనుకున్నారు. (పార్వర్డుబ్లాకువారు 35, కాంగ్రెస్ సోషలిస్టులు 50 మంది) భవనంముందు సమావేశమై యున్న ప్రజలు అతివాద నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించడం మా విశేషం విన్నారు " ఇంత కన్నా చక్కగా మందుకుపోయే ఏర్పాటెందుకు చేసుకోలేదు; అలా పిరికివాములతో ఉపన్యాసాలివ్వడ మెందుకు?" అని ప్రజలన్నారు.

పత్రికల వ్యాఖ్యలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రాజీ విధానాన్ని వ్యతిరేకిస్తున్న స్వతంత్ర పత్రికలు, అతివాదులు యిలా నడిపోయారేమిటని ఆశ్చర్యపడినవి. అతివాదం చక్కగా పట్టుంపెట్టలేకపోయారని అతివాదులను విమర్శించాయి (ఫ్రీప్రెస్ జర్నల్, జులై 8) మితవాద ధోరణిని బలపరచే పత్రికలన్నీ "అతివాదుల నిర్మూలనం" జరిగిందని సంతోషించాయి. కాంగ్రెస్ నాయకత్వం అవలంబిస్తున్న విధానాన్ని దేశమంతా బలపరుస్తున్నదనేందుకు ఇదే నిదర్శనమని ఆ పత్రికలు రాశాయి.

కాని ఇది ఏమాత్రం నిజంకాదు, నేటి కాంగ్రెస్ విధానం స్వేచ్ఛా స్వతంత్రాలను సంపాదిస్తుందని కాంగ్రెస్‌ను అనుసరిస్తున్న చాలమంది ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నప్పటికీ, రాజకీయంగా పనిచేస్తున్న యువకులు, నిర్మాణయుతులైన కార్మిక కర్షకులలో చాలమంది కాంగ్రెస్ నాయకుల విధానం చూచి ఆందోళన చెందుతున్నారు. అసంతృప్తంపడుతున్నారు. అలాంటివారి సంఖ్య క్రమేణా పెరిగిపోతున్నది. కాని, రాజీ సంధాను వ్యతిరేకిస్తూ అఖిలభారత కాంగ్రెసు కమిటీలోని కాంగ్రెసు సోషలిస్టులు. ఫార్వర్డ్ బ్లాకు సభ్యులు చేసిన ఉపన్యాసాలు క్రమంగా తీవ్రమవుతున్న అసంతృప్తికి నిదర్శనంగా ఏమాత్రంలేవు

అతివాద దృక్పథంగల యువకులలో తమ సోషలిస్టు ఫార్వర్డ్ బ్లాకు నాయకులపై కలిగిన ఆశాభంగం, కోపం సకారణమైనవే కాక, గాలి యెటువీచుతున్నదో కూడా సూచిస్తున్నవి.

నాయకత్వంలో చీలికలు

రాజీ విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెసు సోషలిస్టు, ఫార్వర్డ్ బ్లాకు నాయకులు గట్టిగా నిలుస్తారని కాంగ్రెస్‌లోని తీవ్రవాదులు ఆశించారు.

బ్రిటిష్ ప్రతిపాదనలను పూర్తిగా నిరాకరించాలని తమ నాయకులు వాదిస్తారనుకున్నారు. సంపూర్ణ స్వతంత్రం సాధించుకునేందుకు ప్రజా పోరాటాలను అభివృద్ధి పరచే మార్గాన్ని సూచిస్తారని భావించారు.

ఈ ఊహలకు ఆధారంలేదని బొంబాయిలో ఈమధ్య జరిగిన కాంగ్రెసు సోషలిస్టు నాయకుల సమావేశంలోనే బయటపడిపోయింది.

ఆ సమావేశంలో దాదాపు 22 మంది కాంగ్రెసు సోషలిస్టు నాయకులు పాల్గొన్నారు. బ్రిటిషు రాజ్యాంగ ప్రతిపాదనలను అంగీకరిస్తూ చేసిన వర్కింగు కమిటీ తీర్మానాన్ని అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశములో "వ్యతిరేకించాలా లేదా" అన్న సమస్యను వారు చర్చించారు మోహన్‌లాల్ గౌతమ్ నాయకత్వంక్రింద యు. పి. కాంగ్రెస్ సోషలిస్టులు వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని వ్యతిరేకించరాదన్న అభిప్రాయం వెలిబుచ్చారు.

జయప్రకాశ్ నారాయణ మొదలయినవారు తీర్మానాన్ని వ్యతిరేకించాలన్నారు. "మొదట జయప్రకాశ్ నారాయణ్, లోహియా వంటి ప్రధాన సోషలిస్టు పార్టీ నాయకులు రాజ్యాంగ నిర్మాణ సభలోకి వెళ్ళాలని అభిప్రాయపడ్డారు. అలాగే సోషలిస్టుపార్టీ కేంద్రకమిటీ తీర్మానం కూడా అంది"అని గౌతమ్ అంటూ, ఆ నిర్ణయాన్ని మార్చరాదన్నాడు జయప్రకాశ్ తన పాత అభిప్రాయాన్నిప్పుడు మార్చుకోవాలనడం సరికాదన్నాడు

"కాంగ్రెస్ నాయకత్వం నడపుతున్న రాజీవిధానంతో అసంతృప్తులైన యువకులు, మొత్తంమీద ప్రజలు, మన నాయకత్వం వైపు చూస్తున్నారు. ఇప్పుడు మన మీ రాజీ ధోరణిని వ్యతిరేకించకపోతే, ఆ యువకులు మనమీద విశ్వాసాన్ని గోల్పోతారు" అని సోషలిస్టుపార్టీనాయకులన్నారు.

ఈ సమావేశంలోనే ఓట్లుకూడ తీసుకున్నారు. వర్కింగుకమిటీతీర్మానాన్నివ్యతిరేకించాలన్నందుకు అనుకూలంగా 11 మంది, ప్రతికూలంగా 7 గురూ ఓటుచేశారు. ముగ్గురు నలుగురు తటస్థులుగా ఉన్నారు. మొత్తం మీద అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో అధికార తీర్మానాన్ని వ్యతిరేకించాలనే మెజారిటీ నిర్ణయంవల్ల తేలింది. అయినప్పటికీ అఖిల భారత కాంగ్రెసు కమిటీలో ఉన్న 60 మంది కాంగ్రెసుసోషలిస్టులలో 21 మంది మాత్రమే వర్కింగు కమిటీ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేశారు. వారు బొంబాయి, బీహారు, పంజాబువారు మాత్రమే. యు. పి. సోషలిస్టులు అనుకూలంగానే వోటు చేశారు.

అంటే సభ్యులలో, ఎక్కువమంది కాంగ్రెసు సోషలిస్టులు మితవాదుల రాజీ పద్ధతికి ఓటు చేశారన్నమాట. వ్యతిరేకించినవారిలో సహితం ఊగిసలాట మొంకెత్తింది; అది సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలలో ప్రతిబింబించింది

అతివాదుల ఉపన్యాసాలు

జయప్రకాశ్ ఉపన్యాసంలో తాను వ్యతిరేకించవలసివచ్చినే అని సంకోచపడుతున్నట్లు ప్రకటనకి అనిపించింది బ్రిటిష్ నిర్మిమైన రాజ్యాంగ నిర్మాణసభలో ఏర్పడే ప్రతి ప్రతిష్టంభనకూడ, బ్రిటిష్ అవార్డు నే పరిష్కరించవలసివస్తుందని ఆయన విమర్శించారు కాంగ్రెస్ బ్రిటిష్ ప్రకాశకను అంగీకరించడవల్ల, లీగును తనతో సమానంగా అంగీకరించి నట్లయిందని ఆయనన్నాడు. అందులో మనలోని విభేదాలను మనం పరిష్కరించుకోలేక పోతామని రుజువవుతుందన్నాడు కాంగ్రెస్‌తో మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం రాయబారాలు సాగించేట్లు చేయాలని, అందుకవసరమైన ఒత్తిడికి ప్రజా పోరాటం అవసరమని, జయప్రకాశ్ కోరాడు. కొత్త తాత్కాలిక ప్రభుత్వం వస్తుందని ఆశపడకండని కాంగ్రెస్ నాయకులకు ఆయన సలహాయిచ్చాడు — బ్రిటిష్ వారివ్వరు అన్నాడు.

ఇలాంటివాదంవల్ల నాయకులను ప్రాధేయపడడమే అవుతుంది కాని నాయకులు అనుసరిస్తున్న విధానం రాజీ సంధా అనీ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, భారత సంస్థానాధిపతులకూ ధనిక జమీందారీ వర్గాలకూ లొంగిపోవడమేనని గుండెకు నాటుకొనేట్లు, మాటిగా చెప్పడంకాదు సామ్రాజ్యవాదులు మూటముల్లె సర్దుకొని పోతున్నారని, నాయకులతో స్వతంత్రం వస్తుందని తలచే నాయకుల అడియాసలను తీవ్రంగా ఎదుర్కొనేలేదు. ఇప్పుడు పెరుగుతున్న ప్రజా ఉద్యమాలకు నాయకులు జలాంజలి వదులుతున్నారని నిరసించనేలేదు. ఇక హిందూ-ముస్లిం ఐక్యత నెలా సాధించడమన్న విషమ సమస్యను జయప్రకాశ్ ఎదుర్కొనేలేదు. నిజానికి ఆయన కాంగ్రెస్‌నాయకుల రాజీ సంధాను, విచ్ఛిన్నధోరణిని విమర్శించలేదు.

[G. అధికారి box:] జి. అధికారి

సంపూర్ణ స్వతంత్రంగల ప్రజావరివత్తు కోసం;

స్వయం నిర్ణయమాత్రంపై, న్యాయంపై ఆధారపడే ప్రజాఐక్యతను సాధించడం కోసం

ప్రజాపోరాటాలను అభివృద్ధి చేయడం కోసం.

ఏదైనా విప్లవ కార్యక్రమాన్ని మాలించారా అంటే అదీచేయలేదు.

బ్రిటిష్‌వారేర్పరచిన రాజ్యాంగ నిర్మాణ సభలో పాల్గొనాలన్న మితవాదాభిప్రాయాన్ని జయప్రకాశ్ ఖండించాడంటే, అదేమీ హఠాత్ సంఘటనకాదు. అలామితవాద ధోరణిని బలపరచడమూ, ఇప్పుడు పీక్కు సములతూ మితవాద సంధాను విమర్శించడమూకూడా కాంగ్రెస్ సోషలిస్టు నాయకులు మితవాద నాయకత్వంఎలా వాస్తవస్థితిలో అమోదించడంవల్ల ఏర్పడినవే ఎలాఅంటే.

మితవాదుల పంధాయే వీరిది

(1) బ్రిటిష్ సామ్రాజ్యతత్వం బలహీనమయిపోయిందని భారతదేశంలోను, ఇతర వలస దేశాలలోను చేయరుతున్న స్వతంత్రోద్యమాల ఫలితంగా అధికారమప్పగించే స్థితికివచ్చిందని కాంగ్రెసునాయకులలాగే కాంగ్రెసు సోషలిస్టునాయకులుకూడా విశ్వసిస్తున్నారు స్వతంత్రం రాయబారాలతోనా, లేక మరొకసత్యాగ్రహంతోనాఅన్న దేవారిసమస్య.

యదార్థ పరిస్థితులంగమనిస్తే సామ్రాజ్యవాదులు అధికారమిచ్చేస్థితికి ఇంకా రానేలేదు. పైగా తమ సామ్రాజ్యతత్వ పాలనాన్ని శాశ్వతంగా నిలబెట్టుకునేందుకు కొత్తపునాదులకై వారు ఎత్తులు వేస్తున్నారు. తమ పీడనా విధానంలో భారత ధనికవర్గానికికూడ భాగమిస్తామంటున్నారు. ఈపాడు ప్లానును కప్పిపుచ్చుకునేందుకు భారత పార్టీల తోడ్పాటును కోరుతున్నారు. ఇందులో తమ పరిపాలనకు ప్రాణం పోసుకోవాలనే సామ్రాజ్యవాదుల తహ తహ.

ఇదే బ్రిటిష్ ప్రతిపాదనలకు నిజమైన అర్థం. ఈ ప్రతిపాదనలలో కాంగ్రెస్ నాయకులు స్వతంత్రానికి మార్గమని అంగీకరించితే, పెద్ద పరిశ్రమ యజమానులకు తోడ్పడి, స్వతంత్రప్రియులైన భారత ప్రజలను వంచించిన వారౌతారు

ఈ దారుణ వాస్తవస్థితిని కాంగ్రెస్ సోషలిస్టులు గ్రహించనంలేదు. అందుకనే ఈ రాజీ సంధాను తీవ్రంగా బయటపెట్టకుండా, అందులోనే చేరిపోతున్నారు.

2. వివిధ ప్రాంతాలలో ప్రజా పోరాటాలు లేవదీస్తామని కాంగ్రెస్ సోషలిస్టు నాయకులు చెబుతున్నప్పటికీ, అదికూడ కాంగ్రెస్‌నాయకులు చెప్పే దానికంటేభిన్నమైనదికాదు అంతిమ పోరాటానికి ప్రణాళికం, ప్రజల ఐక్యత అవసరం. నేడు జరుగుతున్న కార్మిక కర్షక, సంస్థాన ప్రజల పోరాటాలనుండే ఆ అంతిమ పోరాటాన్ని నిర్మించుకురావాలి.

గత నవంబరులోజరిగిన కలకత్తా ఆజాద్ హిందు ప్రదర్శనల్లో కాంగ్రెసు నాయకత్వం అవలంబించిన వైఖరి, కాశ్మీర పోరాటాన్ని వారెలా వివరిస్తున్నదీ గమనించినట్లయితే, ప్రజా ఉద్యమాలను నిరుత్సాహపరచి విచ్ఛిన్నపరచటమే కాంగ్రెసు నాయకుల విధానమని స్పష్టపడుతున్నది.

రాజ్యాంగ నిర్మాణసభను నిరాకరించాలని 1921 సహాయ నిరాకరణోద్యమం లాంటి పోరాటానికి సన్నాహాలు చెయ్యాలని జయప్రకాశ్ ఉపన్యసించాడు. కాని నేడు మిల్లులలోనూ, పొలాల్లోనూ, సంస్థానాల్లోను పొంగి పొరలి వస్తున్న ఉద్యమాలగూర్చి ఆయన పల్లెత్తుమాట అనలేదు; ఆ పోరాటాల విషయంలో కాంగ్రెస్‌నాయకులు అనుసరిస్తున్న పంధాను విమర్శించలేదు.

3 ఇక సామ్రాజ్యవాదులు పూర్తిగా ఉపయోగించుకుంటున్న హిందూ ముస్లిం విభేదాలగూర్చి, కాంగ్రెస్ నాయకత్వం అవలంబిస్తున్న పంధాకంటె వేరొక విధానం కాంగ్రెస్ సోషలిస్టు నాయకులకు లేదు. పైగా ముస్లిం ప్రజను మరింత ఘాటుగా దూషించడమే వీరు చేస్తున్నపని. లీగును అనుసరిస్తున్న సామాన్య ముస్లిం ప్రజానీకాన్ని ఐక్యంవైపు సంయుక్త పోరాటంవైపు కొనిరావాలన్న సమస్యలో కాంగ్రెసు నాయకులలాగే సోషలిస్టు నాయకులూ దివాలాకోరుతనం కనబరుస్తున్నారు.

హిందూ ముస్లిం ఐక్యతను సాధించి, సామ్రాజ్యవాదుల, అభివృద్ధి నిరోధకుల విచ్ఛిన్న పంధాను ఓడించగల ప్రధాన విధానం రెండు కాంగ్రెసు సోషలిస్టు విధానంలో అదృశ్యమయ్యా[illegible]

(మిగతా 4వ పేజీలో)

అతివాదపక్షాల కర్తవ్యం

(3 వ పేజీ తరువాయి)

1. సామాన్య రైతుకూలీ పోరాటాల్లో హిందు వులు, ముస్లిములమధ్య ఐక్యతను, సంఘీభావాన్ని చేకూర్చాలి. 2. ప్రజా సామాన్యానికి ప్రాతిపదికగా ఏకభాష్యం, ఏక సంస్కృతి గల జాతులకు స్వయంనిర్ణయహక్కు గుర్తించడం కోసం పనిచెయ్యాలి. అలా అయితే ప్రజల ఓటుతో పాకిస్తాన్ సమస్యను, ఐక్యభారత సమస్యను పరిష్కరించుకోవచ్చు. సామ్రాజ్యవాదుల అవార్డుపై ఆధారపడవలసిన అవసరం ఉండకుండా పోతుంది. అంతేకాక, భారతదేశంలోని వివిధ జాతుల ప్రజలు అందరి యోగక్షేమాలకోసం స్వేచ్ఛగా ఏకీభావంతో, నివసించేందుకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి.

కాని, ఇందుకు బదులుగా అఖిలభారత కాంగ్రెసు సమావేశంలో మితవాద కాంగ్రెసు నాయకుల ఉపన్యాసాలలోని ముస్లిం వ్యతిరేక దండయాత్రయే పోషకులైన ఉపన్యాసాలలోనూ గోచరిస్తుంది.

సంపూర్ణ పతనం

అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో అందరు అతివాదుల ఉపన్యాసాలలోను వారు పోషకులైతుకాని పార్వర్డు బ్లాకువారుకాని పై మూడులోపాలూ కనిపిస్తాయి. అందువల్లనే మౌలానా ఆజాదువారిని హేళన చేయడానికి చాల సులవయింది. ఆయన ఇలా అన్నారు "నాయకత్వం స్వతంత్రం కోసమే పనిచేస్తున్నదని ప్రతిపక్ష సభ్యులు అంగీకరించారు. కేవలం రాజ్యాంగ నిర్మాణసభలో పాల్గొనడాన్ని మాత్రమే వారు ఆక్షేపిస్తున్నారు. అందులో మార్పులు చేయాలనడానికి బదులు పూర్తిగా త్రోసివేయాలంటున్నారు.

"భారతదేశాన్ని విభజించాలన్న దుర్భావన బ్రిటిష్ ప్రతిపాదనలు గోతిలో పాతిపెట్టాయి. అఖండ స్వతంత్ర భారతదేశం రాజ్యాంగ నిర్మాణసభనుంచి ఉద్భవించక తప్పదు. మన మాసభలో ప్రవేశించడానికి భయపడడమెందుకు? రాజ్యాంగసభ మన వాంఛలకు అనుకూలంగా నడవకపోతే, మన పోరాట పద్ధతిని మనం ఎప్పుడైనా అనుసరించవచ్చు."

అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో అతివాదులింత పతనస్థితికి రావడానికి వారి నాయకులకు వాగ్ధోరణి లేకకాదు. మరొక విధానాన్ని చూపించలేకపోవడంవల్లనే.

బ్రిటిష్ ప్రణాళికను అంగీకరిస్తే భారత స్వతంత్రం రాదని, సామ్రాజ్యవాదుల ఎత్తులకు లొంగిపోవడమేనని వారు చెప్పారు. కాని మరింక ఏ ప్రణాళికను అనుసరించాలో వారు చూపించలేకపోయ్యారు.

బ్రిటిష్ అవార్డు పాకిస్తాన్ సమస్యను పరిష్కరించిందని కాంగ్రెసు నాయకులకు దాసిపైగం పాదువిశ్వాసాన్ని అతివాదులు బద్దలయలు చేయలేకపోయారు. ఆ స్లాను మూలంగా, కాంగ్రెస్ - లీగు కక్షలు పెరిగి ఇద్దరూ సామ్రాజ్యవాదంపై ఆధారపడవలసి వస్తుందని, పరస్పరం కలహించుకుంటూ అంతరించవలసి వస్తుందని వారు తెలియచేయలేకపోయారు. హిందూ - ముస్లిం ఐక్యతను నిర్మించడానికి వీరికొక నిర్దిష్ట కార్యక్రమమేమీలేదు.

కాంగ్రెస్ నాయకత్వంయొక్క పోరాట వ్యతిరేకపంథాను పోషలిస్టులు బయట పెట్టలేకపోయినందువల్ల, తమ పోరాట వివాదంకూడా మితవాదుల పోరాటవివాదంలాగే దాటువరి మాటలకింద తేలిపోయింది.

అతివాదులారా ఎక్కడికి?

బ్రిటిష్ సామ్రాజ్యతత్వంతో మితవాదుల విధానం ఎక్కడెక్కడ రాజీకి దారితీస్తుంకో, అలాంటి ప్రతిఅంశంగూర్చి అతివాదులు నేటి పరిస్థితులకు అనువైనట్టు అభ్యుదయానికి దారి జూపేఅచరణ సాధ్యమైన మరొక కార్యక్రమాన్ని చూపించాలి అఖిలభారత కాంగ్రెస్ కమిటీలోని అతివాదుల దౌర్బల్యానికి కారణం వారు కేవలం తయాన్ని వెల్లడించడం తప్ప వేరొకమార్గం చూపించలేకపోవడంవల్లనే. అతివాదులొక ప్రత్యేక పంథాను స్పష్టమైన ఈక్రింది పోరాట వివాదాలపై చూపించగలిగితే కాంగ్రెసులోనూ దేశంలోనూ కూడ వారిమాట చెల్లుబడికాగలదు.

సర్వాధికారాలు ప్రజా పరిషత్తుకే ఉండాలి.

ఏకభాష, ఏక సంస్కృతిగల ప్రత్యేక జాతులకు సంపూర్ణ స్వయం నిర్ణయ హక్కును గుర్తించాలి.

పాకిస్తాన్ ఏర్పడాలా, భారతదేశం ఏకంగా ఉండాలా అన్న సమస్యను బ్రిటిష్‌వారిజోక్యంలేకుండా ప్రజాస్వామ్య పద్ధతితో ప్రజల ఓటింగుమీద పరిష్కరించబడాలి.

ప్రతి రైతు, కూలీ సంస్థాన ప్రజా ఉద్యమాన్ని సంపూర్ణంగా బలపరచాలి.

సందేశం

★

కోగంటి గోపాలకృష్ణయ్య

ఆఫ్రికలో భరతవీరా,
స్వాతంత్ర్య
కంకణంబు పూరించిరారా!
భారతావనిలోన
పట్టెడన్నము లేక
వలసపోయిన నిన్ను
భక్షించు భూతంపై. ఆ॥
సభలు, సత్యాగ్రహాల్
జరుప దండింతునని
అదరిపడుకూ 'స్మట్సు'
బెదరించెను నిన్ను? ఆ॥
తొలిసారి 'పిస్లేను'
బలిగొన్న 'బిల్లును'
కూల్ద్రోయుము నిలచి
కూకటి వ్రేళ్ళతో ఆ॥
నేటాలు, ట్రాన్సువాల్
బొగ్గు, బంగరుగనుల
అంటుకొన్నవి నిప్ల
వాగ్ను లాఫ్రికయంత ఆ॥
నీ రక్త మాంసాల
విలువునా పీల్చు యీ
తెల్లోళ్ళ దౌష్ట్యాల
తల్లక్రిందులుజేయ ఆ॥
మాలపల్లెల బిల్లు
కాలకూట విషంబు
నఖశిఖాంతము జేసి
నాట్యంబు సలుపగా ఆ॥
నాయకర్, దాదూలు
నాయకులు 'నీ కంటు'
గాంధిజీ సందేశ
మందించుచున్నాడు. ఆ॥
'వెనుకంజ వేయకు
చనుము ముమ్మొందుకు'
ప్రాపంచ ప్రజలు నీ
ప్రక్కనే నిల్చెదరు. ఆ॥

కార్మికపోరాటాల వెల్లువ

['పీపుల్స్‌ఏజ్' సంపాదకీయం]

జులై 11 వ తేదీ భారత దేశమంతటా లక్షమంది తపాలా పనివారు సమ్మె చేశారు. మిగతవారు జులై 15 తేదీన వీరితో చేరుతారు. వీరివాంఛలను ఎల్లరందరూ బలపరచాలి.

ఢిల్లీలోని ఉద్యోగుల ప్రభుత్వం ఈ సమ్మెను అణచివేయాలని, విచ్ఛిన్నం చేయాలని ఆశిస్తున్నారు. అందుకు ఈక్రింది ఆయుధాలను ప్రభుత్వం ఉపయోగించజూస్తున్నది.

సేనలను, పోలీసులను ఉపయోగింప జూస్తున్నారు

సమ్మె కూడదంటున్న కొన్ని యూనియన్ల ద్వారా ఏర్పడే విభేదాల వల్ల కొందరెలాగూ పనిచేస్తారని, సంఘసేవ అనే దృష్టితో కొందరిసాయం తీసుకోవాలి.

నిరుద్యోగులుగా ఉన్న కొందరిని కొత్తగా ఉద్యోగాలలోకి తీసుకోవాలి. ఇవి వారిఎత్తులు.

రాజకీయ పక్షాలు ఈ కార్మికోద్యమాలను బలపరచడం తమ విధిగా భావించాలి. ప్రభుత్వం పన్నుతున్న పన్నాగాలను పడగొట్టాలి. శాంతి భద్రతల పేర ఈ న్యాయసమ్మతమైన సమ్మెను భగ్నం చేయను అని ప్రజా ప్రభుత్వాలు ప్రకటించాలి.

సమ్మెదారుల పనులను ఏసమయంలోనైనా సరే ఎవరు చేయబూనుకున్నా వారిని వంచకులని ప్రజలు బహిష్కరించాలి.

ప్రతి ప్రజా పక్షమూ, ప్రతి కార్మిక సంఘమూ, సమ్మెదారులకు తోడ్పడాలి.

ఈ కార్యక్రమాన్ని చక్కగా అమలు జరిపినట్టయితే, అతి త్వరలో తపాలా పనివారి సమ్మె విజయవంతం కాగలదు. కార్మిక వర్గంలోని శక్తివంతమైన ఒక భాగం, స్వతంత్రోద్యమంలోని అంతర్భాగంగా తయారు కాగలదు.

ఈ కార్యక్రమం అమలు జరిగేట్టు చూడడం ప్రతి వ్యక్తీ తన విధిగా భావించాలి.

రైల్వే యజమానుల కొత్త ఎత్తులు

జూన్ 27 వ తేదీన ప్రారంభించవలసిన రైల్వే సమ్మె ఆగిపోయింది. అందుకు కారణం రైల్వే కార్మికుల ప్రధాన వాంఛలను పంచాయతీకి అప్పగిస్తామని, ఇంతలోగా రైల్వే కార్మికులకు అయిదుకోట్ల రూపాయలవరకు సౌకర్యార్థం ఇస్తామని, రైల్వే యజమానులు వాగ్దానం చేయడమేనని అందరికి జ్ఞాపకముంటుంది.

రైలుబాటమీద, రైల్వేకార్ఖానాలలోను పనిచేస్తున్న లక్షలమంది కార్మికులు, సమ్మె ఆపివేయాలన్న అఖిలభారత నిర్ణయాన్ని ఆదర్శప్రాయమైన కట్టుబాటుతో నిర్మాణ శక్తితో యథావిధిగా అమలు జరిపారు.

కాని రైల్వేబోర్డులోని పెద్ద మనుష్యులు సమ్మె ఆపడం కార్మికుల శక్తిహీనతగా భావించినట్టు కనిపిస్తుంది.

రైల్వే కార్మికులను వేరుపరచి అక్కడక్కడా పీడించి, భయభ్రాంతులను చేసేందుకు ఇదే అదనని ఆలోచించారు. కార్మికుల ఐక్యతను, నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేయాలనుకున్నారు.

వ్యక్తిగతంగా రైల్వే ఉద్యోగులు యూనియన్లో తీవ్రంగా పనిచేసే కార్మికులను పనినుండి తొలగించడం వగైరా పనులతో కార్మికులను రెచ్చగొట్ట నారంభించారు. ఇలా అయితే సమ్మెలు వాటంతటవే కొన్ని రాగలవని. అలాంటి సమ్మెలను దమననీతితో అణచివేయగలిగితే, భవిష్యత్తులో కార్మికులు యావద్భారత సమ్మె చేయకుండా చేయవచ్చునని రైల్వే ఉద్యోగులు ఆశిస్తున్నారు.

నార్త్‌వెస్టరన్ రైల్వేలో పైసంగతి సుస్పష్టంగా కనిపిస్తున్నది. చిన్న చిన్న తప్పులు సాకుతో యూనియన్లలో గట్టిగా పనిచేస్తున్న కార్మికులను అరెస్టుచేస్తున్నారు. కార్యాలికంగా పనినుండి తొలగిస్తున్నారు.

ఎం. ఎస్. ఎం. రైల్వేలో, పెరంబూర్ వర్క్‌షాపు కార్మికులు 8000 మంది 10 రోజులు వరుసగా భైఠాయింపుసమ్మె చేశారు. క్రిందటి వారమే వారు పనుల్లో ప్రవేశించారు. 50 మంది కార్మికులపై రైల్వే అధికారులు అక్రమకేసులు పెట్టినందువల్ల కార్మికులు నిరసన సూచకంగా ఈ సమ్మె చేశారు.

ఎస్. ఐ. రైల్వేలో, యూనియన్ కార్యక్రమాన్ని పట్టుదలగా నిర్వహించే తొమ్మండుగురు కార్యనిర్వాహక సభ్యులు సమ్మె లేదుల సందర్భంలో సెలవు తీసుకోకుండా గైరుహాజరయినందుకు వారిని పనుల్లోనుంచి తొలగించివేశారు. ఈ చర్య ఎస్. ఐ. రైల్వే కార్మికుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. నానాటికి కార్మికుల ఆశాంతి హెచ్చుతోంది కార్మికుల్ని శిక్షించేటందుకు రైల్వేఅధికారులు కొత్తకొత్త నిరంకుశపుటుత్తరువులు తయారుచేస్తున్నారు. ఎస్. ఐ. రైల్వేలో ఎప్పుడేమి జరుగుతుందో తెలియదు.

జి ఐ పి. రైల్వేకి చెందిన పరేల్‌వర్కుషాపులో 8500 మంది కార్మికులు వరుసగా 8 రోజులు భైఠాయింపు సమ్మెచేశారు 100 మంది కార్మికులకు న్యాయంగా ఇవ్వవలసిన ప్రమోషన్లు యివ్వనిరాకరించి నందుకు యీ సమ్మెజరిగింది. కార్మికుల సంఘశక్తిని చూచి రైల్వే యజమానులు దిగ్గదిగవరకుదిగి రాక తప్పిందికాదు.

పైసంగతుల్నిబట్టి, రైల్వేఅధికారులు బుద్ధిపూర్వకంగా కార్మికుల్ని రెచ్చగొట్టే విధానం అవలంబిస్తున్నట్లు స్పష్టంగా తెలుసుకోగలం. కేంద్రంలో ప్రజాప్రభుత్వం లేకపోవడం రైల్వేయజమానులకు హుషారిచ్చి ఉండాలి. ఈ వ్యవధిలోనే కార్మికుల సంఘశక్తిని విచ్ఛిన్నంచేస్తే తమ నిరంకుశ విధానాన్ని కార్మికులు ఎదిరించజాలరని రైల్వే యజమానుల అంచనా.

కాని, రైల్వే యజమానులు త్వరలోనే తమ అంచనాలన్నీ తల్లక్రిందులైనట్లు తెలుసుకుంటారు. ఇప్పుడు వారవలంబిస్తున్న కుటిలనీతి తిరిగి వారి నెత్తికే కొట్టుకుంటుంది. వారిప్పుడు భావిస్తున్నట్లు, వేర్వేరుగా కార్మికుల్ని చీలదీసి నిర్బంధ విధానం అమలుపరిస్తే కార్మికశక్తి క్షీణించదు; వేయిరెట్లు అభివృద్ధి అవుతుంది. స్థానిక పోరాటాలలో కార్మికులు అనేక అనుభవాలు సంపాదించి, సంఘీభావం అలవరచుకొంటారు.

వర్కు షాపుల్లోను, లైనుమీద కార్మికుల్ని రైల్వే యజమానులు ఈవిధంగా రెచ్చగొట్టడంవల్ల ప్రజలకు హాని కలుగక మానదు. కాని, దానికంతా బాధ్యత రైల్వే అధికారుల నిరంకుశ విధానమే.

రైల్వే కార్మికుల సమ్మెపట్ల సానుభూతి ప్రకటించిన ప్రజలు ఒక్కవిషయం జ్ఞాపకముంచుకోవాలి. కార్మికుల పోరాటం ముగియలేదు. రైల్వే యజమానుల కొత్త కుట్రను భగ్నం చేయడానికి కార్మికులు సాగించే పోరాటానికి యావన్మంది ప్రజలు చేయూతనివ్వాలి. స్థానిక పోలీసులు రైల్వే అధికారులకు సహాయం చేయకుండా నిరాఘాటంగా ప్రజామంత్రివర్గాలు జాగ్రత్త వహించేటట్లు చేయాలి.

కాశ్మీరు ప్రజాపోరాటం

పదికోట్లమంది సంస్థాన ప్రజావిముక్తికి పోరాటం

భారతస్వాతంత్ర్యానికి సంస్థానాధిపతులే పెద్ద ఆటంకం

[గులాం మొహిద్దీన్]

శ్రీనగరులో వున్నవి రెండే రెండు ఆసుపత్రులు. వాటిలో నేషనల్ హాస్పిటలు వ్యక్తుల యాజమాన్యంలో వుంది. రెండోది మిషన్ హాస్పిటలు. ఈనాటి రెండు హాస్పిటళ్ళూ కాశ్మీర్ ప్రజలమీద డోగ్రా సైనికులు కావించిన దౌష్ట్యాలని ప్రదర్శిస్తున్నాయి. లాఠీఛార్జీలకు గురయైనవారూ, తుపాకి కాల్పులకి పడిపోయిన వారూ మంచాలమీద పడివున్నారు.

అబ్దుల్ రహమాన్

నేషనల్ హాస్పిటలులో ఆరుగురు పెద్దేటప్పటికి తలమీద మూడంగుళాల పొడుగూ అంగుళం వెడల్పాగలగాయంతో రహమాన్ కనిపిస్తాడు. మే 20 వ తేదీన కాశ్మీర ప్రజల జాతీయమహాసభకి తనున్ని నియంతగాఎన్నుకున్నారు. నియంతలు తీసుకొనే జెండాభుజాన వేసుకొని ("జాతీయమహాసభ వర్ధిల్లాలి." "చావో బ్రతుకో నడవండి" అనే మాటలు దానిమీద వుంటాయి) తన సహచరులతో ఖాన్‌కమాల్‌కి నడిచేడు. ప్రభుత్వపు నిషేధం వున్నా అక్కడ వేలకొలది ప్రజలు సమావేశమై "జాతీయ మహాసభ వర్ధిల్లాలి" "కాశ్మీరవింహాం జిందాబాద్" అని కోలాహలం చేస్తూన్నారు.

సభ ముగిసి జనం వెళ్ళిపోయిన వెనక ఆయన సహచరులు అబ్దుల్ రహిమాన్‌ను ముందు పెట్టుకొని ఊరేగిస్తూ పతేకాదల్ వంతెనవేపు బయలుదేరేరు. సందులూ, గొందులూ, పేటలూ, వాడలూ గడిచి ఊరేగింపు ముందుకి సాగింది. వంతెనమీద మాజిస్ట్రేట్ పోలీసు సిబ్బందితోనూ, డోగ్రా సైనికదళంతోనూ నిలబడి వున్నాడు. సైనికులు చేతుల్లో తుపాకులతో సిద్ధంగావున్నారు.

రహమాన్ సహచరులాతని మాజిస్ట్రేటు ముందు నిలబెట్టేరు "మానియంత నీరే అరెస్టుచెయ్యి" అన్నారు.

మాజిస్ట్రేటు ఆసమయంలో చూపిన నీచత్వాన్ని ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరు. తనంతటానే లొంగుతూన్న మనిషిమీద మాజిస్ట్రేటు అధికారం చూపిన క్రౌర్యాన్ని కాశ్మీర ప్రజ ఎన్నటికీ మరవరు. ఆ దేశద్రోహి నెన్నటికీ క్షమించరు.

మాజిస్ట్రేటు అక్కడ ఒక సైనికుడు తుపాకీ తిరగేసి మడమతో అబ్దుల్‌రహిమాన్ నెత్తిపై కొట్టేడు. తల తగిలి రక్తంతో ఒళ్ళంతా తడిసింది. రహమాన్‌ను ఆయన సహచరులు నేషనల్ హాస్పటలుకు మోసుకుపోయేరు.

ప్రక్కగదిలో గులాం నబీ యనే కూలీ మే 21 వ తేదీన తుపాకి కాల్పులలో గాయపడి చికిత్సపొందుతూన్నారు.

అదగ్గరలోనే గాయాలవెంట రక్తం ఆగకుండా ప్రవహిస్తూంటే, విపరీతమైన బాధతో అలమటించిపోతూన్న గులాం హుస్సేన్ ఇతను 18 ఏళ్ళవాడు. పక్కలో కూర్చుని తల్లి ఉపచారాలు చేస్తూంది. కాని, పాపం అమెవలన ఏమవుతుంది?

ఉద్యమం ప్రారంభంనాటినుంచీ ఈహాస్పటళ్ళలో చికిత్సపొందినవారి సంఖ్య చాలా స్వల్పం. లాఠీచార్జీలలోనూ, తుపాకి కాల్పులలోనూ వందలకొద్ది మంది గాయపడ్డారు. కాని వారిలో హాస్పిటళ్ళలో చికిత్స పొందగలిగింది 30, 40 మందికంటె హెచ్చులేరు.

సంస్థానంవారి ఆసుపత్రిలో అసలు గాయపడ్డ వారిని చేర్చుకొనేందుకే నిరాకరించారు.

1931 లో మొట్టమొదటిసారు కాశ్మీర్ సంస్థానంలో ప్రజాపుద్యమం వెల్లివిరిసినప్పుడు విద్యార్థిదశలో వున్న గులాం మొహిద్దీన్ కాలేజీలలోనూ వుద్యమాన్ని నడిపాడు.

కాశ్మీర్ సంస్థానంలో కార్మికసంఘాన్ని నిర్మించి వారి ప్రేమను చూరగొన్నాడు. అఖిల కాశ్మీర కార్మికసభకి అధ్యక్షుడయ్యేడు.

.... శ్రీనగర్ జాతీయ మహాసభకి అధ్యక్షత వహించిన రెండేళ్ళలోనూ శ్రీనగర్‌లో ప్రతివార్డులో మొహల్లా కమిటీలు నిర్మించి ఉద్యమాన్ని దృఢపరచాడు

ఈనాడు కాశ్మీర్ ప్రజాఉద్యమ వార్ కౌన్సిలుకి అధ్యక్షుడు. కాశ్మీర ప్రజల రహస్య ప్రతిఘటనాపుద్యమానికి నాయకుడు.

ఆయనను పట్టుకొనేందుకు కాశ్మీర ప్రభుత్వం పోలీసు - మిలిటరీ దళాలచేత ఇంటింటా సోదాలు చేయిస్తూంది. లక్షలకొలది రూపాయల విలువగల ఆయన ఆస్తిని స్వాధీన పరుచుకుంది అంతతో ఆగలేదు. ఆయన ఆచోకిచెప్తే వేలకొద్దీ రూపాయలు బహుమతులిస్తానంది.

కాని, కాశ్మీర్ ప్రజలు ప్రభుత్వంచూపే ఆశలకి బెదిరింపులకి లొంగి, తమ నాయకుల్ని పట్టియిచ్చేటంత దుస్థితిలో లేరు. వారు మేల్కొన్నారు. డోగ్రా రాజకుటుంబపు నిరంకుశ ప్రభుత్వ దావానలంనుంచి బయటపడడానికి దారిచూపుతూన్న నాయకుల్ని కాపాడుకోవడం తెలుసుకున్నారు.

★

నేషనల్ హాస్పిటలులో చేరినవారిని గురించి పోలీసులు విపరీతమైన ఒత్తిడి పెడుతున్నారు. పైగా గాయపడ్డవారు లేచుకోగానే నిర్బంధించబడతారని పుకార్లు లేవదీశారు. దీని ఫలితంగా గాయాలకి వైద్యసహాయం దొరకకపోయినా ప్రజలు ఇళ్ళపట్టనే పడి వున్నారు.

హాస్పిటళ్ళలో వున్నవారిలో అసాదుల్లా స్థితి చూస్తే ఎవ్వరికైనా హృదయం కలదరిస్తుంది. అతని వయస్సు తా పోగుచేసి 12 ఏళ్ళకి మించవు. గుండెల్లో తగిలిన గుండుదెబ్బతో పడివున్నారు. మాట్లాడే వోపికకూడా లేక, కళ్ళప్పగించి చూస్తూన్న కుర్రవాడిని చూస్తే గుండె తరుక్కుపోతుంది.

నిశ్చింతగా ఆడుకుంటూ ఉండవలసిన వయస్సులోనే అసదుల్లా ఒక కుట్టు పనివాని వద్ద పని నేర్చుకుందుకు కుదిరేడు. తన పోటి కష్టజీవుల్ని ధనవంతుల యొక్క ప్రభుత్వోద్యోగులయొక్క బాధలనుంచి రక్షించగలది, తమతో కష్టసుఖాలలో కలిసి మెలసివుండే కాశ్మీర సింహంలాంటివాడేనని అతడు గుర్తించగలగడానికి రాజకీయాలతో నిమిత్తంలేదు. తనక్షేమంకోసం పనిచేసే షేక్ అబ్దుల్లా అరెస్టుని నిరసిస్తూ జరిగిన సభలో అసదుల్లా పాల్గొన్నాడు. అనేదానికి కొద్దిలోతప్పిందికాని, ప్రాణాలు బలి ఇవ్వవలసినవాడే

ఈ విధంగా ఎందరో ప్రజలు హిందువులు ముస్లిములు, సిక్కులు, పెద్దలు-పిన్నలు, స్త్రీలూ పురుషులూ కూడాఎన్నిబాధలకైనా తల ఒగ్గుతున్నారు. ప్రభుత్వం ఎన్నిబాధలు పెట్టినా వారి స్వాతంత్ర్య వాంఛను చంపలేదు.

"అమృతసర్ సంధి రద్దుకావాలి, కాశ్మీర్ విడిచిపో! డోగ్రాల నిరంకుశ ప్రభుత్వం అంతరించాలి" అనే నినాదాంతో వారుతమ గమ్యాన్ని సాధించేవరకు విశ్రమించరు.

ఈనాడు కాశ్మీర ప్రజలు పోరాడుతూన్నది తమ ఒక్కరికోసమేకాదు భారతదేశంలో నలుమూలలావున్న 584 సంస్థానాలలో నిరంకుశ ప్రభువుల పరిపాలనలో నలిగిపోతూన్న పదికోట్లమంది ప్రజల స్వాతంత్ర్యంకోసం వారు పోరాడుతూన్నారు.

బ్రిటిష్ భారత భాగంలో విజృంభిస్తూన్న జాతీయోద్యమాన్ని అణచట్టానికై బ్రిటిష్‌వారు ఉపయోగించుతూన్న 584 గురు పంచమాంగ దళంవారినినిర్మూలించేందుకు మేము పోరాడుతూన్నాము.

మేము నెగ్గినామంటే భారతదేశంలో తిష్ట వేసుకుని కూర్చుండుకు ఎత్తులు వేస్తూన్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఓడిపోయారన్న మాట

పండిట్ నెహ్రూ విడుదలకై

కాశ్మీర్ ప్రజల వీరోచిత కృత్యాలు

జవహర్లాల్ నెహ్రూ శ్రీనగరుకి వస్తూన్న వార్త సంస్థాన ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించింది. ప్రజా నాయకునికి తగినరీతిని ప్రజలు స్వాగతం ఇవ్వడానికి నిర్ణయించేరు. ప్రభుత్వానికిది సరిపడలేదు. దానితో ఎన్నో అబద్ధాలు ప్రచారం చేసింది. ప్రజలు నమ్మలేదు. నిషేధాలు ప్రకటించింది. ప్రజలు వెనుదియ్యలేదు. అరెస్టులు ప్రారంభించింది ప్రజలు భయపడలేదు.

పండిట్‌జీ ముందు నల్లజెండాలు ప్రదర్శనం చేయించేటందుకు ప్రభుత్వం ద్రోహులని దళ్ళిచ్చి తెప్పించింది. కానివారిని తీసుకు వెళ్ళడానికి ట్రాన్సుపోర్టు వర్కర్లు కారు నడపలేదు. ప్రభుత్వం 9 గురు డ్రైవర్లని అరస్టు చేసింది. ఆ దేశద్రోహులకి దుకాణదార్లు సరుకులివ్వ నిరాకరించేరు.

జూన్ 20 వ తేదీ దోమెల్‌వద్ద పండిట్‌జీ అరస్టు అయిన వార్త చేరగానే కాశ్మీర్ అంతటా హర్తాళ్ జరిగింది. ఖాన్ కమాల్‌లో జరిగిన బహిరంగసభలో 32 మందిని ప్రభుత్వం అరెస్టుచేసింది ప్రజలు అరెస్టుల్ని లెక్క చెయ్యలేదు. ఊరేగింపులు జరిగేయి. దుకాణాలు మూయబడ్డాయి.

ప్రభుత్వం నదిసీమలలో ముక్కోణాలు అమర్చి, కొరడాదెబ్బల శిక్ష ప్రవేశపెట్టింది. ఖాన్ కమాల్‌లో సభలు జరక్కుండా చెయ్యడానికి మిలిటరీ కాపలా పెట్టింది.

మరొకచోట ప్రజలు మీటింగు జరుగుతుంటని మిలిటరీవాళ్ళనిబట్టలోపెట్టి వంపేసి.

జూన్ 21 న ఖాన్ కమాల్‌లో బహిరంగసభ జరుపుకున్నారు. డోగ్రా సైనికులు దీన్ని సహించలేక, తిరిగినప్పి ప్రజలమీద తుపాకులు కాల్చేరు. ఆ కాల్పులలో ఎందరో మరణించారు. గాయపడ్డవారిలో 12 ఏళ్ళ బాలుడుకూడా వున్నాడు.

మీర్పూరులో ప్రజలు ఒక్కుమ్మడిని నిరంకుశ ప్రభుత్వాన్ని నాశనంచేయడానికి తిరుగబడ్డారు. ప్రజా పోరాటాన్ని నాశనంచేయడానికి ప్రభుత్వం అక్కడికి సేనల్ని ఉరికిస్తూంది ప్రజల్ని అణచడంలోతుపాకులు చావలేకుంది. అరెస్టుచేసినవారిని జైళ్ళలోనివరీతంగా హింసించసాగేరు. దానితో జూన్ 24 వ జమ్మూజైలులో రాజకీయ ఖైదీలు నిరశనవ్రతం ప్రారంభించేరు.

కాశ్మీర ప్రభుత్వపు చావుతెలివి

ఇంతవరకు బయలుదేరిన ప్రజా వుద్యమాన్ని అణిచిపెట్టే చాలదు; ఇకముందు ఉద్యమాలు నడిపించే వుద్దేశ్యమే ప్రజలకి పుట్టకుండా చెయ్యాలని ప్రభుత్వం ఆలోచించి, ఒక వుపాయం కనిపెట్టింది. "ప్రజలు తెలివి మీరడంచేత ఈ అల్లర్లు వస్తూన్నాయి," అని నిర్ణయించి, చదువుకునేందుకు ప్రజలకి ప్రోత్సాహం ఇవ్వవద్దని విద్యాశాఖకు జూన్ 26 వ ఒక సర్క్యులరు జారీచేసింది. శాల్మానామాలు చేసినట్లుగా విద్యాశాఖసనం లోంచి ఒక లక్ష రూపాయలు తీసి టియర్ గ్యాస్ బాంబులు కొనడానికి నిర్ణయించింది.

జూన్ 27 న ప్రజలు మళ్ళీ బహిరంగ సభలు చేసారు ఊరేగింపులు జరిగాయి. ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుంది.

ఇక కాశ్మీర్ ప్రజల కోపానికి హద్దులేదు. తమమీద జరుపుతూన్న దురంతాలనూ అవినీతినివుండే నెక్కటేయట్టును తగుంపెట్టేరు. కాశ్మీరప్రజలువేకుమేల్కొన్నారు. స్వతంత్రంగా నిలబడలేని సంస్థాన ప్రభువు పైన్యాలు వారినిఎన్నటికీ అపలేవు. విదేశీ ప్రభుత్వపు అవసాయే సంస్థాన ప్రభువుకున్న బలం.

కాశ్మీర్ ప్రజలు యిది గుర్తించారు. బ్రిటిష్ భారతదేశంలో నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడుతూన్న జాతీయ నాయకుల్ని తమ నాయకులుగా స్వీకరించారు. అందుకే పండిట్‌జీ శ్రీనగర ప్రయాణం వారిని కదల్చింది. ప్రావాలొద్ది పండిట్‌జీని శ్రీనగర్‌కు లేవడానికి పోరాడారు. ఆయన ఢిల్లీకి తిరిగి వెళ్ళేటంతట అయన రాకకోసం కనిపెట్టుకుని వున్నారు. సంస్థానాన్ని గురించి హరిపురాలో చేయబడ్డ కాంగ్రెసు తీర్మానం మారవలసిన సమయం వచ్చిందని పండిట్‌జీ (కాంగ్రెసు అధ్యక్షులు) చెప్పారు. ఈనాడు బ్రిటిష్ భారతదేశంలోని ప్రజల పోరాటాన్ని సంస్థాన ప్రజల పోరాటాన్నుంచి వేరుపరచలేము.

కొందరు బుద్ధిమంతులు చెప్తూన్నట్లుగా పండిట్‌జీతనప్రతిష్ఠ నిలబెట్టుకొనేందుకుకాదు శ్రీనగర్ వెళ్ళవలసి వుంది ప్రజలకి నాయకుల మీదగల విశ్వాసాన్ని కాపాడుకొనేందుకు వెళ్లాలి.

పందలపాక మిల్లు యజమానులు బట్టల ఉత్పత్తిని అరికడుతున్నారు

కాంగ్రెసు మంత్రుల కర్తవ్యం

పందలపాకలో రెండు నూలు మిల్లులు సుమారు 25 సం॥ నుంచి పనిచేస్తున్నాయి. ఒక్కొక్క మిల్లులో 300 మంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఒక్కొక్క మిల్లును 3 రోజులు 3 వేల్ బేళ్ళకు ఎక్కువ నూలు రావటంలేదు.

నిజానికి అంతకంటె ఎక్కువ నూలు తయారౌతూంది. ఎక్కువతయారైననూలంతా కట్ట 40, 50 రూ॥ దాకా (కంట్రోలు రేటు 10.8.0) అమ్ముతోంది. కార్మికులు కోరిన పద్ధతిని 8 షిఫ్టుల చొప్పున 24 గంటలు మిల్లులు పనిచేస్తే, రోజుకు 3 రెట్లు, అంటే కనీసం 20 బేళ్ళు ఒక్క పందలపాకలోనే తయారవుతాయి.

కార్మికుల దుర్భర స్థితి

మిల్లులో పనిచేసే కార్మికుల స్థితిగతులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. కార్మికుల జీతాలు బహు తక్కువగా ఉన్నాయి. రోజుకు ఎంత కష్టపడ్డా ఒక రూపాయికూడ కిట్టడం లేదు. సగం మంది ఉన్న స్త్రీలకు 6 అణా ల 8 అణాలు కిట్టడమే కష్టం.

పి. యస్. శర్మ

కరువుభత్యం పేరిట కానీ కూడా ఏ కార్మికునికి యివ్వడంలేదు. నివసించడానికి యిల్లు గాని, కట్టడానికి బట్టకాని యివ్వడంలేదు. ఒక్క సూర్యనారాయణ స్పిన్నింగు మిల్లు మేనేజిమెంటు మాత్రం, సంవత్సరానికి ఒక నెల బోనసు యిస్తున్నారు. రెండో మిల్లులో అదిలేదు. సిక్కు, క్యాజువల్ సెలవులుగాని వైద్య సౌకర్యాలుగాని, సరిగా యివ్వడం లేదు. పైగా వారంలో ఏ రోజు మానివేసినా రోజు 1కి 3 అణాలు 4 అణాలు చొప్పున జుల్మానా పద్ధతికూడా ఉంది. ఎంతో అందోళనపైన ఒక్క సూర్యనారాయణ స్పిన్నింగు మిల్లువారు ఈ మధ్యనే ఈ పని మానుకున్నారు. కార్మిక రక్షణచట్టాలేవీ అమలులో లేవు. కార్మికులను బూతులు తిట్టడం, హింసించడం మొన్న మొన్నటి వరకు వారికి చాలా అలవాటు.

సంఘాన్ని నాశనం చెయ్యడానికి యజమానుల కుట్రలు

సంఘం ఏర్పాటు చేసుకోడానికి కార్మికులు చేసే ప్రయత్నాలన్నింటినీ విపరీతమైన కుట్రలతో, దౌర్జన్యంతో, కుంభకోణాలతో నాశనం చేసేవారు. కాని, కార్మికులు మేల్కొని ఐకమత్యంతో ఎదిరించారు. కార్మికులు సంఘాన్ని ఏర్పరచి రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. యజమానులు సంగారు పడి లాయర్ల సలహాలు తీసుకొన్నారు. వెంటనే మిల్లు రోజుకు 8½ గం॥ చొ॥న డ్రైను ప్రకారం తిప్పడం ప్రారంభించారు (పూర్వం రోజుకు 12, 13 గంటలు పని, ఆదివారం కూడా పని ఉండేది) రిజిస్ట్రేషను అపడానికి పూనుకున్నారు, బెదిరించారు. అందాల ఆశ చూపించారు. వెలమ, రెడ్డి, కేదాలు పెట్టి కార్మికులను విడదీయాలని చూసేరు. కాని లాభం లేకపోయింది. రామచంద్ర మిల్లులో వెంకటరెడ్డిగారు అనే సంఘ ముఖ్య కార్మికుణ్ణి పనిమండి తొలగించాను. సంఘం వెంటనే చర్యతీసుకోవడంచేత పనిలో పెట్టుకోవలసి వచ్చింది. మిల్లులో ఉండే పరిస్థితుల్ని ప్రభుత్వానికి, ప్రజలకు తెలియజేస్తూ సంఘం కొన్ని కోర్కెలకు ఆందోళన చేసింది.

కార్మికుల కోర్కెలు

(1) జీతం 25% పెంచాలని, (2) కరువు భత్యం ప్రభుత్వపు స్కేలు ప్రకారం యివ్వాలని. (3) రెండో మిల్లులోకూడా బోనసు యివ్వాలని. (4) రెండు మిల్లులు ఫ్యాక్టరీ బోనసు యివ్వాలని. (5) ఫ్యాక్టరీయాక్టు ప్రకారం, కార్మిక రక్షణచట్టం ప్రకారం యజమానులు ప్రవర్తించాలని సంఘం ఆందోళన ప్రారంభించింది.

జూన్ 9 వ తేదీన కార్మికులు ప్రత్యేక మహాసభ జరుపుకొన్నారు. కామ్రేడ్ వి. వి. కె రావు అధ్యక్షత వహించారు. సభకు వేలకొద్ది ప్రజలు, రైతు కూలీలువచ్చి కార్మికుల కోర్కెలను బలపర్చారు. ముఖ్యంగా మిల్లు 24 గంటలు తిరగాలని, నూలు ఉత్పత్తి సంతని ప్రభుత్వమే కాని పంపక చేయాలని, ఉత్పత్తిని అధికంచేయడంకొరకు కాయంటు ప్రొడక్షను కోర్టు ఏర్పాటుచేయాలనిమహాసభలో తీర్మానించారు. కోర్కెల విషయంలో సంతృప్తికరమైన సమాధానం రాకపోతే సెంటనే సమ్మె హ్యాలట్లు తీసుకుంటామని తెలియజేసారు.

మహాసభ అనంతరం లేబరు కమీషనర్ ఆఫీసరు, కావిల్దారు విచారణ చేసారు. మిల్లుయజమానులు జూలై 15 వ తేదీ నాటికి అంత్యనిర్ణయాన్ని తెలియజేస్తామనిచెప్పారు.

మళ్ళీ యజమానుల కుట్రలు

కాని యీలోగా యజమానులు మిల్లులో పనిచేసే కార్మికులను లొంగదీయాలనిచూస్తున్నారని, పోటీసంఘం ఏర్పాటుచేసి కార్మికులను విభ్రాంతిస్తున్నారని, అందుచే వాయిదా యివ్వకాలమని కార్మిక ప్రతినిధులు తెలియజేయగా లేబరు కమీషనర్ ఆఫీసరు వారికి హామీయిచ్చారు. అందుచే 15 వ తేదీనాటికి సమ్మె బ్యాలట్లు అపుచేయబడింది.

కాని యజమానులు మాత్రం కుతంత్రాలు మానలేదు. 30 తేదీన ముగ్గురు కార్మికులను బెదిరించి పోటీ సంఘంలో చేర్పించుకున్నారు. వారు ముగ్గురు యూనియన్‌కు స్టేటుమెంట్లు యిచ్చారు.

సీమూరం ప్రజలు, చేనేతకార్మికులు గుడ్డ, నూలులేక బాధపడుతూంటే ఉత్పత్తిచేసే కార్మికుల్ని యజమానులు తీవ్రంగా పీడించుకు తింటూన్నారు. తమలాభం ప్రధానంగా పెట్టుకొని ఉత్పత్తిని నాశనం చేస్తూన్నారు.

ఇదేవిధంగా రోజుకు సుమారు 4 బేళ్ళు తయారుచేసే రాజమండ్రి మిల్లుమూతబడింది.

కాంగ్రెసు ప్రభుత్వ కర్తవ్యం

అందుచే కాంగ్రెసు ప్రభుత్వం వెంటనే కార్యాచరణకు పూనుకోవాలి.

రాజమండ్రి మిల్లు వెంటనే తిరిగి పనిచేసే ఏర్పాట్లు చేయించాలి.

పందలపాక మిల్లు కార్మికుల న్యాయమైన కోర్కెలను మిల్లుయజమానులు అంగీకరించేలా చేయాలి. పందలపాక మిల్లు 3 షిఫ్టుల క్రింద 24 గంటలు పనిచేసేలాగ ఏర్పాటుచేయాలి.

నూలు దీలర్లను తొలగించి ప్రభుత్వమే మగ్గాలకు నూలు సప్లయి చేయాలి.

పై విషయములన్నీ ప్రభుత్వము గుర్తించి కార్మికులకు ప్రజలకు న్యాయం కలుగజేయాలని కోరుతున్నాం.

ఆగస్టు 8 నుంచి సమ్మె చేయాలని మున్సిపల్ కార్మికుల నిర్ణయం

జూలై 11 వ తేదీని అన్ని బ్రాంచి యూనియన్లు సమ్మె నోటీసు లివ్వాలని తీర్మానం

ఆంధ్ర-రాష్ట్ర మున్సిపల్ వర్కర్ల సంఘ కార్యదర్శి యల్. వి. రత్నంగారిలా వ్రాస్తున్నారు.

గత నాల్గు సంవత్సరాలనుంచి రాష్ట్ర మున్సిపల్ కార్మికులు జీతాలు పెంచాలని, యిండ్లవసతి ఏర్పర్చాలని, స్టాపును పెంచాలని, దుస్తులు యివ్వాలని మొదలగు కోర్కెలమీద ఆందోళన సాగిస్తూ వచ్చారు. యీ కోర్కెలను తీర్చడానికి అధ్వాయిజర్ల ప్రభుత్వం ఏమాత్రం పూనుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు మంత్రులుకూడ పాతలు చూపుతున్నారు. స్థానిక సంస్థల మంత్రిగారయిన దేనియల్ థామస్‌గారు జూన్ 24 వ తేదీని బెజవాడ వచ్చినప్పుడు రాష్ట్ర సంఘం తరపున మెమోరాండం అందచేశాం. సభకు తీరుబడిలేదని మద్రాసు రమ్మని సలహా యిచ్చారు. యీ సూచన ప్రకారం జూలై 2 వ తేదీని మంత్రిగారివద్దకు కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు యం. యల్. ఎ. గారు రాష్ట్ర సంఘం తరపున రాయబారం సాగించడానికి మద్రాసు వెళ్ళారు. అక్కడకూడా తీరిక లేదంటూ కార్మికులయందు మాకు సానుభూతి వున్నది కాని యీ కోర్కెలు యిప్పుడు తీర్చలేమంటూ అసంతృప్తికరమైన సమాధానం యిచ్చారు.

దీనిమీద రాష్ట్ర సంఘ వర్కింగుకమిటీ జూలై 6 వ తేదీన అత్యవసరంగా సమావేశమై యింతకుముందు మెమోరాండంలోని కోర్కెలను కొన్నిటిని మార్పుచేస్తూ జూలై 11 వ తేదీని అన్ని బ్రాంచి సంఘాలు సమ్మె సాగించాలని నిర్ణయించింది. జనరల్ స్ట్రయిక్‌ను జయప్రదముగా కొనసాగించటానికి 17 గురితో కూడిన రాష్ట్ర సంఘ సమ్మె కమిటీని ఎన్నుకొనడమైనది. జిల్లా, స్థానిక సమ్మె కమిటీలను త్వరలో ఏర్పర్చాలని, అన్ని బ్రాంచీలు సమ్మె పందు విరివిగా వసూలు చేయాలని, ప్రదర్శనాలు, బహిరంగ సభలు, రోజు రోజు బ్రహ్మాండంగా సాగించడానికి సోదర కార్మికుల ప్రజాసంస్థల సహకారాన్ని పొందాలని నిర్ణయం తీసుకోవడమైనది.

కార్మికుల కోర్కెలు

1. జీతాలు :

(1) శానిటరీ డిపార్టుమెంటు వర్కర్సు, రోడ్ల, పార్కు కూలీలకు, జవానులు, క్లీనర్లు, లైటింగు స్టాపుకు 30.0.0తో ఆరంభం చేసి సంవత్సరానికి 1-0-0 యింక్రిమెంటుతో 45.0.0 వరకు ఏర్పర్చాలి.

(2) శానిటరీ మేస్త్రీలకు రు. 35 నుండి రు. 55 వరకు.

(3) వాటరు, ఎలెక్ట్రిసిటీలో పనిచేయు సిబ్బందికూ, లారీడ్రయివర్సుకు రు. 45 నుండి 85 వరకు.

(4) లోయర్ డివిజన్ల గుమాస్తాలకు రు. 60 నుండి 80 వరకు, అప్పర్ డివిజన్ల గుమాస్తాలకు రు. 80 నుం 120 వరకు.

(5) మురికిపనులు చేయువారికి ప్రత్యేకంగా అదనం జీతం రు. 3—0—0

2. యిండ్లు : అందరికి యిండ్ల వసతి కలుగజేయాలి. అప్పటివరకు నెలకు 3-0-0 అద్దె యివ్వాలి.

3. కరువుభత్యం : వర్కర్సు అందరికి ప్రస్తుత రేటుమించకుండా రు. 21—0—0 కరువుభత్యం యివ్వాలి.

4. సెలవులు : పండుగలకు, ఆదివారాలకు సెలవలు, యిన్‌ఫీరియర్ స్టాపుకు అమలుజరిపే సెలవులు అన్ని డిపార్టుమెంట్సు వర్కర్సుకు అమలు జరగాలి.

5. గ్రాట్యూటీ : సర్వీసునుబట్టి సంవత్సరానికి 1 నెల గ్రాట్యూటీ యివ్వాలి.

6. ప్రావిడెంటు ఫండు : అన్ని డిపార్టుమెంట్సు వర్కర్సుకు 1—0—0 కి 0—1—0 చొప్పున ప్రావిడెంటు ఫండు పద్ధతి ఏర్పరచాలి.

సంఘాన్ని గుర్తించడం, నరసాపురం సమ్మె పరిష్కరించడం, దుస్తులు యివ్వడం, మందులు, విద్యా సౌకర్యాలు కలిగించడం మొదలగు ప్రధానమైన కోర్కెలు అత్యవసరంగా మద్రాసు ప్రభుత్వం అమలుపర్చాలి.

★

రెల్వే కార్మికుని కొట్టినందుకు శాస్తి

బెజవాడ, జూలై 10

అర్లప్ప అనే షంటింగు జమాదారుని, అక్కింగుయార్డు ఫోర్‌మెన్ శాన్టర్లో అను అతడు అనవసరంగా కొట్టాడు. షటింగు జమాదారు స్పృహ తప్పి పడిపోయాడు. ఈ యార్డు ఫోర్‌మెన్ మీద చర్య తీసికోవలసినదిగా జాయింటు సెక్షను మాష్టరుకు చెప్పుకొన్నా, ఏమీ చర్య తీసుకోలేదు. అసమ్మతిగా 10 గంటలకు కార్మికులందరూ పని మాని (సుమారు 200 మంది) డి. టి. యస్. టి. గారితో చెప్పుకొన్నారు.

కార్మికుల ఉమ్మడి కోర్కెను అధికారి నిరాకరించలేక వెంటనే యార్డు ఫోర్‌మెన్ శాన్టర్లోను సస్పెండు చేయమని ఆర్డరు వేశాడు. అతనిపై తగిన చర్య తీసుకుంటామని హామీయిస్తూ, కార్మికుల నందర్ని పనిలో చేరమని కోరాడు. సస్పెండు చేసిన వార్త వినగానే అందరూ పనిలో చేరారు.

★

తూ॥ గో॥ డ్రైవర్లకు విజ్ఞప్తి

తూ॥ గో॥ జిల్లా డ్రైవర్సు యూనియన్ ఆర్గనైజరు, మునర్ల సుబ్రమణ్యంగారిలా వ్రాస్తున్నారు :

మన తూర్పు గోదావరిజిల్లాలో వున్న ప్రతి యూనియన్ కూడా జిల్లా డ్రైవర్సు యూనియనుకు అనుబంధంగానే ఉండాలి. ఇప్పుడు జిల్లా యూనియన్‌లో అనుబంధకాలైన యూనియన్లకే, నూరు కోటాలు యిటువైనుండి ఇవ్వబడతాయని ఆఫీసరుగారు చెప్పేరు.

కాబట్టి మీమీ యూనియనులను 25-7-46 తేదీలోగా జిల్లా యూనియన్‌లో చేర్చి, అసలు యూనియన్లతో సంబంధం లేనివారిని, యూనియన్‌లో చేర్పించుటకు ప్రయత్నించి, వారికికూడా మీతోటాటు దారవుకోటాలు వచ్చే నప్పుడు అందేటట్లుగా చేస్తారని నమ్ముతున్నాను.

చిన్న కథ

ప్రపంచానికి జబ్బు చేసింది

యస్. యన్. రాజన్

మిస్టర్ ప్రపంచంగార్కి మళ్ళీ జబ్బుచేసింది. మంచానపడ్డాడు మిస్టర్ సామ్రాజ్యవాదం వెంటనే సర్ బూర్జువాకి కబురుచేసాడు. ఆయన కారేసుకు దిగాడు. ఆయన్ని కూర్చోబెట్టి సామ్రాజ్యవాదంగారు "సర్ బూర్జువా, మిస్టర్ ప్రపంచంగార్కి మళ్ళీ జబ్బు పుట్టింది. ఇదేంజబ్బో తేలాలి. డాక్టర్ని పిలవండి" అన్నాడు. మిస్టర్ బూర్జువా "ఎవర్ని పిలిచేది?" అని అడిగాడు. సామ్రాజ్యవాదంగారు ఆలోచించి డా॥ సామ్యవాదంగారు ఉన్నాడే ఆయన్నే పిలు" అన్నాడు.

సర్ బూర్జువా కళ్ళజోడు తుడిచి తగిలించుకొని- "వాడా? ఛా, ఛా! వాడు ప్రతిదానికీ సోషలిజం ఇంజెక్షనులు, రివల్యూషను సాల్యూషన్లూ ఇస్తానంటాడు" అన్నాడు. మిస్టర్ సామ్రాజ్యవాదం "ఏమో, మందివ్వటానికికాదు, రోగం ఏమిటో నిఖరంగా తేలటానికే. వాడికి తెలుసు. మిస్టర్ ప్రపంచంగారి తత్వం పిలవండి" అన్నాడు. బూర్జువా వెంటనే ఫోన్ చేశాడు డాక్టర్ సామ్యవాదికి. ఆయన అర్జెంటుగా వచ్చివేశాడు. మిస్టర్ సామ్రాజ్యవాదంగారు, సర్ బూర్జువా ఇద్దరూ మిస్టర్ ప్రపంచంగార్ని చూపి ఇదేం జబ్బో చూడమన్నారు.

ఆయన మిస్టర్ ప్రపంచాన్ని చెయ్యి చూచి "ఇది చాలా ప్రమాదకరమైన వ్యాధి. దీని పేరు బానిసరోగం అంటారు. దీనికల్లా ముందుగా రెవల్యూషన్ ఘాటుగా తగలాలి. తర్వాత సోషలిజం ఇంజెక్షనులు నరాలలోకి ఎక్కించాలి. అప్పుడు గాని నయంగాదు" అన్నాడు. ఇద్దరు పెద్దలూ, ఉలిక్కిపడి మిమ్మల్ని మందులు చెప్పమన్నామా? రోగం ఏమిటో చెప్పమన్నాంగాని. ఇదిగో ఈ "దాలర్" ఫీజు పుచ్చుకొని దయచెయ్యండి." అన్నారు డాక్టరు సామ్యవాది వెళ్ళిపోయాడు.

సామ్యవాది గుమ్మందాటిన దగ్గరనుంచీ మిస్టర్ ప్రపంచంగార్కి రోగం ఎక్కువయింది. మంచం మీదినుంచి ఎగిరెగిరి పడుతున్నాడు. సంధిలోకి దిగింది వ్యవహారం. మరీ సామ్యవాది పేరు చెప్పలేకపోతున్నాడు. సామ్రాజ్యవాదంగారు బూర్జువాగారు మిస్టర్ ప్రపంచాన్ని మంచానికి కట్టేసి ఆలోచించారు. ఇక ఇది నయమయ్యేదెట్లా? అని. సర్ బూర్జువా చెప్పాడు. "ఉన్నాడు గదటయ్యా మన రావ్‌బహదూర్ సర్ మతవాదిఆయనైతే ఈ పాడు విజాతీయ మందులు గాకుండా అచ్చంస్వజాతి గుళికలు, తైలాలువేసి నయంచేస్తాడు. ఆయన్ని పిలుచుకొస్తున్నాను" అని ఫోన్ చేసాడు.

రావ్ బహదూర్ సర్ మతవాది స్వంత విమానంమీద ఎక్కివచ్చినాడు. ప్రపంచంగారి చెయ్యి చూచాడు. దైవము కృపయుంచుగాక! మిస్టర్సు! ఈ మిస్టర్ ప్రపంచానికి నాస్తిక పైత్యము జ్వరము వంట బట్టింది. అందేతనే ఇట్లా ఎగిరెగిరి పడ్తున్నాడు. ఇది నయమయ్యే జబ్బుగాదు. అయినా నిర్వహణకు ఒక మిశ్రిత రసాయనం ఇస్తున్నాను." అని ఉపనిషత్తులు వేదాంతం, పెండు గ్రామాలు దైవభక్తి, మూటౌన్సులు అహింస కలిపిఇచ్చాడు.

సర్ బూర్జువాఅన్నాడు, "మరేనండి. నిద్రపోయినానయమే. మేలుకొనివుండి, మరీవేపుకు తింటున్నాడు."

పడి పడిని అడుగేయి నేస్తం

"ఆరుద్ర"

పదమెత్తి
పడిపోయి నేస్తం
పడి పడిని
అడుగేయి నేస్తం
పటమండిమి పని చేస్తూఉంటే
ఒకడే అంతా దోచుకొని తింటే
చూస్తూ ఊరుకొంటావా నేస్తం
వస్తువు పడుకొంటావా నేస్తం
రాకాసిని
చంపిండికి నేస్తం
లేచేసి
రావయ్యా నేస్తం
సీటను వేసిన గొడ్డలి వ
నాటికి నాటుతుంది?
సీక్కు నుంచితే లాగంలేను
కప్పు తెంపవయ్యా నేస్తం
పాటుపడి దేవతలకు మాత్రం
దొరికేను సుమా అమృతం.
పడి పడిని
అడుగేయి నేస్తం
ఎలుగెత్తి
పదమెత్తు నేస్తం
కార్మిక కర్షక శక్తులమంతా
ఒకపై
ఇలపై
నిర్మించే వర్గాలేని స్వర్గంలో
సోమరులూ
పామరులూ
ఉండరు నేస్తం
లేవయ్యా వేగం నేస్తం
దోచుకొనే దొంగలు, దారి
కాచి పొంచున్నాగానీ
ఆరాటం ఎందుకు నేస్తం
పోరాటం గెలుస్తాం నేస్తం
పద పద పద
పదవయ్యా నేస్తం
గట గట గట
నడవవయ్యా నేస్తం.

షారీర్ అపహరణ

దున్నపోతు యీనిందంటే దూడను కట్టివేయమన్నట్లుంది!

మన పత్రికల ధోరణి

ఇండోనీషియా ప్రధాని షారీర్‌ను ఇటీవల కొందరు ఎత్తుకుపోయిన ఘటనను ఆధారంచేసుకొని, రాయిటర్ విలేఖరి సోవియటుపైన, కమ్యూనిస్టులపైన ఇంతదుమ్ము పోయడానికి ప్రయత్నించాడు. షారీర్‌ను ఎత్తుకుపోవడంలో కుట్ర సల్పిన "టాన్ మలాకా"ను "కమ్యూనిస్టునాయకుని" గాను, "సోవియట్ శిక్షితుడు" పొందిన కమ్యూనిస్టుగాను చిత్రించాడు. కమ్యూనిజంపైన, సోవియటుపైన సామ్రాజ్యవాదులు నిరంతరం సాగించుతున్న దుష్ప్రచారానికి ఇది తాజా ఉదాహరణ.

ఉదాహరణకు పట్టాభిగారి "జన్మభూమి" జూలై 7 వ తేదీన ఈ వార్తను పెద్ద శీర్షికతో ఇలా ప్రకటించింది.

"జావాలో కమ్యూనిస్టుల కుట్ర"
డాక్టర్ సోకర్నోను, షారీర్‌ను
త్రోసివెయ్యడానికి

జూలై 8 వ తేదీన కూడా జన్మభూమి ప్రకటించిన వార్త ఇలావుంది :

"డా॥ సుల్తాన్ షరీర్‌ను తస్కరించుకు పోయిన వారికి కొందరు కమ్యూనిస్టులు, వామపక్షీయులు చాటుగా సహాయం చేశారని జోగ్ కార్తా రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది."

"ఆంధ్రపత్రిక" జూలై 8 వ తేదీన ఈ వార్తను ప్రకటిస్తూ—

"ఇండోనీషియా ప్రధాని అపహరణ"
కమ్యూనిస్టులు చేశారని
అధ్యక్షుని అభిప్రాయం

అనేకరకాలు పెట్టింది. ఇంతటితోనే ఆగలేదు; బ్రిటిష్ టోరీ పత్రిక "అబ్జర్వర్" విలేఖరి చేసిన నీచమయిన నిందను ప్రకటించింది. షారీర్‌ను ఎత్తుకుపోడానికి, ఇండోనీషియా అధ్యక్షుడు సోకర్నో బాధ్యుడని, అబ్జర్వర్ విలేఖరి వ్రాసిన వ్రాతలకు కూడా ప్రాధాన్యత ఇచ్చింది.

"షారీర్‌లాంటి మితవాదులను తొలగించి సర్వాధికారములను స్వాయత్తమొనర్చుకొని ఉద్యమాన్ని స్వయంగానడపాలని ఉద్దేశ్యంతో అధ్యక్షుడు డా॥ సోకర్నోయే ఈపని చేయించాడని తెలుస్తుంది"

ఇదివరలో జపానుతో సహకరించి ఇవుడు దర్పివారితో కుట్రలు పన్నుతున్న, మాజీ విదేశాంగమంత్రి డా॥ సొబార్డ్జోతో, మలాకా కుట్రలు సల్పాడు. అట్టి మలాకా, ట్రాట్స్కీవాది అని రాయిటర్ వార్తలలోనే ఒకసారి నెమ్మదిగా జారవిడిచాడు. అయినా అతనిని ఇంకా "సోవియటు తర్ఫీదు పొందిన కమ్యూనిస్టు నాయకు"నిగానే మన పత్రికలు చిత్రించుతున్నాయి.

టాన్ మలక్కా ఎవరు ?

"టాన్‌మలక్కా కమ్యూనిస్టుకాదు. టాన్ మలాక్కా కమ్యూనిస్టు పార్టీని విడిచి వెళ్ళి 20 ఏండ్లయింది

"కమ్యూనిస్టు నాయకుడు సార్ట్ జోనో. ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీకి అతడు అధ్యక్షుడు. 1926 లో డచ్చి ప్రభుత్వం 'టానామెరా' అనేచోట కాన్‌సెంట్రేషన్ క్యాంపులో సార్ట్ జోనోను నిర్బంధించింది. జపాను యుద్ధం వరకు కూడా ఆయన నిర్బంధంలో వున్నాడు. జపానుదాడి రాగానే, కాన్‌సెంట్రేషన్ క్యాంపునుండి తప్పించుకు పోయాడు. ఆస్ట్రేలియా చేరాడు. ప్రవాసంలో ఉన్న రాజకీయ నాయకుల కమిటీలో సార్ట్ జోనో ప్రముఖపాత్ర వహించాడు. ఇండోనీషియా విముక్తికి ఆస్ట్రేలియానుండి తీవ్రకృషి సలిపినాడు. ఇండోనీషియా విముక్తి కలిగాక సార్ట్ జోనో ఇతర ప్రవాసితనాయకులతోపాటు, తన మాతృభూమికి చేరాడు."

("వరల్డు న్యూస్ అండ్ వ్యూస్", 1946 జూన్ 1)

అతివాద, మితవాద తగాదా

షారీర్ మితవాది అని, అందుచే అతివాదులు (కమ్యూనిస్టులతో సహా) అతనిపై ఒత్తిడి తేడానికి, అతనిని ఎత్తుకుపోయారనీ, రాయిటర్ చేసే పరోక్ష దుష్ప్రచారం. బ్రిటిష్ టోరీ పత్రిక 'అబ్జర్వర్' విలేఖరి కధనం కూడా ఇదే ఉద్దేశంతోవరకు కదా?

"ఇండోనీషియా ప్రభుత్వం వెనుక ప్రజలంతా నిలబడ్డారు. పంచమాంగదళం చేసిన ఇలాంటి చర్యలను ఇండోనీషియా ప్రజ సహించదు.

"షారీర్‌ను దర్పివారు "మితవాది"గా ప్రచారం చేస్తున్నారు. ఈవిషయాన్ని వారెందుకు తగిలించారు? "మితవాదులు", "అతివాదులు" అనే విభజనచేసి కలతలు కల్గించడానికి. షారీర్‌కు తక్కినవారికి పోట్లాట పెట్టడానికి. కాని కుట్ర పెగ్గదు. అనేకసార్లు ఈవిషయంలో దర్పివారు విఫలులయ్యారు. కర్తృత్వంలో షారీర్ తెలివిగలవాడే. వారివలలో పడడు. ప్రజలు యావన్మంది ఐక్యతగా వున్నారు. ఇపుడు షారీర్ విడుదలఅయ్యాడు. పంచమాంగదళంవారూ, వారికి వెట్టుబడి పెట్టిన ప్రముఖులూ తమ ఆటలు సాగవని గ్రహించాలి.

(ఇండోనీషియన్ న్యూస్ బులిటిన్ 1946 జూలై 1.)

ఇండోనీషియాలో ఐక్యత

టాన్ మలక్కావంటి ద్రోహుల విచ్ఛిన్నకాండను, ఇండోనీషియా ప్రజలు అవలంబించలేదు. టాన్ మలక్కా "పీపుల్స్ ఫ్రంట్"ను జాతీయైక్యతకు భంగంకల్గించే విధంగా మార్చడానికి ప్రయత్నించాడు. అందుచేతనే అది నామరూపాలు లేకుండా పోయింది.

ఇండోనీషియన్ సోషలిస్టుపార్టీ (షారీర్, షరీపొయుద్దీన్‌ల పార్టీ) ముస్లింపార్టీ, నేషనల్‌పార్టీ (సోకర్నోపార్టీ), కమ్యూనిస్టుపార్టీ ఇంకా మహిళా సంఘాలూ, యువజన సంఘాలు అన్నీ కలిసి, "నేషనల్ కాన్సెంట్రేషన్" (జాతీయశక్తుల కేంద్రీకరణ సంఘం)గా ఏర్పడ్డాయి. దీని ఉద్దేశ్యం, వివిధపార్టీల సంస్థలను సమన్వయపరచి జాతీయైక్యతను ఏర్పరచడం. ఈ కొత్త సంస్థకు ఎన్నుకోబడిన నాయకులలో యుద్ధమంత్రి షరీఫొయుద్దీన్, కమ్యూనిస్టు నాయకుడు సార్ట్ జోనో, మొదలైన వారున్నారు.

కమ్యూనిస్టు లేదేశంలోనైనా, ప్రతి ప్రజాతంత్ర ఉద్యమాన్ని బలపరచుతారు. మిత్రరాజ్య సమితిలో ఇండోనీషియా విషయమై హోరాహోరిగా పోరాడింది సోవియటు.

ఇండోనీషియా ప్రజా ప్రభుత్వానికి డచ్చి కమ్యూనిస్టులు చేసిన సేవను, ఇండోనీషియా పత్రికలే ప్రశంసిస్తున్నాయి.

వాస్తవ విషయాలివి రాయిటర్ పంపే విష సూత్రాలను తన్నదున్నట్లు రసగుల్లాలని భ్రమించి మ్రింగడం మానుకోవాలని మా సోదర పత్రికలకు మనవి.

— తుమ్మల వెంకట్రామయ్య

విశాఖజిల్లాలో ఆహారపరిస్థితి విషమిస్తోంది

వెంటనే జాగ్రత్తపడి ప్రభుత్వం ప్రజల ప్రాణాలు రక్షించాలి

పెంటకోట వెంకటరమణ

విశాఖజిల్లాలోకరువు ప్రళయతాండవ మాడే సూచనలు అప్పుడే కనబడు చున్నవి. అసలు విశాఖజిల్లా కొరత ప్రాంతము. ఈ జిల్లాలో పండేపంట జిల్లా ప్రజలకు 4 నెలలకైన సరి పడదు. ఇట్టి పరిస్థితులలోకూడా ప్రభు త్వము సరియైన శ్రద్ధతీసికోలేదు. ఇంత వరకు ఆహారసమస్యను పరిష్కరించ డానికి పూనుకోవడముగాని, దొంగ నిల్వలు పైకితీయడముగాని, జరుగలేదు.

పేదల కడుపు కొడుతున్నారు

కాయకష్టపడు వ్యవసాయకూలీలకు 1 సేరు రేషను చాలకుండా ఉంటే, యిప్పుడు 5 చటాకుల రేషనే యిస్తు చున్నారు. గ్రామప్రాంతాలలో ఉన్న రేష నింగు యింఫార్మల్ రేషనింగవుటచేత అసలే తక్కువ యిచ్చు యీ 5 చటా కుల రేషనైన వారములో 3 దినములకో 4 దినములకో యిచ్చి, తక్కిన దినము లలో డిపోలు మూసివేయుచున్నారు.

చేనులోపడ్డ గుద్దెదు పద్ధతి

కార్డులుపొందు కుటుంబము పూర్తిగా బియ్యం తినేవారా, లేక మిశ్రమ ఆహా రము తినేవారా, లేక పూర్తి మెట్టధాన్యం తినేవారా అనేవిచారణ లేకుండా, కొన్ని కార్డులైన అలా వ్రాయకపోతే పై అధి కారులేమంటారో అని డిపోదారులు తమ చిత్తంవచ్చినట్లు వ్రాస్తున్నారు. పూర్తి బియ్యం తినేవారికి 4 చటాకులు బియ్యం 1 చటాకు గోధుమలు లేక గోధుమనింది యిస్తున్నారు. మిశ్రమ ఆహారం తినేవారికి 2 చటాకులబియ్యం 3 చటాకులు మెట్టబియ్యం 3 చటా కులు మెట్టధాన్యం యిస్తున్నారు. ఇది చాల అన్యాయం. 2 చటాకుల బియ్యం 3 చటాకుల మెట్ట ధాన్యం కలిపి తినడము యీ ప్రజలకు అలవాటులేదు. చాల కష్టముకూడాను. డిపోలో మెట్ట ధాన్యం లేకపోతే 2 చటాకులబియ్యం మాత్రం యిచ్చి ఊరకుంటున్నారు. కాని వాటికిబదులు బియ్యం యివ్వడంలేదు. 2 చటాకుల బియ్యంతో గడుపుకోవడం సాధ్యంకాదు.

డిపోదార్ల అధికలాభాపేక్ష

ఇక రేట్లువిషయంచూస్తే మరీ ఘోర ముగనున్నవి. ఆహారపదార్థముల రేట్లు తెలుపుబోర్డులు చాలడిపోలలో లేనేలేవు ఉండినా ప్రజలకు కనిపించేలా ఉంచరు. అందుచే ప్రజలకు ఏరేటుకుకొనాలో తెలి యక డిపోదారు అడిగినరేటుయిచ్చి కొం టున్నారు. ప్రభుత్వంనియమించిన రేటు రేటు దగ్గర 0-0-6, 0-1-0, 0-1-6, 0-2-0 వరకుకూడా హెచ్చించి అమ్ము చున్నారు. ఎవరైన అడిగితే దిక్కున్న వాడితో చెప్పుకో అంటున్నారు.

కార్డులు లేవట!

సంవత్సరం పొడుగున సరిపడుపంట లేనివారికి (29 రిజిష్టరు) సరిగ కార్డులు యివ్వడములేదు. అసలేఅంచనాలుతప్పు. యీ తప్పుడు అంచనాల ప్రకారమైన కార్డులు యిస్తున్నారాఅంటే అదీ లేదు. బియ్యంతోపాటు జిల్లాఅంతటా రేషను కార్డులకుకూడా కరువువచ్చింది. గ్రామా ధికార్లనడిగినా ఫిర్కా సప్లయిఆఫీసర్ల నడిగినా కడకు తాలూకా సప్లయిఆఫీ సరుతో చెప్పుకొన్నా కార్డులులేవనే సమా ధానం. రంగూన్‌నుంచివచ్చి (ఎ కార్డున్న) అడిగేవారికి మిలిటరీనుండిడిశ్చార్జీ ఐ వచ్చి అడిగేవారికి అదేసమాధానం.

గ్రామకమిటీలపేరిట నాటకం

ఇటువంటి విషమపరిస్థితులలో కాం గ్రెసు ప్రభుత్వం వచ్చింది. కరువుపోతుం దని ఆశించాం. గ్రామకమిటీలు ఏర్పాటు చేస్తారనేసరికి మా ఆనపలించిందనుకు న్నాం. అన్యాయాలు అంతమొందుతా యనుకున్నాం. కాని ఈ గ్రామకమిటీలు ఎన్నిక పద్ధతిపైగాక ఎంపిక పద్ధతిపై ఏర్పాటు చేయబడుచున్నవి. అంతిమనిర్ణ యం జిల్లాకమిటీకు కాక జిల్లాకలెక్టరుకు యివ్వబడినది.

గ్రామయజమానులు, పెత్తందార్లు, డిపో దార్లు కాంగ్రెసు ముసుగువేసుకొని తమ చెప్పుచేతుల లోతిరుగువారికి తాత్కాలిక కాంగ్రెసు ముసుగు తొడిగి, కమిటీలో ప్రవేశపెడుతున్నారు. 10, 12 గ్రామా లకు ఒకసెంటరు నియమించి కాలవ్య వధి కాకుండ ప్రజలకు తెలియపర్చక ఎవరు రాకపోయినా మునసబు కరణాలన హాయంతో కమిటీల నేర్పాటుచేయుచు న్నారు.

బెంగాలుగతిపట్టునా?

పరిస్థితులు యీవిధముగనే కొనసా గితే విశాఖజిల్లా ప్రజలకు బెంగాలు ప్రజలగతి తప్పదు. కాంగ్రెసు ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెల గాటమాడక, శ్రద్ధవహించి యీ క్రింది సూచనలు అమలుజరుపాలని కోరు చున్నాను.

1. ఏ పరిస్థితులలోను 1 సేరు రేషను తగ్గించరాదు. జిల్లాఅంతా స్టేట్యుటరీ రేషనింగు ఏరియాగా ప్రకటించాలి.

2. అన్ని గ్రామాలలోను బియ్యం డిపోలు తెరవాలి. గ్రామకమిటీ పరముగా రేషను అమ్మించాలి.

3. బియ్యం తినేవారు, మిశ్రమ ఆహా రం తినేవారు, పూర్తిగా కాయధాన్యం తినేవారు, సరిగా కనుగొని మరీ లెక్క లు వ్రాయాలి. మిశ్రమ ఆహారంతినువారి కికూడా 1/4 మాత్రమే మెట్టధాన్యమివ్వాలి.

4. రేట్లుతెలిపేబోర్డులు అన్నిడిపోలు వద్ద ప్రజలకు కనిపించేలా కట్టించాలి. హెచ్చు రేట్లకు అమ్మువారిని కఠినముగా శిక్షించాలి.

5. సకాలములో అందరకు కార్డులు పంచాలి.

6. గ్రామ కమిటీ అధికారుల ఎంపిక పద్ధతిపైగాక ఎన్నిక పద్ధతిపై నిర్మిం చాలి.

చెరుకు రైతుల నెత్తికొట్టే ప్రభుత్వం పంచదార కరువు తీర్చుతుందా?

కోడుగంటి గోవిందరావు

తుంపాల ఏరియా లో (విశాఖజిల్లా) చెరుకు రైతులపైన పెట్టినకేసుల విచారణపూర్తిఅయింది. దేశరక్షణ నిబంధనలకు వ్యతిరేకంగాచెరుకుబెల్లం ఆడుకున్నారనే నేరం మీద ప్రభుత్వం మొత్తం 45 గురిపై కేసు పెట్టి శిక్షలు వేశారు. ఇందులో 44 కోట గ్రామస్థులు 15గురు. మిగతా గ్రామా లవారు 29 గురు. వీరిలో 3 గురుకి 1 నుండి 2 మాసాల వరకు శైదు. మిగతావారం దరికి ఒక్కొక్కరికి 50నుండి రు 200లు దాకా జరిమానావేశారు. మొత్తం రు 4415 లు జరిగాకి 2 గానుగలు 7 గానుగకాయలు (Swindles) 6 పెనములు 40 పుట్టులు బెల్లంకూడా వశపర్చుకొని వేలంవేశారు. వీటి విలువ సుమారు రు 1800 లు కావచ్చు. ఈవిధంగా రైతులవద్ద జరిమానాలరూపంలోను వస్తురూపంలోను మొత్తం 6 వేల రూపా యల పైచిలుకు వసూలుచేశారు.

దీంపలితంగా రైతులలో తీవ్రమైన అందోళన హెచ్చుపెరిగి చేరకుపంట పూర్తిగా మానివేద్దామనేంత నిస్పృహ కలిగింది.

(1) ప్రజల్ని కమక్కుకుండా చెరకు ధర, ఫ్యాక్టరీ ఏరియా నిర్ణయించడం ఫ్యాక్టరీ యజమానుల లాభనష్టాలను మాత్రమే గుర్తించి రైతులయొక్క పెట్టుబడులను ఆలో చించకుండా ధర నిర్ణయిస్తూ వుండడంవలన రైతుకు విపరీతమైన నష్టం కల్గుతోంది. 1 టన్ను చెరకు దగ్గర 10, 15 రూ॥ లు వరకు నష్టం కల్గించేదిగావుంది. ప్రభుత్వ ధర. టోకే 1 టన్ను చెరుకు బెల్లం చేసు కుంటే తన పెట్టుబడులు పోగా రు 10, 20 లాభం వస్తూంది. ఈ లాభాన్నికూడా వదిలి కొని రైతులు తమకు జీవం ఇర్పులకు నష్టం రాకుండా ధర నిర్ణయించమని అనేక సార్లు మొరపెట్టారు. కాని ప్రభుత్వం ఈ న్యాయమైన కోర్కెను కూడా త్రోసి పుచ్చింది.

రైతులకు రు. 7 లక్షల నష్టం

(2) ఏరియాను నిర్ణయించడంలో కూడా యిదే పద్ధతి 1943 – 44 లో ఎంత చెరుకు విషేధించాలో అంచనాలేక ఫ్యాక్టరీ కెపాసిటీ కన్న 4 రెట్లు ఎక్కువ చెరుకును విషేధిం చారు. చెరుకు చివరకు ఎండిపోయే సమ యంలో 6000 టన్నులు విడిచిపెట్టారు. అదంతా అనవసరంగా ధ్వంసమయిపోయింది. ఆ ఒక్క సంవత్సరం పైలో పాలవల్ల 7 లక్షల రూపాయల నష్టం కల్గింది. ఈ విధంగా విషేధించిన చెరుకును రైతులు విధిగా ఫ్యాక్టరీకి సప్లయి చేయాలని వున్నదే గాని, అటు ఫ్యాక్టరీ తప్పక ఈ చెరుకంత ఓవి తీసుకోవాలన్న నిబంధనకాదు. దీనివల్ల ఈ అర్డరు ఎంత పక్షంగా న్యాయంగా వున్నదో వూహించవచ్చును.

(3) కాని యింతటితో పోలేదు. రైతు సప్లయిచేసే చెరుకు ఫ్యాక్టరీలో కాటావక్క తూస్తారు. దానిలో ఘోరమైన అన్యాయాలు. అంతా దొంగతూకమే.

గత రెండు మూడు సంవత్సరాలనుండి యిన్ని బాధలు పడుతూవుండ రైతులు ఓర్పుతో చెరుకు సప్లయి చేస్తున్నారు. పైగా ఈసారి రైతుకు తన వ్యంతానికైనా ఒకటన్ను చెరుకుకూడా మిగల్చకుండా చెరు కంతటిని నిషేధించారు. రైతులు గొల్లు మన్నారు. ప్రభుత్వం ఎంత చెప్పినా న్యాయ మయిన ధర యివ్వలేదు. ఇక విసిగిపోయి గత్యంతరంలేక బహు పేదరైతులు కొద్ది మంది కొన్ని గ్రామాలలో చాటుగా కొంచెం చెరుకును బెల్లం చేసుకున్నారట. ఇదీ నేరం.

అధికారుల గుడ్డిపోకడ

ఇక కశింకోట గ్రామం విషయంలో ప్రభుత్వాధికారులు మరీ గ్రుడ్డిగా ప్రవర్తిం చారు. సీజను పూర్తి అవుతున్న సమయంలో ఎవరినీ వలహా చేయకుండా ప్రభుత్వ మేర్పర చిన చెరుకు వలహా కమిటీనైనా సంప్రదించ కుండా ఈ గ్రామాన్ని ఏరియాలో కలిపారు. ఈగ్రామంలోని చెరుకుతోటలు ఏటికి అవతల ఒడ్డున వుండడంచేతనూ, వీద చెరుకువేసిన కల్లోలకండిముఖంగా చేసి చెరుకుమతోలుకెళ్ళ మనీ రైతులు న్యాయ మ్మతిమైన సూచన చిచ్చారు కాని అధికారుల చెవులకిదేమీ ఎక్కలేదు. ఇంతలో చెరుకుఎండి పోవడం ప్రారంభమైనది. విధిలేక చెరుకు బెల్లం ఆడుకున్నారు ఇదొకనేరం.

రైతులపై విరుచుకపడ్డారు

పైకారణాలు సాకుగా తీసుకొని, అధి కారులు విచ్చలవిడిగా జులుం సాగించడం మొదలెట్టారు కొందరు అమాయక రైతుల వద్ద వంతకాలు పెట్టించుకున్నారు. కొందరి వద్ద గానుగలు గానుగకాయలు దౌర్జన్యంగా పట్టుకెళ్ళి వేలం వేశారు. మిగతావారిమీద కేసులుపెట్టి శిక్షలు, జరిమానాలు విధించారు: కొత్తగాదు. కాని ఇటీవల ఈ కేసులన్నీ ఉపసంహరించుకోవాలని కోరుతూ మద్రాసు ప్రధానివద్దకు రాయబారం వెళ్ళడం జరిగింది కాని యింతవరకు కాంగ్రెసు మంత్రివర్గం ఎట్టిచర్య తీసుకోక పోవడం శోచనీయమైన విషయం. ఇలాగే ఉపేక్ష జరిగితే చెరుకుపంట తగ్గిపోయి పంచదార ఉత్పత్తి మూలబడు తుంది.

తుంపాల ఏరియాలో చెరుకురైతుపై వేసిన జుమానాలను తిరిగి యిచ్చివేయాలి ప్రస్తుతం పైకోర్టులలో అపీళ్ళలోవున్న కేసులను ఉపసంహరించుకోవాలి వరవద్దు కున్న వస్తు సామగ్రికి మదరా యివ్వాలి.

ప్రజాప్రాతినిధ్యం సున్న దొంగవ్యాపారులదేపైచేయి

గ్రామకమిటీల స్థాపనలో ఘటనలు

గ్రామ కమిటీలను ఏర్పరుస్తున్నారన గానే వల్లపల్లి ఎస్టేట్ దివాన్ మె॥ వా॥, మిల్లుయజమాని చంద్ర విద్యాసాగరయ్య అనే ఆయనా, కాంగ్రెసువారు గొట్టిపాటి బ్రహ్మయ్యగారు వగైరాలు ఆఫీసర్లతో గూడుపుఠాణీలు ప్రారంభించారు.

తాలూకా సప్లయి ఆఫీసరు ఊళ్ళల్లోకి రావటం, ఇచ్చేలిస్టులు తీసుకోవటం, దిద్దు బాట్లు చేయటం. పైవారు సూచించిన రీతిగా లిస్టులు తయారుచేయటం జరుగుతోంది. ఊరంతా ఏకగ్రీవంగా బలపర్చినవారి పేర్లు కూడ లిస్టుల్లో లేకుండా పోతున్నాయి. స్వార్థపరుల పేర్లూ, దొంగవ్యాపారుల పేర్లూ, మిల్లుయజమానుల పేర్లూ లిస్టుల్లో కన్పడు తున్నాయి.

వల్లపల్లి ఫిర్కానుంచి తాలూకా కమిటీకి సభ్యుల నెన్నుకోవటానికై శిన చేసిన సమా వేశం ఏర్పర్చారు.

మిల్లు యజమాని, ప్రసిద్ధికెక్కిన దొంగ వ్యాపారి, మాతన కాంగ్రెసు నామధారి తాలూకా కమిటీకి కాంగ్రెసు ప్రతినిధిగా ఎన్నుకోబడ్డాడు. ఈయనపేరు సూచించగానే ఏట్టూరు, పురిటిగడ్డ కాంగ్రెసువాదులుకూడ యీయనకు ఓటు చేయలేదు.

వ్యవసాయ కూలీల తరపున వచ్చిన వత్తుల్ని గ్రామపెత్తందారు ప్రక్కన కూర్చో పెట్టుకొని సాగరయ్యగారికే చేతులెత్తించాడు.

ఈరకంగా గ్రామకమిటీల నిర్ణయంలోని అవకతవకలవల్ల దొంగవ్యాపారులూ, మిల్లు యజమానులే తాలూకా కమిటీల్లోకి వస్తు న్నారు.

★

దివి తా॥ మోదుమూడి శివారు పలంద పాలెంవారు మోదుమూడి కమిటీలో ప్రాతి నిధ్యం కావాలని అడిగినందుకుగాను వాకా నాంచారయ్య అనే ఆయన్ని అళ్ళతో కట్టి, మోదుమూడి కాపురస్తులు పసకా లుమమూర్తి అతని అనుచరులూ తీవ్రంగా హింసించారు. అడ్డం పోయినందుకుగాను పనకా బుచ్చి కోటయ్య ఎంపారి సోమేశ్వరరావుగార్లను కూడా కొట్టారు.

గుడివాడ తాలూకాలో

గుడివాడ తాలూకాలో ఆహార కమిటీల నిర్మాణ సందర్భంలో చాల గందరగోళం జరుగుతోంది. కాంగ్రెసువారిలోనే కావన పల్లి వక్యరాలు సీతామహాలక్ష్మమ్మగారు కొన్ని లిస్టులూ, దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు కొన్ని లిస్టులూ తీసుకొని డిప్యూటీ కలెక్టరుకు సిఫార్సులు చేస్తున్నారు. ఈ యిద్దరిలో ఎవరిమాట వినాలోనని ఆఫీ సర్లు ఉక్కిరిబిక్కిరౌతున్నారట. మధ్యలో అరుమిల్లి గోపాలకృష్ణయ్య యం. ఎల్. ఏ. గారు మరికొన్ని లిస్టులను సిఫార్సు చేశాడట.

వీళ్ళంతా కలిసి కమ్యూనిస్టులకు తగిన ప్రాతినిధ్యం లేకుండా చేయాలని ప్రయ త్నాలు చేస్తున్నారు.

గుడివాడ తాలూకా నందివాడలో రెండు పార్టీలున్నా కాంగ్రెసుపార్టీ నుంచి మాత్రమే కమిటీలోకి తీసుకున్నారు. వెన్నవపూడిలో కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలు సరిసమా నంగా ఉన్నా కమ్యూనిస్టుల నెవ్వరినీ కమిటీ లోకి తీసుకోలేదు. అరిపిరాలలో గ్రామస్థుల్ని సంప్రదించకుండా గూడుపుఠాణీ చేసి కమి టీని ఏర్పాటు చేశారు.

దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి లాంటి కాంగ్రెసు నాయకులుకూడ గ్రామంలోని బలా బలాలను బట్టిగాక తమ కనుకూలమైనవారినే కమిటీలో హెచ్చుగా వేసుకోవాలని ప్రయత్ని స్తున్నారు. ఇట్టి ప్రయత్నాలవల్ల గ్రామాల్లో కక్షలు హెచ్చవుతున్నాయి.

వడాలిలో

కైకలూరు తాలూకా వడాలిలో మూడు వంతుల మంది కమ్యూనిస్టుపార్టీని బలపర్చే వారే అయినా గ్రామ కమిటీలో కమ్యూనిస్టు లకు ప్రాతినిధ్య మివ్వకూడదని దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు వగయిరాలు ఆఫీ సర్లతో చెప్తున్నారు. ఊళ్లో కమ్యూనిస్టుల బలాన్నిచూచి ప్రాతినిధ్య మివ్వటానికి ఆఫీ సర్లు అంగీకరిస్తున్నా, వాళ్ళ మోతలు విరచి తీసుకోవద్దంటున్నారు. లేకపోతే మంత్రులు మాతాసైనంటూ బెదరిస్తున్నారట.

పశ్చిమ గోదావరిలో

ప॥ గో॥ జిల్లా నర్సాపురం తాలూకా మొగల్తుర్రులో 8 ఏళ్ళనాడు ఏర్పడ్డ పంచా యతీ బోర్డునే ఆహార కమిటీగా గుర్తిస్తా మనేసరికి గ్రామంలో అలజడి ఎక్కు వయింది. ఈ బోర్డుపై గ్రామస్థులకు విశ్వా సము పోయిందనీ, పంచాయతీబోర్డు మెంబ ర్లలో బ్లాక్ మార్కెటుదార్లు, మిల్లర్లూ, భూస్వాములూ ఉన్నారనీ, అందుచేత వేరే కమిటీని ఏర్పర్చవలసిందనీ 300 మంది డిప్యూటీ కలెక్టరుగారికి మహజరు పెట్టు కున్నారు. అయినా అధికారులు ప్రజాందోళ నను లక్ష్యపెట్టకుండా పంచాయతీబోర్డునే గ్రామ కమిటీగా నిర్ణయించారు.

ఆచంట

ఆచంట ఫిర్కాలో గ్రామ కమిటీల బాధ్య తలను పంచాయతీబోర్డులకు యివ్వాలను కొంటుండగా కొన్ని గ్రామాలనుంచి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన పంచాయతీలకివ్వ వద్దని పిటీషన్లు వెళ్ళాయి.

డిప్యూటీ కలెక్టరు తాసిల్దారుగార్లు ఆచంట కొడమంచిలి వేమవరం మొదలైన గ్రామా లకు వచ్చి విచారించి వేరేపేర్లను తీసికెళ్లారు. అందులో కమ్యూనిస్టులు కూడ వున్నారు. కాని గ్రామ పెత్తందార్లకిది గిట్టక యం. యల్. ఏ. అయిన అల్లూరి సత్యనారాయణరాజు గారికి చెప్పుకొన్నారు. ఆయన పెత్తందార్ల చేతుల్లోని బొమ్మలనే గ్రామకమిటీల్లో పెట్ట వలసిందని సిఫార్సు చేశాడట.

రామచంద్రపురం తాలూకాలో

రామచంద్రపురం, పామర్రు; వెంకటాయ పాలెం ఫిర్కాలవారిని కొందరిని రామచంద్ర పురం తాలూకా ఆఫీసుకు 11 వ తేదీన సమా వేశపర్చారు. గ్రామ కమిటీలులేవు. వాటి ప్రతినిధులూ లేరు. పంచాయతీ బోర్డునో, కోఆపరేటివ్ సొసైటీ దేనినో ఒకదాన్ని ఆహార కమిటీ అనటం, ఎవరినో ఒకరిని తాలూకా కమిటీకి ప్రతినిధి అనటం జరుగుతోంది.

మండపేటలోనూ యిలాంటి తతంగమే జరిగింది. పెత్తందార్ల చేతుల్లోవున్న సొసైటీ లకు, కోఆపరేటివ్ ఆహారపుపనులు వప్పగిస్తే ప్రజల బాగోగుల్ని గురించి శ్రద్ధవహించ రని ఎంత చెప్పుకున్నా ప్రయోజనం లేక పోయింది. పెద్ద బియ్యపు వ్యాపారస్థుడూ, హోల్‌సేల్ డిపోదారూ, పెద్ద భూస్వామందు అయిన వల్లూరి వసనరామన్న గారిని, వెయ్యి యకరాల భూస్వామి చేకూరి కాశీవిశ్వనాధం గారిని తాలూకా కమిటీలోకి తీసుకున్నారు.

పిఠాపురం తాలూకాలో

పిఠాపురం తాలూకాలో గ్రామకమిటీల నిర్మాణం చాల పాశికంగా జరిగింది. తాశీ ల్దారు తమ యిష్టంవచ్చిన పేర్లు వ్రాసు కోవటమేగాని ప్రజాభిప్రాయాన్ని గాని, గ్రామాలలో అందరికి ప్రాతినిధ్య మివ్వాలన్న సూత్రాన్నిగాని చూడటమేలేదు. దొంగ వ్యాపారస్తులూ, మున్సబు కరణాలు చెప్పిన వారికి, జమీందార్ల బంటులకూ స్థానాలన్నీ కట్టబెడుతున్నారు.

ఇచ్ఛాపురం తాలూకాలో

ఇచ్ఛాపురం తాలూకాలో గ్రామ కమిటీల నిర్మాణం ఒక ఫార్సుగా తయారయింది. తాశీల్దారు ఏ మున్సబు, కరణంతోనో సంప్ర దించి ఇష్టంవచ్చిన కమిటీని వేసేస్తున్నారు. ఏదో ఒకచోట్నో సభ జరపటం వేయటం. చుట్టు ప్రక్కల 20 వూళ్ళవాళ్ళను పిలవటం ఏవో పేర్లు చదివి వినిపించటం, ప్రజల మాట వినిపించుకోకపోవటం జరుగు

ప్రజాస్వామిక సూత్రాలను మంటకలపటమేనా?

ఆహార కమిటీల నిర్మాణం, అన్ని చోట్లా జరిగిపోతోంది, అయితే యీకమిటీల నేర్పాటు చేయటంలో ప్రధాని ప్రకాశంగారు వెల్లడించిన అభిప్రాయాలకూ, ఆచరణలో జరుగుతున్నదానికీఏమాత్రం ఎక్కడా పొత్తు కన్పడటంలేదు.

ఆహారధాన్యాల సేకరణ, జీవితావసర వస్తువుల పంపకమూ సక్రమంగా జరిపిం చటానికై యీ కమిటీలు ఉద్దేశించబడ్డాయి. ఆహారపరిస్థితి విషమించకుండా సర్వప్రజల సహకారాన్ని సంపాదించటం యీ కమిటీల ప్రధానలక్ష్యం.

కాని గ్రామ కమిటీల నిర్మాణంమాత్రం యిందుకు విరుద్ధంగా జరుగుతోంది. పార్టీ కక్షలకు అతీతంగా ఉండవలసిన యీకమి టీలను గ్రామాల్లోని కక్షలు సాధించుకో టానికై సాధనాలుగా వుపయోగించుకోవచ్చు నని పెత్తందార్లు ప్రయత్నిస్తున్నారు. కమిటీ లను తమ చెప్పు చేతల్లో వుంచుకొంటే స్వేచ్ఛగా వ్యాపారం సాగించుకోవచ్చని దొంగ వ్యాపారులు, మిల్లు యజమానులూ చూస్తున్నారు.

వీరందరికి "కాంగ్రెసు ముద్ర" వేసి అధి కార బలంతో స్థానాలు కట్టబెడుతున్నారు స్థానిక కాంగ్రెసు నాయకులు.

దీంతో యీ కమిటీలన్నీ స్వార్థపరుల తోను గ్రామ పెత్తందార్లతోనూ మిల్లు యజమానులతోనూ, దొంగవ్యాపారులతోను నిండిపోతున్నాయి. ఆహార సమస్యను పరి ష్కరించుటకు అన్నిపక్షాలూ కలిసి పని చేయాలన్న సామరస్య సూత్రాన్నిగానీ, ఆయా గ్రామాల్లోని బలాన్ని పలుకుబడిని బట్టి వివిధ పక్షాలకూ ప్రాతినిధ్యం వుండా లన్న సామాన్య ప్రజాస్వామిక సూత్రాన్నిగానీ, ప్రజల జీవిత సమస్యకు సంబంధించిన యీ కమిటీలలో ప్రజాసేవకు లకు తగిన స్థానం కల్పించవలెనన్న మర్యా దనుగానీ కాంగ్రెసువాదులు పాటించటమే లేదు. అలా అన్ని పక్షాలనూ కూడగట్టుకు వచ్చిన కమిటీ ఒకటీ అరా బహు అరుదుగా వున్నాయి.

అసలు కమిటీలను నిర్మాణం చేస్తున్న పద్ధతే ప్రజాస్వామికంగాదు. అందులోనూ అసెంబ్లీకి వచ్చేసరికల్లా చెప్పేదొకటి - చేసే దొకటిగా తయారౌతోంది. కమిటీల నిర్మా ణంపై ఎసెంబ్లీలో చర్చలు జరిగినప్పుడూ, అతర్వాత కమిటీలనిర్మాణంలోనిలోటుపాట్లను గురించి తెలియపర్చినప్పుడు ప్రధాని ప్రకాశం గారు అన్నిపక్షాలకూ ప్రాతినిధ్యం కల్గించేట్లు క్రింది ఉద్యోగస్థులకు తాఖీదులు పంపుతూ వచ్చారు. కాని కాంగ్రెసు నాయ కులు, కాననసభ్యులు కాంగ్రెసుతప్ప ఇంకో పక్షమే ఉంటానికి వీల్లేదంటున్నారు. 90 % మిల్లు యజమానులు; దొంగ వ్యాపా రులు; గ్రామ పెత్తందార్లు, కాంగ్రెసు పేరుతో కమిటీల్లో ప్రవేశిస్తున్నారు.

ప్రజా బలాన్నీ, ప్రజా వాంఛనూ చూచి ఆయాపక్షాల బలానికి తగిన ప్రాతినిధ్య మివ్వాలని అక్కడక్కడా కొందరు ఉద్యో గస్థులు ప్రయత్నిస్తున్నా స్థానిక కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు యం. యల్. ఏ. లు వాళ్ళను బెదిరించి-బెదిరించి మెడలు విరి చైనాసరే తమ ఇష్టంవచ్చిన పేర్లనుకమిటీల్లో వేయించుకున్నారని రోజూ వార్తలు వస్తు న్నాయి.

ఎంత వసుదాలు వంగతో చూడండి!!

కంచెయేచేను మేస్తే ఇంకా చేసేదేమిటి!

గ్రామకమిటీల సంగతే ఇలా ఉన్నప్పుడు తాలూకా కమిటీలు వీటి తాకిడిగానే తయా రౌతాయని వేరే చెప్పనక్కరలేదు. ఇప్పటి కప్పుడే తాలూకా కమిటీలకూడ "ఎలక్షను కానటువంటి ఎలెక్షన్" జరుగుతోందని చాలా చోట్లనుండి వార్తలు వస్తున్నాయి.

అలాంటప్పుడు కక్షలు సాధించటానికి, వేద్యవ్యాపారం సాగించుకోటానికి గ్రామ కమిటీలు నాశ్రయించాలని చూస్తున్న పెత్తం దార్లూ, దొంగవ్యాపారులూ అడేఅలలకు అడ్డూ-అదుపూ లేకుండాపోతూంది. వాళ్ళు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను తెలియచెప్పటానికిగాని, ధాన్యసేకరణ, పంప కములయ్రపదంగా జరగటానికిగల విధానాలను సూచించటానికిగాని ఇతర పక్షాలకు, ప్రజా సేవకులకు గ్రామకమిటీల దగ్గిరనుంచి జిల్లా కమిటీలదాకా అవకాశమేలేకుండా పోతుంది. ఫలితం పెత్తందార్ల స్వార్థపరత్వపు చర్యల మూలంగా గ్రామాల్లో కక్షలు మరింత హెచ్చవుతాయి. గ్రామ జీవితమే కలహ భూయిష్ఠమౌతుంది. ఆహారసమస్యాపరిష్కా రానికిసర్వపక్షాలసహకారం కావాలన్నసిద్ధాంతమే మట్టికలిసిపోతుంది అసలు ఆకమిటీలు పని చేయకుండానే పోతాయికూడ.

కాబట్టి కాంగ్రెసు నాయకులూ, కాంగ్రెసు మంత్రులూ యీవిషయమై దీర్ఘంగా ఆలో చించవలసి వుంటుంది.

స్వార్థపరులకూ దొంగవ్యాపారులకూ మిల్లు యజమానులకూ కమిటీలలో స్థానాలు కట్టిపెట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడ వద్దు.

గ్రామాల్లో ఆహార పదార్థాలకోసమూ, జీవితావసర వస్తువులకోసమూ గిలగిలలాడు తున్న ప్రజలకు సహాయం చేయాలన్న సేవా దృష్టిలో అన్ని పక్షాలకూ తగిన ప్రాతినిధ్యం కల్గించేట్టు చూడాలి.

ప్రజల నిత్యజీవిత నిర్వహణ కవసరమైన వ్యవహారాల్లో పార్టీకక్షలను ప్రవేశపెట్టవద్దు.

పాశికదృక్పథంఅవలంబిస్తేప్రజలకష్టాలు మరింత హెచ్చవుతాయేగాని ఏమాత్రమూ తీరవన్నసంగతి గుర్తించాలి.

—కొత్రగడ్డ రాజగోపాలరావు.

నారాయణరెడ్డిగారి ప్రకటన

హైదరాబాదు, జులై 8

ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

జనగాంతాలూకా కడవెండిలో విసునూరు దేశముఖ గుండాలు తుపాకి కాల్పులవల్ల ఒక ఆంధ్రమహాసభ కార్యకర్త చనిపోయినట్లు, 8 మంది గాయపడినట్లు పిడుగువంటి వార్త నాకు వచ్చింది.

సుమారు నెల రోజులక్రింద కడవెండి విసునూరుదేశముఖుగడిలోనున్న దాదాపు 40 పుట్ల ధాన్యాన్ని బయలుపరచి, ప్రభుత్వానికి ఆంధ్రమహాసభ కార్యకర్తలు పట్టించారు. ఈ గ్రామం ఆంధ్రమహాసభకు బలమైన కేంద్రం. అందుచే ప్రజలపై కసిదీర్చుకుని అణచివేయుటకు దేశముఖ తీవ్రంగా ప్రయత్నాలు చేయసాగాడు.

జులై నాల్గవ రాత్రి విసునూరి పోలీసుస్టేషన్ ముంతజిం (సబ్‌ఇన్‌స్పెక్టరు) 30 మంది విసునూరు దేశముఖ గుండాలతోకలసి కడవెండికి వచ్చారు. దేశముఖ ముఖ్య ఏజంట్లగు మిస్కీనలి అబ్బాస్ అలి ఈ గుండాదళానికి నాయకుడు. మరునటి రోజు మధ్యాహ్నం ముంతజిం దేశముఖ అనుచరులను కొట్టారని 19మంది కార్యకర్తలను అరెస్టుచేశాడు. జామీనుపై విడుదలచేశాడు. రౌడీలను గడిలో వదలి తను వెళ్ళిపోయాడు. ఆ రాత్రి రౌడీలు ఆంధ్రమహాసభ కార్యకర్తలపై రాళ్ళు వేయ ప్రారంభించారు. రాళ్ళు వేయునది ఎవరని బయటకువచ్చిచూడగా, అకస్మాత్తుగా కిటికీనుండి తుపాకులు కాల్చడం ప్రారంభించారు. కార్యకర్త కొమరయ్య గాయపడి మరణించాడు. మల్లయ్య, అయిలయ్యలకు తుపాకి గుండ్లవల్ల కాళ్ళు విరిగినవి. ఇంకొందరు గాయపడ్డారు. స్థానిక పోలీసుల సహాయంతో విసునూరు దేశముఖ ఏజంట్లు జరిపిన దారుణచర్యలుగాక యివి.

మధ్య యుగాల అమానుషత్వాన్ని జమిందారీ పోలీసు దౌర్జన్యాన్ని నాశనం చేయుటకు జరుగుతున్న ఈ పోరాటంలో, జనగాం ప్రజలు తమ ప్రాణాల నిచ్చి అత్యధికమైన త్యాగము చేశారు. కొమరయ్య మరణంలో కడవెండి ప్రజలేకాక జనగామ తాలూకా ప్రజలందరు ఈ అమానుష పరిస్థితులను ముట్టించుటకై ఉద్వేగంగా ముందుకువచ్చుచున్నారు. ఈ జమిందారి దౌర్జన్యాల నాశనముచేయుటకై జరిగే ఈ పోరాటంలో తన ప్రాణము ఇచ్చిన వీరుడు కొమరయ్యకు నా జోహారులు. దేశముఖ గుండాల దాడిని వీరోచితంగా ఎదిరించి, యావత్ ప్రజానీకాన్ని ఉద్వేగపరచిన కడవెండి ప్రజలకు నా జోహారులు.

హైదరాబాదు సంస్థానములో పరిస్థితులు ఏవిధంగా పరిణమించుచున్నవో గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. మొదట నల్లగొండ పట్టణములో పోలీసుదౌర్జన్యాలు, తరువాత పాలకుర్తిలో కార్యకర్తల నోటిలో మూత్రం పోయటము ఆకునూరు మాచిరెడ్డిపల్లి మూటకోడూరులో స్త్రీలను చెరచడం అమ్మంపెట్లలో 500 రైతులపై లాఠీచార్జీ, నేడు దేశముఖ గుండాలుపోలీసు సహాయముతో ప్రజాసేవకులకాల్చి చంపడం గాయపరచటం. ఇవి నేటి పరిస్థితులు.

1. అన్నిరాజకీయపక్షాలు సంఘాలు ఈదౌర్జన్యాలను ఐక్యకంఠముతో ఖండించాలె.

2 కడవెండి దురంతాలకు కారణభూతులైన విసునూరు దేశముఖుని అతని గుండాలను స్థానిక పోలీసులను విచారించి శిక్షించాలె.

3. రాష్ట్రములో జరుగుచున్న దురంతాలన్నిటిని ప్రజాప్రతినిధులుగలకమిటీచే విచారణలుజరిపి నిందితుల శిక్షించాలె.

4. ప్రజాసంస్థలన్ని, ఆంధ్రమహాసభ కమిటీలు సభలు ఊరేగింపులు జరిపి కడవెండి దురంతాలను ఖండించాలె. ఈదురంతాలకుకారకులను శిక్షించాలని కోరాలి.

నైజాంలో రాక్షస చర్యలు

ఆంధ్రమహాసభ కార్యకర్తహత్య

జమీందారీ రౌడీల అత్యాచారాలు

ఆళ్వారుస్వామిగారి ప్రకటన

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సభ్యుడు పరిస్థితులను విచారించుటకై శ్రీ ఆళ్వారుస్వామిగారు 7వ జులై నాడు పరిస్థితులను తెలిసికొని 9 వ జూలై హైదరాబాదుకు చేరుకున్నారు.

కడవెండిలో మదద్గారు మొహతెమీం, ఆలేరు విసునూరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇనస్పెక్టరు 60 మందికి పైగా రిజర్వుపోలీసులతో ఉన్నారు. కాని నేటివరకు ప్రజల కేలాంటి సహాయము జరుగలేదు.

గుండాలు మూడు రోజులు దొరసాని ఇండ్లో దాగియుండి, తర్వాత పలాయనమైనారు. గుండాలు దొరసాని ఇల్లో దాగి ఉన్నారని, వారి పేర్లతోసహా పోలీసులకు తెలిసినప్పటికి నిర్లక్ష్యముచేశారు. పారిపోయిన గుండాలు నేడు స్వేచ్ఛగా చుట్టువట్ల గ్రామాల్లో కొందరు కడవెండికికూడా వచ్చి పోలీసువారితో కలిసివెళ్ళిపోతున్నారు. ఈ విషయము మదద్గారు మొహతెమీం దృష్టికి నేను తెచ్చాను. సాక్ష్యము సేకరిస్తున్నాము, మీ యిష్టప్రకారము అరెస్టు చేయగలమని సమాధానమిచ్చారు. ఈ ధర్మపన్నాలుపలికే పోలీసువారే, పంచనామాగాని, సాక్ష్యముగాని లేకుండనే 16 మంది ఆంధ్రమహాసభ కార్యకర్తలపై అవశ్యనేరాలుమోపి ఒక్కొక్కరికి మూడు రూపాయల ప్రకారము నేటివరకు 80 మందితో జమానతు తీసుకొని విడుదల చేశారు. హంతకులను అరెస్టు చేయుటకు మాత్రము పోలీసులు వెనుక ముందు చేస్తున్నారు.

పోలీసుల మద్దత్తు

(1) కడవెండి ప్రక్క గ్రామము శితారాంపురములో ఆంధ్రమహాసభ కార్యకర్తలు ప్రజలనుండి బలవంతముగా డబ్బు వసూలు చేశారని పోలీసులకు ఫిర్యాదు వచ్చినదట

(2) పెదమదూరి మహమ్మదీయుని 5 బస్తాల వేరుశనగపప్పు, 3 బస్తాల జొన్నలు తీసికొని బండిని మాయముచేశారని వేరొక నేరము.

(3) విస్నూరి రామచంద్రారెడ్డి పెద్ద గుమాస్తా అనుముల రాంరెడ్డిని కొట్టారని విస్నూరి పోలీసు మొహర్రరు దేవరుప్పులకు వెళ్ళి సాక్ష్యాలు మొదలగునవి సేకరిస్తున్నారు.

(4) ఆంధ్రమహాసభ కార్యకర్తలు వ్యవసాయానికి ఆటంకము కలిగిస్తున్నారని దొంగరిపోర్టులు పంపి దువ్వం తాలూక్దారు కడవెండికి రప్పించబడినారు.

— ఈ విధంగా నేరాలను కల్పించి ప్రజా శత్రువులగు దేశముఖ ఏజంట్లతో సాక్ష్యాలను సేకరించుటలో పోలీసులు చాలా చురుకుగానిమగ్నులైయున్నారు. ఒకవైపు హత్యనేరముతో సాక్ష్యాలుతీసుకొనుచున్నామని కాలయాపన చేస్తూ, రెండొవైపు ఆంధ్రమహాసభ కార్యకర్తలను ఏదో నేరముపై నిర్బంధించి, ప్రజలనుండి దూరముచేసి ప్రజలను దేశముఖ కాళ్ళపై పడవేయాలని ఆలోచనలు జరుగుతున్నవనటలో సందేహము లేదు.

హత్యానేరములోకూడ పోలీసువారి ఇట్టి నిర్లక్ష్య వైఖరి ప్రజలకు అనుమానమేకాదు, ప్రభుత్వం ఎవరికొరకు ఉన్నదో స్పష్టముగా తెలుసుకొనగలుగుచున్నారు. ప్రభుత్వం వెంటనే ఇట్టి ప్రమాదకర వైఖరిని గమనించి, ప్రజలకు న్యాయము కల్గించుటకై వెంటనే హంతకులను నిర్బంధించాలె.

లేకున్న సుమారు ఒకటిన్నర సంవత్సరమునుండి జనగామ తాలూకాలో పోలీసులు దేశముఖులతో చేస్తున్న చెలిమి, అక్నూరు, మోటకొండూరు, చందుపట్ల, నల్లగొండ, మాచిరెడ్డిపల్లిలో పోలీసులు జరిపిన దౌర్జన్యాలు ప్రజల స్మృతిపథంలో ఉండగా, ప్రభుత్వము తమ కేలాంటి రక్షణ ఇవ్వజాలదను, తుదిపిర్యాదుకు అభిప్రాయానికి దారితీయును. దీని ఫలితము ఏ విధముగాను క్షేమదాయకముగ నుండదు. ఇది ప్రభుత్వం చాలా త్వరగా గమనించాలె. సోదర ప్రజాసేవకులు శ్రద్ధతీసికొని ఆందోళన జరుపాలని కోరుతున్నాను.

రౌడీల దురంతాల వివరాలు

కడవెండి, జులై 7

విసునూరు దేశముఖ అనుచరులు నిన్న కడవెండిలో యథేచ్ఛగా కాల్పులు జరిపారు. ప్రజలలో విపరీతంగా భీతావహం వ్యాపింపజేశారు. కాల్పుల ఫలితంగా 8 మంది గాయపడ్డారు. ఒకరు మరణావస్థలోను, ఇంకొకరు అతి ప్రమాదావస్థలోను ఉన్నారు. అని మా విలేఖరి వ్రాస్తున్నారు.

నిన్న విసునూరునుండి ముంతజిం పోలీసు విసునూరు దొర, బంటులు 40 మందితో కడవెండి వచ్చారు. 10 మందిమీద దొంగ కేసులపెట్టి అరెస్టు చేద్దామని వారి ఉద్దేశ్యం. అరెస్టు చేసి తీసుకపోవడానికి వీలులేక నూరేసి రూపాయిలు పెయిలుపైన అందర్ని విడుదలచేశారు.

విసునూరు దొర పరివారం తుపాకులతోటి, కత్తులతోటి వున్నారనీ, యీ గుండాలు ఏదేనా దౌర్జన్యానికి పూనుకుంటారని మోహన్‌రెడ్డి సబ్‌ఇన్‌స్పెక్టరును హెచ్చరించాడు. కాని, ఆ మాటలను పెడచెవినిపెట్టి విసునూరు వెళ్ళిపోయాడు. తాను పోతూ, పోతూ గుండాలకు తగిన సలహాలు ఇచ్చి మరీ వెళ్ళాడు.

నేటి సాయంత్రం 5 గంటలకు జంపాల లచ్చమ్మ ఇంటిపైన రాళ్ళ వర్షం కురియడం ప్రారంభం అయింది. ప్రజలంతా విధిలేక ఇళ్ళల్లో నుండి బైటికి రావలసివచ్చింది.

దేశముఖ రౌడీలు మిస్కీన్, మస్తాన్, అబ్బాసలీ మొదలైనవారు తుపాకులు కాల్చ నారంభించారు.

రెడ్డి మల్లయ్యకు కాలు విరిగింది. కొమరయ్య కడుపులో తూటా దూరటం వల్ల చనిపోయాడు. ఇంకో ఆరుగురికి బలమైన గాయాలు తగిలాయి.

ఈ రౌడీలందరూ ఇంకా గడిలోనే వున్నారు. ఇళ్ళవదిలి స్త్రీలు బైటకు రావడానికి భయపడుతున్నారు.

★

హైదరాబాద్, జులై 9

మరణించిన కొమరయ్య కళేబరం పోస్టుమార్టంతర్వాత జనగామలో పూడ్చిపెట్టబడినది. గాయపడినవారిని ఈరోజు హైదరాబాదుకు పంపించనున్నటుల తెలియుచున్నది.

కడవెండిలో కాల్పులకు గురియైన రైతులు హైదరాబాదు వచ్చారు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు స్టేషనుకు అంబ్యులెన్సుకారు తెప్పించి గాయపడ్డవారిని ఉస్మానియా ఆస్పత్రికి చేర్చారు. చికిత్స సాగుతోంది.

దొడ్డి మల్లయ్యకు మోకాలులో గుండు దిక్కుకుంది. మంగలి కొండయ్యకు భుజంపైనా, నొసటిపైనా తగిలాయి. మంగలి లక్ష్మీనర్సుకు పిరుదులో తుపాకి గుండ్లు దూరాయి. కొంగల్ల యాదయ్యకు కాలికి తుపాకి గుండు రాసుకుపోయింది.

ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యుడు రాజబహదూర్ గౌర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎండర్‌సన్‌తో కలిసి 45 నిమిషాలు మాట్లాడారు. అయినా కడవెండిలో పోలీసులపాత నాటకమే ఆడుతూన్నట్లు వార్తలు వచ్చాయి.

భారతీయులప్రాణాలకంటె తమలాభాలే ఎక్కువ విలువ

ఆహారపదార్థాల దిగుమతుల విషయంలో బ్రిటన్ అమెరికాల పాలసీ

[అరుణ్ బోసు]

అమెరికా నుంచి 12 ఓడలతో ఆహారపదార్థాలు ఇండియాకు బయల్దేరి వస్తున్నాయని, 85 వేల టన్నులు జులై నెలాఖరుకుగాని, ఆగస్టు ప్రారంభలోగాని, చేరుతాయని వార్తలు వింటున్నాం. వాషింగ్టన్‌లో ఇండియా ప్రభుత్వ ప్రతినిధి వి. కె. ఆర్. వి. రావుగారు మాట్లాడుతూ జూన్ నెలలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల నుంచి 2,32,450 టన్నులు పంపడానికి వాగ్దానం చేసినట్లు తెలియచేశారు.

దీన్నిబట్టి, జనవరి నుంచి మే నెలవరకు పైదేశాలు ఇండియాపట్ల అవలంబించిన విధానం కొంత సడలించబడిందని స్పష్టంగా తెలుస్తూంది జనవరి నుంచి మే నెలవరకు - అనగా 5 నెలల్లో - అమెరికా 99 వేల టన్నులు పంపితే, ఒక్క జూన్ నెలలో 85 వేల టన్నులు పంపింది.

నిజమైన మార్పు రాలేదు

అయితే, ఇది అమెరికా పాలసీలో నిజమైన మార్పు అనడానికి వీల్లేదు ఇకముందు కూడా పై మూడుదేశాలు ఇండియాకు ఎక్కువగా ఆహార పదార్థాలు పంపుతాయనుకోడానికి ఆధారాలు లేవు.

అమెరికాలో వ్యవసాయమంతా పెద్దపెద్ద బ్యాంకర్ల చేతుల్లో ఉంది. వారి చెప్పుచేతల్లో అమెరికా ప్రభుత్వం ఉంది. అమెరికాలో పశువుల్ని, పందుల్ని బాగా పెంచి, వాటి మాంసాన్ని యితర దేశాలకు ఎగుమతి చేస్తారు ఈ వ్యాపారంతో అమెరికన్ బ్యాంకర్లు కోట్ల డాలర్లు సంపాదిస్తున్నారు ఏటేటా 90 లక్షల టన్నుల ఆహారపదార్థాలను యీ పశువులకూ, పందులకూ వినియోగిస్తున్నారు. అంటే, ఇండియాలో కరువు రాకుండా కాపాడ్డానికి అవసరమైన ధాన్యంకంటె ఎక్కువ ఆహారధాన్యాలు అమెరికా పశువులు తింటున్నాయన్నమాట ఈవిధంగాతాము సంపాదించే లాభాలు ఎంతమాత్రం తగ్గకూడదని, అమెరికన్ కోటీశ్వరులపట్టు. ఇతరదేశాలకు ఆహారపదార్థాలు పంపితే, తమలాభాలు తగ్గుతాయి. ఇందుకువారంగీకరించడంలేదు. జూన్ 10వ తేదీని వాషింగ్టన్ నుంచి ఒకవార్త వచ్చింది. దాన్నిబట్టి మాంసపుధరలమీద ప్రభుత్వం కంట్రోలును రద్దుచేయబోతూంది అప్పుడు ప్రభుత్వము అమెరికన్ పశువులకు ఆహారధాన్యాలు ఇవ్వడంకోసం తీసుకోదలచిన చర్యలు వృథాఅవుతాయి. ఎగుమతులకు ఎక్కువ ధాన్యంమిగలదు. రెండు, ప్రభుత్వం యీచర్య ఎగుమతులకోసం ఖరీదు చేసిన ఆహారధాన్యాన్ని కోళ్ళుపెంపకపు పరిశ్రమదారులకూ, విడుదల చేయవలసిందని కోరుతూ అమెరికా శాసనసభలో కొందరు సభ్యులు సవరణలు ప్రతిపాదించబోతున్నారు

వాషింగ్టన్‌నుంచి జులై 3వ తేదీని మరొకవార్త వచ్చింది. అమెరికన్ బ్యాంకర్లు, భూస్వాములు ఎక్కువ ధరలకుగాని ఆహారపదార్థాలు ప్రభుత్వానికి అమ్మం - అని నిరాకరిస్తున్నారు. ధరల కంట్రోలు అమెరికాలో అమల్లో లేదుఅందువల్లప్రభుత్వంఆహారధాన్యాలు ఎక్కువధరలకు కొననిరాకరించింది. దీనిఅర్థం, విదేశాలకుఎగుమతిచేసే నిమిత్తము ఆహారధాన్యాలు ఇక ఉండవన్నమాట. ఇదివరలో విక్రయంచేయబడ్డ కొద్దో గొప్పో స్టాకులు తప్ప, ఎగుమతులకు అవకాశం లేదన్నమాట.

దీన్నిబట్టి, అమెరికా ప్రభుత్వం భారతీయుల ప్రాణాలకంటే అమెరికన్ కోటీశ్వరుల లాభాలకు ఎక్కువ విలువ ఇస్తోందనే విషయం స్పష్టమవుతోంది.

రేషనింగుకు అమెరికా వ్యతిరేకం

ఇతర దేశాలకు విరివిగా ఆహారపదార్థాలు పంపాలంటే, అమెరికావంటి దేశాల్లో రేషనింగు అమలుజరపడం అవసరం. కాని, అమెరికాలో యీనాడు రేషనింగ్ అమల్లో లేదు. ఒక్కొక్క వ్యక్తికి ఎంత పుష్టికరమైన అహారం అవసరమో, అంతకంటె ఎక్కువ అహారం అమెరికాలో తింటున్నారు. మన దేశంలో తినే దానికంటె 3 రెట్లు బలమైన అహారం తింటున్నారు. రేషనింగ్ అమలు జరిపితే, ఇండియావంటి కరువు ప్రాంతాలకు కొంత పంపవచ్చు. కాని, అమెరికా ప్రభుత్వం రేషనింగును వ్యతిరేకిస్తోంది. కొన్ని వారాలుగా అధ్యక్షుడు ట్రూమన్, ఆహారపదార్థాలు తగ్గించుకు తినమని తన ప్రజలకు విజ్ఞప్తులు చేస్తున్నాడే గాని, తప్పనిసరిగా తగ్గించుకు తినేటట్లు కావించడంలేదు జూన్ 11వ తేదీని న్యూయార్కు నుంచి ఒకవార్త వచ్చింది. అందులో ఇలా ఉంది.

"కరువు పీడిత ప్రాంతాలకు ఎక్కువగా అహార పదార్థాలు ఎగుమతి చేయవలసి యుంటుంది, గనుక, అమెరికన్లు రొట్టెలు బదులు బంగాళాదుంపలు ఎక్కువగా తినవలసిందని ప్రభుత్వం హెచ్చరించుతూంది. ఇందుకుగాను, దేశంలో బంగాళాదుంప పంటను ప్రోత్సహిస్తుంది. చరిత్రలో ఇంత పెద్ద పంట యిదివరకెన్నడూ అమెరికా ఎరుగదు."

ఈవిధమైన ధర్మోపన్యాసాలు ధారాపాతంగా అమెరికాలో సాగుతున్నాయి. కాని, చట్టరీత్యా రేషనింగ్ అమల్లోకిరాలేదు.

బ్రిటన్‌లో రేషనింగు తంతు

బ్రిటన్‌లో జులై 21వ తేదీనుంచిరొట్టెల రేషనింగు వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. కాని, ప్రతిపక్షులైన చర్చిల్ ముఠాకు ఆహార శాఖామంత్రి క్రింది విధమైన హామీ యిచ్చారు.

1. "రొట్టెల రేషనింగువల్ల మన దేశంలో గోధుమ స్టాకులు ఎంతమాత్రం తగ్గవు. సరఫరాలో మాత్రం ఇప్పటికంటె మంచి పద్ధతులు అమల్లోకి వస్తాయి అంతే.

(2)ఇప్పుడున్న స్టాకులో ఇకతగ్గింపు ఉండదు. ముందు ముందు గోధుమల రేషనింగ్‌లో కూడా కోత ఉండదు."

ఇప్పటికే బ్రిటన్‌లో, యుద్ధపు రోజుల్లో కంటె రెండింతలు ఎక్కువ స్టాకులు నిల్వ

(మిగతా 12వ పేజీలో)

5 లక్షల టన్నుల బియ్యం ఏమైనట్లు?

ఇండోనీషియన్ సరుకుపట్ల ఇండియా ప్రభుత్వపు మాయనాటకం

మూడు నెలల క్రితం ఇండోనీషియన్ రిపబ్లికు తరఫున డా॥ షారీర్ 5 లక్షల టన్నుల ఆహారపదార్థాలు ఇండియాకు పంపడానికి సిద్ధంగా ఉన్నట్లు పండిట్ నెహ్రూకి తెలియజేశారు. అంటే, బ్రిటన్ అమెరికా దేశాలు 1946 జులై-డిసెంబరు నెలల్లో సప్లయి చేస్తామన్న ఆహార పదార్థాలలో సగం ఇండోనీషియాయే సప్లయి చేయడానికి సిద్ధంగా ఉంది.

బ్రిటన్ అమెరికాలు తాము చేసిన వాగ్దానము నిలబెట్టుకుంటే, ఈ 5 లక్షల ఇండోనీషియన్ ధాన్యంతో మన దేశాన్ని కరువు రాక్షసినుంచి పూర్తిగా కాపాడవచ్చు.

డాక్టర్ షారీర్ ఇస్తానన్న ఈ ధాన్యాన్ని ఏప్రభుత్వమైనా సంతోషంతో స్వీకరించియుండేది. ఇదివరకే ఆ ధాన్యాన్ని తెప్పించియుండేది

కాని, ఇండోనీషియాలో డచ్చి సామ్రాజ్యవాదులకు అండగాఉన్న బ్రిటిష్ ప్రభుత్వం గాని, ఆ బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఇండియాలో పరిపాలనచేసే ఇండియా ప్రభుత్వం గాని, అలాచేయ నిరాకరిస్తున్నాయి.

3 నెలలవరకు ఇండియా ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోలేదు - నెహ్రూనివెళ్ళి, సంప్రతింపులు జరుపుతానంటే, ఆక్షేపణ జారీ చేసింది.

అసలుగుట్టు ఎక్కడుంది?

ఇందుకు కారణమేమిటి? డచ్చి సామ్రాజ్యవాదుల్ని ధిక్కరించి, స్వాతంత్ర్యం ప్రకటించిన ఇండోనీషియన్ రిపబ్లిక్కుతో ఇండియా ప్రభుత్వం సరాసరి సంప్రతింపులు జరపడమంటే అర్థం రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గుర్తించడమన్నమాట. ఇది డచ్చి సామ్రాజ్యవాదులకు గిట్టడంలేదు

పరోక్షకారణం: తాము సప్లయిచేసే ధాన్యానికి బదులుగా బట్టలు, వ్యవసాయ పరికరాలు విదేశీ సామానులు పంపమని ఇండోనీషియన్ రిపబ్లిక్కు కోరింది. కాని, అలాపంపితే, ఇండోనీషియాకు ఆర్థికంగా బలంచేకూర్చినవారౌతారు. పదిరెట్ల బలంతో డచ్చిసామ్రాజ్యవాదుల్ని ఇండోనీషియన్లు దెబ్బకొట్టగల్గుతారు! ఇది బ్రిటిష్‌ప్రభుత్వానికి ఇష్టంలేదు

ఈవిధంగా ఇండియా ప్రభుత్వం డచ్చి పాలకవర్గాన్ని సంతృప్తి పరచడంకోసం, ఎట్టిచర్య తీసుకోకుండా కాలయాపన చేస్తోంది.

బియ్యానికి బదులు బట్టలు, వ్యవసాయ పరికరాలు, విదేశీ సామానులు పంపడం ఎంతవరకు ఆచరణయోగ్యమో కొంతకాలం పరిశీలిస్తూ వచ్చిందట! చివరకు, క్రికెట్ బ్యాట్లు, టూత్ పేస్టులు, మీసాలబంక, ఒంటి కళ్ళద్దాలు మాత్రం పంపుతామని తెలియజేసిందట! ఈ విషయాన్ని ఒక ఇండోనీషియన్ పత్రిక బయటపెట్టింది.

మేనెలాఖరు వచ్చింది. ఢిల్లీలో బ్రిటిష్ మంత్రులు, వైస్రాయి జాతీయనాయకులతో సంప్రతింపులు జరుపుతున్నారు. ఢిల్లీ అధికారవర్గం పైకి తాముకూడా ఇండోనీషియన్ ధాన్యంకొరకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పుకోడానికి ఒక ప్రకటన చేశారు. బొంబాయి ఆహారశాఖ మంత్రి దినకర్‌రావు దేశాయిని ఇండోనీషియాకు పంపుతున్నామన్నారు

కాని, తరువాత దినకర్‌రావు దేశాయి మాట ఎక్కడా వినబడలేదు. కె. ఎల్. పంజాబీ అనే ప్రభుత్వోద్యోగిని మాత్రం విమానంమీద ఇండోనీషియాకు పంపించారు.

అబద్ధ ప్రచారం

తర్వాత, ఇండోనీషియా బియ్యం ఓడల మీద వస్తున్నాయని ఇండియా ప్రభుత్వం ప్రచారం ప్రారంభించింది. జాతీయ పత్రికలు కూడా, మోసపోయి ఇదంతా నిజమే నన్నట్లు వార్తలు ప్రకటించాయి. నాలుగు ఓడలు ఇండియానుంచి బయల్దేరి వెళ్తున్నట్లు "ఫ్రీప్రెస్ జర్నల్" జూన్ 6వ తేదీని ఒక వార్త ప్రచురించింది. 9000 టన్నుల బియ్యము మోసేటి ఓడ ఒకటి కలకత్తానుంచి ఇండోనీషియాకు వెళ్ళబోతున్నట్లు జూన్ 7వ తేదీని హుస్సేన్ (ఇండియాప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడు) ఢిల్లీలో తెలియజేశారు. జూన్ 16వ తేదీని మద్రాసునుంచి అసోసియేటెడ్ ప్రెస్ వార్త ఒకటి వచ్చింది. దాని ప్రకారం, జులై నెలలో ఎప్పుడో ఒకప్పుడు 30,000 టన్నుల ధాన్యం ఇండోనీషియానుంచి మద్రాసుకు వస్తాయట!

వీటినిబట్టి డచ్చి సామ్రాజ్యవాదుల వైఖరి మారిందనిగాని, ఇండియా ప్రభుత్వం ధైర్యంతో ముందడుగువేస్తూందనిగాని, అనుకోడానికి అవకాశంలేదు.

డచ్చివారి సహాయంతోనే రవానా ఏర్పాట్లన్నీ జరుగుతున్నట్లు "ఫ్రీప్రెస్ జర్నల్" ప్రకటించింది. త్వరలో బొంబాయి మంత్రిని పంపుటకేర్పాట్లు జరుగుతున్నట్లూ, అంతిమ నిర్ణయం డచ్చివారి సహకారంమీద ఆధారపడి ఉన్నట్లూ, ఆపత్రికే తెలియజేసింది.

సర్వాధికారాలు గల కేంద్ర ప్రభుత్వమే బియ్యం తీసుకు రాగలదు

కేంద్రంలో సర్వాధికారాలుగల ప్రజాప్రభుత్వం ఏర్పడితేనే, డచ్చి - బ్రిటిష్ సామ్రాజ్యవాదుల యీకుట్రను భగ్నం చేయగల్గుతాం. అట్టి ప్రభుత్వమే ఇండోనీషియానుంచి బియ్యం తీసుకు రాగలదు. తక్షణం జరగవలసిన పని ఏమంటే: వివిధపార్టీలతోగూడిన ఒక ఆహారకమిటీ ఇండోనీషియాకు బయల్దేరి వెళ్ళాలి. ఇండియా ప్రభుత్వం ఇందుకంగీకరించేటట్లు ఒత్తిడిచేయాలి. ప్రభుత్వ ప్రతినిధిగా కె. ఎల్. పంజాబీ వెళ్ళి చాలాకాలమైంది. వెంటనే అతన్ని వెనక్కు పిలిపించడం అవసరం.

— "పీపుల్సు ఏజ్" నుంచి

సోవియట్ దేశంలో కొత్త పంచవర్ష ప్రణాళిక

సర్వతోముఖ వికాసానికి సోషలిజమే కారణం

యుద్ధానికి పూర్వంకంటె కూడ పారిశ్రామిక, వ్యవసాయిక ఉత్పత్తిలో అభివృద్ధి

రెండో ప్రపంచ మహాయుద్ధం ముగిసింది. అనేక కొత్త సమస్యలు బయలు దేరాయి. పరిస్థితులు నానాటికీ పూర్తిగా విషమిస్తున్నాయి. నేటి ప్రపంచాన్ని గురించి వృత్తు ఇలా చెప్పారు:

"ఆహార సమస్య ఇప్పుడు మహా తీవ్ర రూపం దాల్చింది. ముమ్ముందు ఈ సమస్య ఇంకా భయంకరంగా పరిణమించే సూచనలు కన్పిస్తున్నాయి. ఆర్థికపరిస్థితి మరీఅధ్వాన్నంగా ఉంది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఎదుర్కొంటూ ఉంది. పరిశ్రమలన్నీ మూలబడే రోజులు దాపరించాయి."

ఈవిధంగా పెట్టుబడిదారీ ప్రపంచపు పునాదులు మొదలంట కదలిపోతున్నాయి. కాని సోవియట్ రష్యా మాత్రం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో, నూతనోత్సాహంతో, ముందుకు సాగిపోతూఉంది.

ఎందువల్ల?

అది ఒక్కటే ప్రపంచంలో సోషలిస్టు దేశం కాబట్టి. సోషలిస్టు సూత్రాలమీదనే ఆధారపడి ఆ రాజ్యాంగం నిర్మించబడింది. సమిష్టి లాభం కోసమే సోవియట్ భూములు, సోవియట్ పరిశ్రమలు, ఉపయోగించబడుతూఉన్నాయి. అక్కడ తయారయ్యే వస్తువు ప్రజల ఉపయోగంకోసమే కాని, మారు బేరాలకి అమ్మి లాభం దోచుకోడానికి కాదు.

ఒకవైపు ఇనపపెట్టెల్లో కుప్ప తిప్పలుగా పడి డబ్బు మూల్గుతూ ఉంటే, మరోవైపు తిండిలేక మలమల మాడుతూ వస్తువు పండుకొనే బీదవాళ్లు ఆ దేశంలో లేరు. ఒకజాతి నెత్తిమీద ఎక్కి మరో జాతి పెత్తనం చేయదు. అందరి లాభం కోసం అందరు పనిచేస్తారు. అందరు అనుభవిస్తారు. ఇదే సోవియట్ లో ఉన్న విశేషం.

ఇదివరకు జర్మనీ (బ్రిటిష్‌వాళ్ళ శత్రువు) జపాన్ (మన ఆసియాఖండంలోది) దేశాలు పారిశ్రామికంగా అభివృద్ధిచెందుతూ ఉంటే మన దేశీయులు ఎంతో హర్షించారు. రష్యా అభివృద్ధిని కూడా అనేకమంది అదే దృష్టితో చూస్తూ ఉన్నారు. కాని ఇందులో ఒక ముఖ్యమైన తేడా ఉంది.

ప్రజల సౌభాగ్యం కోసమే

పాత కాలపునాటి పెట్టుబడిదారీ ధర్మంలోనే (ఇతరదేశాల్ని దోచుకొనిగాని, లేక తమ దేశంలోనే వున్న కష్టజీవులైన రైతుకూలీల్ని దోచుకొనిగాని) జర్మనీ, జపాన్ దేశాలు అభివృద్ధిచెందడానికి ప్రయత్నించాయి. కాని ఒక్క సోవియట్‌రష్యా మాత్రం సోషలిస్టు సూత్రాల మీద ఆధారపడి రాజ్యాంగాన్ని నిర్మించింది. ప్రజల సర్వతోముఖవికాసానికి పాటుబడింది. ప్రజల ఉపయోగం కోసమే పరిశ్రమల్ని పెంపొందించింది. ప్రపంచ శాంతి సౌఖ్యాలకు పునాది వేసింది.

అందువల్లనే ప్రపంచ విజేతలమని విర్రవీగే ఫాసిస్టుల్ని ఓడించి యుద్ధంలో అఖండ విజయం సాధించగలిగింది. యుద్ధానంతరం పెట్టుబడిదారీ దేశాలన్నీ అయోమయంలో బడి దారీతెన్నూ గానక అల్లాటల్లా అవుతూ ఉంటే, రష్యా మరొక నూతన పంచవర్ష ప్రణాళికలో మునుపు పువ్వులూ, ఆకు కాయలుగా దినదినాభివృద్ధి నందుతూ ఉంది. ఇందువల్ల యుద్ధానంతర సమస్యల్ని గాని ఒక్క సోవియట్ దేశమే తట్టుకోగలుగుతుందని ప్రజాపు అభి ఉంది.

కొత్తపంచవర్ష ప్రణాళిక

ఈ కొత్త ప్రణాళిక 18-3-46 నుంచి ఆరంభమయింది. పంచవర్ష ప్రణాళికలలో రష్యా ఇదివరకు ఎటువంటి అద్భుత విజయాన్ని సాధించగలిగిందో మనకందరికి తెలిసిన విషయమే. ఈ కొత్త ప్రణాళిక వాటి అన్నిటికంటె కూడా అనేక విషయాల్లో ఇంకా ఎంతో మహత్తరమైనది.

ఈ ప్రణాళిక పూర్తియయ్యే 1950 లోపుగా 5900 పరిశ్రమలు అంటే సగటున రోజుకు మూడు చొప్పున నూతన పరిశ్రమలు నిర్మించబడతాయి. (ఈ 5900 ల్లో 3200 పరిశ్రమలు ఫాసిస్టుల ఆక్రమణలో సంపూర్తిగానో అసంపూర్తిగానో ధ్వంసమయ్యాయి.) ఈ ప్రణాళిక లక్ష్యాలు:—

(1) పారిశ్రామిక ఉత్పత్తిలో 1940 కంటె 1950 లో 48% ఎక్కువ అభివృద్ధి.

(2) వ్యవసాయిక ఉత్పత్తిలో 27% అభివృద్ధి.

(3) ప్రభుత్వాదాయం నూటికి 30 రెట్లు హెచ్చుతుంది

(4) సాంఘిక వైజ్ఞానికాల అభివృద్ధికి 1940 లో కంటె 1950 లో అధికంగా ఖర్చు చేయబడుతుంది

(5) వెనకబడిన తూర్పు ప్రాంతాలు కూడా పడమటి ప్రాంతాలతోపాటు త్వరగా అభివృద్ధి చెందడానికి ఈ ప్రణాళికలో ప్రత్యేక అవకాశం ఇచ్చారు.

వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ ప్రాముఖ్యత

మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి నూటికి 48 రెట్లు అభివృద్ధిచెందుతుంది. కాని ఈ దిగువ పదహారించిన ప్రాంతాల అభివృద్ధి అంతకంటె చాలా ఎక్కువగా ఉంటుంది.

కజాక్‌స్తాన్	నూటికి	202	రెట్లు
ఉజ్బెకిస్తాన్	..	89	..
టర్క్‌మెనిస్తాన్	..	76	..
కిర్గిజిస్తాన్	..	201	..

ఈపూంటి అద్భుతమైన ఆర్థిక ప్రణాళిక ప్రపంచ చరిత్రలో ఇంతవరకు కనివిని ఎరుగరు.

సోవియట్ అభివృద్ధి

(1913 నుంచి రెండో ప్రపంచ యుద్ధ ప్రారంభం వరకు)

సోషలిస్టు విప్లవానికి (1917) పూర్వం రష్యాకూడా నేటు మనదేశంలాగానే విదేశీ బ్రిటిష్ పెట్టుబడిదారుల పెత్తనంలో ఉండేది.

ప్రతి సంవత్సరం మూడుకోట్ల బంగారు రూబుల్సు ఆ పెట్టుబడిదార్లు లాభాంక్రింద వర్ధించింద గుంజుతూ ఉండేవారు.

పరిశ్రమల్లో దాదాపు సగభాగం బ్యాంకుల పెట్టుబడిలో 75 పాళ్లు గనుల్లో, విద్యుత్ పరిశ్రమల్లో, లోహపరిశ్రమల్లో 90 పాళ్ళు. నూనె పరిశ్రమలో 60 పాళ్లు. విదేశీ పెట్టుబడిదారుల చేతుల్లోనే ఉండేవి.

వివిధ రకాల యంత్రాలన్నీ మూడింట రెండుపాళ్ళు విదేశాలనుంచే దిగుమతి అవుతూ ఉండేవి.

1917 లో జరిగిన సోషలిస్టు విప్లవంతో ఆ పెట్టుబడిదారుల ఆటలు పూర్తిగా కట్టాయి.

అందువల్లనే కరుడుగట్టిన సామ్రాజ్యవాది చర్చిల్ సోవియట్ రష్యామీదికి కాలుదువ్వారు. శైశవావస్థలో ఉన్న సోవియట్‌ని నాశనం చేయడానికి 14 దేశాల సైన్యాలు ఒక్కుమ్మడిగా (1918-21) చుట్టుముట్టాయి.

కాని రెడ్ ఆర్మీ వీరోచితంగా పోరాడి తన రైతు కూలీ రాజ్యాన్ని రక్షించుకోగలిగింది. సోవియట్ విజయానికి ప్రపంచ కార్మికులందరు పూర్తిగా తోడ్పడ్డారు.

పునర్నిర్మాణం

ప్రథమ ప్రపంచమహాయుద్ధ ఫలితంగాను రష్యాలోనే జరిగిన, అంతర్యుద్ధ ఫలితంగాను సోవియట్ పారిశ్రామిక ఉత్పత్తి 1913 కంటె కూడా ఎమినిదరెట్లు పడిపోయింది. పెట్టుబడిదారీ దేశాలు సోవియట్‌ను దెబ్బకొట్టడానికి ఆర్థికంగా అనేక ఆటంకాలు పెట్టాయి. 1928 నాటికిగాని రష్యా మళ్ళీ 1913 స్థాయికి చేరుకోలేకపోయింది

పెద్దపెద్ద పెట్టుబడిదారీ దేశాలకంటె ఆర్థికంగా రష్యా ఆనాటికి ఇంకా ఎంతో వెనకబడి ఉంది. ఆనాటి పరిస్థితిని గురించిస్టాలిన్ ఇలాచెప్పారు.

"మనం ఇంకా పెద్ద పెద్ద పెట్టుబడిదారీ దేశాలకంటె ఏబందు సంవత్సరాలో వెనకబడిఉన్నాం. పది సంవత్సరాల్లో మనం ఈ లోపాన్ని దిద్దుకోలేకపోతే శత్రువులు మన దేశాన్ని నామరూపాలు లేకుండా చేసేస్తారు."

పారిశ్రామికంగా వెనకబడ్డ ఏ దేశం తన ప్రజల ఆర్థికస్థితిని చక్కచేసుకోలేదు. అందువల్లనే గత మూడు పంచవర్ష ప్రణాళికల్లో సోవియట్‌ని ముందు మహత్తంగా తయారుచేసుకున్నారు.

ఆర్థిక సంక్షోభదశలో 1929-32

పారిశ్రామిక ఉత్పత్తి

	1913.	1929.	1932
సోవియట్	100	194 3	359 0
అమెరికా	100	170 2	91.4
బ్రిటన్	100	99.1	82.5
జర్మనీ	100	113.0	67 6

ఆర్థిక సంక్షోభంతో ప్రపంచం అంతా ఒకవైపు అల్లల్లాడి పోతూఉన్నా, (అమెరికా, బ్రిటన్, జర్మనీ దేశాల్లో నానాటికి కుంటుపడడం అంకెల్లో చూడండి) రష్యా మాత్రం నిత్య కళ్యాణం, పచ్చతోరణంగా కళకళలాడుతూనే ఉంది. సోవియట్ ప్రజల జీవితం పాడిపంటలతో శాంతి సౌఖ్యాలతో తులదూగుతూనే ఉంది. దీనికంతటికి ప్రధాన కారణం సోషలిస్టు వ్యవస్థ దేశంలో ఉండటమే.

(11 వ పేజీ తరువాయి)

ఉన్నాయి. మన దేశంలో తినే ఆహార పదార్థాలకు మూడింతలు ఇంగ్లండ్‌లోతింటున్నారు. అయినా ఇండియాకు కొంత మిగతాన్యంవే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికిలేదు. పేపరు మాత్రం రేషనింగు పెట్టారు. అంతే.

మొదట జపాన్, జర్మనీలు; తర్వాత ఇండియా!

అమెరికా జపాన్‌లోను, బ్రిటన్ జర్మనీలోను తమ పెత్తనాలను స్థిరపరచుకోవడానికి మాత్రం ఆదేశాలకు విరివిగా ఆహార పదార్థాలు పంపుతున్నాయి. ఈ రోజున ఆసియాఖండమంతటిలో జపాన్ ప్రజలు ఎక్కువ పుష్టిగల పదార్థాలు తింటున్నారు. బ్రిటిష్ ఆక్రమిత జర్మనీ లో కూడా ఇదే జరుగుతోంది. అక్కడి ప్రజల్లో తమపట్ల మోజు ఎక్కువ కావడానికే అమెరికన్ సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు యీ పాలసీ నవలంబిస్తున్నారు. బానిసదేశమైన ఇండియా వారి దృష్టిలో స్వల్పవిషయమైంది.

మనచేతుల్లో నేడు అధికారంలేదు, మనకు స్వాతంత్ర్య లేదు. అందువల్లనే బ్రిటన్ అమెరికాలు మనకు సహాయం చేయడంలేదు. ఇదీ అసలు విషయం.

ఈమధ్య ఇండియా లీగ్ (లండన్) తరపున కృష్ణమీనన్ ఒక ప్రకటనచేస్తూ, రష్యా అంతైనాలు భారతదేశానికి ఆహారపదార్థాలు పంపడానికి సిద్ధంగావున్నట్లు తెలియజేశారు. అయితే, ప్రజాప్రతినిధులు అధికారంలో ఉన్న స్వతంత్ర భారతపభుత్వానికే పంపుతామని ఆదేశాలంటున్నాయి. అప్పుడే ఇంగా ప్రజలకు తాము పంపేఆహారం అందుతుందని వాటినమ్మకం. ఇది సామ్రాజ్యవాదులకు అంత మాత్రం ఇష్టంలేదు. కనుకనే, మే 31 వ తేదీని లండన్ నుంచి రాయిటర్ విలేఖరి క్రిందివిధంగా వ్రాశారు:

"రష్యాలో విరివిగా ఆహారధాన్యాలున్నాయనే అభిప్రాయం బాగా ప్రబలంగా ఉంది. ఇది వట్టి అబద్ధం. ఇండియాకుంచి ఎగుమతులు వస్తాయని ఆశించడం ఎంత అర్థంలేనిదో, రష్యానుంచి ఎగుమతులొస్తాయనుకోవడం అంత అర్థంలేని విషయం."

— 'పీపుల్సు ఏజ్'నుంచి

చదవండి

విప్లవవీరుల చరిత్రలు

పృథ్వీసింగు	0 12 0
భగత్ సింగు	0 8 0
చిట్టగాంగు విప్లవ వీరులు	1 0 0
గదర్ వీరులు	0 10 0

ప్రజాశక్తి ప్రచురణాలయము

మొగల్రాజపురం : : : బెజవాడ

సామ్రాజ్యవాదులు ఏ పక్షానికీ అనుకూలురుగారు

పాలస్తీనాలో రోజు రోజూ పరిస్థితులు విషమించుకున్నాయి. అశాంతి ప్రబలిపోతోంది.

పాలస్తీనా అంతటా బ్రిటిషు సైనిక పన్నాహాలు వ్యాపించుతున్నాయి. బ్రిటిషు సేనలు జోరుగా తిరుగుతున్నాయి. తన వలసరాజ్యాంగ దోపిడీ పరిపాలన బలపరచుకోవాలని బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నించుచున్నదనడానికి, ఇవన్నీ నిదర్శనాలు. పాలస్తీనాలోని ఈనాటి పరిస్థితులకు బ్రిటిష్ ప్రభుత్వమే ముఖ్య కారణం.

మఫ్తీతో బ్రిటన్ లాలోచీ

నాజీ ఏజెంటుగా పనిచేసిన మఫ్తీ, తమ ఏజెంటుగా మార్చుకోడానికి బ్రిటన్ సిద్ధమయింది. అందుచేతనే మఫ్తీ పలాయనం "విచిత్రంగా" జరిగింది.

సామ్రాజ్యవాద వ్యతిరేక అరబ్బు జాతీయ ఉద్యమాన్ని యూదు వ్యతిరేక ఉద్యమంగా పెడమార్గం తొక్కించడానికి, తద్వారా అరబ్బు జాతీయ ఉద్యమాన్ని బలహీనపరచి ఓడించడానికి, మఫ్తీని అరబ్బు హయ్యర్ కమిటీ (అరబ్బు జాతీయసంస్థ) నాయకత్వం వహించమని రేపు ఎవరైనా కోరినా మనం ఆశ్చర్యపడనక్కర్లేదు.

దౌర్జన్యవాదుల ఆశయం బ్రిటన్ పరిపాలనకూల్చడంకాదు

పాలస్తీనాలో యూదు రహస్య సంస్థాల తీవ్రవాద (దౌర్జన్య) చర్యలు పెరిగి తలయెత్తాయి. రహస్య దౌర్జన్యవాదుల కార్యకలాపాలు పెరిగిపోయాయి. అనేకమంది మరణాలకు గురిఅవుతున్నారు. అనేకులు గాయాలు పాలవుతున్నారు. వలస రాజ్యాల కోర్టులు పెద్ద పెద్ద శిక్షలు విధించుతున్నాయి, ఒక్కొక్కప్పుడు మరణ శిక్షనుకూడ విధిస్తున్నాయి.

దౌర్జన్యవాదుల కృత్యాలు పైకి విదేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కన్పిస్తున్నాయి. కాని వారి పత్రికలలో చూచినట్లయితే, వారి రాజకీయ ఆశయం అది అయినట్లు కన్పించదు. వారి ప్రకటనలు చూడండి.

"ప్రపంచంలోగాని, పడమటి ఆసియా (మధ్యప్రాచ్యం)లోగాని, పాలస్తీనాలోగాని, బ్రిటన్‌ను బలహీన పరచడం మా ఉద్దేశం కాదు.

"ఈ పోరాటంయొక్క ఉద్దేశ్యం బ్రిటిషు వారిని యిక్కడ నుండి తరమడంకాదు, బ్రిటన్ తనలాభాన్ని దృష్టిలో వుంచుకొని, మాతో రాజీపడుతుందనే మేము పోరాటం సాగించుతున్నాం.

"పడమటి ఆసియా (మధ్యప్రాచ్యం)లో పాలస్తీనా చాలారాజకీయ ప్రాముఖ్యత కల్గివుంది. బ్రిటన్ యెడల పాలస్తీనాకుగల విశ్వాసంలో ఎట్టి సందేహానికి తావులేదు."

ఇది రహస్యయూదు దౌర్జన్యవాదులు ఉపయోగించే భాష. బ్రిటన్‌తోపోరాడుతున్నామని చెప్పుకొనే వీరి అసలుతత్వం ఇది.

ప్రతి హింసాకృత్యం, విప్లవకరమని భావించడం పొరపాటు. ప్రతి ప్రదర్శనం 'తిరుగుబాటు' అని తలచడం పొరపాటు.

సామ్రాజ్యవాదులు యూదులకు సహాయం చేయరు

అందుచే సామ్రాజ్యవాదులతో చేతులు కలపే ప్రతి పంథా, యూదులకే వ్యతిరేకంగా మారుతుంది.

— మూడవ ప్రపంచ యుద్ధానికి, తిరిగి యూదుల మారణహోమానికి తయారగుచున్న శక్తులతో చేతులు కలపడం అంటే;

అరబ్బు - యూదు విభజన సాకుతో తమ పెత్తనం నిలబెట్టుకో జూస్తున్నారు

— పోలండ్‌లో యూదులను దారుణహింసాకాండకు గురిచేసిన అండర్సను బలపరచే అభివృద్ధినిరోధకులతో చేతులుకలపడం అంటే;

— జర్మనీలో ప్రవాసుల శిబిరాలలో యూదులపైన దురంతాలు గావించే సామ్రాజ్యవాదులతో చేతులు కలపడం అంటే:

— ఇవాళ బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని రేపు అమెరికా సామ్రాజ్యవాదాన్ని, ఇలా రోజుకొక సామ్రాజ్యవాదాన్ని - దేనినో ఒకదానిని - బలపరచడమంటే;

యూదు ప్రజల జాతీయ క్షేమాలకు విరుద్ధంగా పనిచేయడం అన్నమాట.

సామ్రాజ్యవాదులతో ఈ పొత్తు ఎందుకు? అని ప్రశ్నించుకు చూడాలి.

నాయకుల మితవాదపంథా

వలసరాజ్య అధికారులతో రాజకీయంగా పొత్తు కలవడం అంటే అర్థం, పాలస్తీనాలో అశాంతిని రేకెత్తించడం. అరబుల, యూదుల మధ్య ఘర్షణలు ప్రేరేపించడం. అందుకే సామ్రాజ్యవాదం కాచుకొని కూర్చొని ఉంది. భారత దేశంలో తన సామ్రాజ్య పరిపాలనను దిట్టపరచుకోవాలని బ్రిటన్ చూస్తూంది. మన దేశ ప్రజలకు వ్యతిరేకంగా పడమటి ఆసియా (మధ్య ప్రాచ్యం) లోని తదితర దేశాల ప్రజలకు వ్యతిరేకంగా పాలస్తీనాను ముఖ్య సైనిక కేంద్రంగా సామ్రాజ్యవాదులు తయారు చేస్తున్నారు.

యూదులలోకూడ గందరగోళం హెచ్చుగా వుంది. "ఈ దిక్కులేని పరిస్థితి ఎప్పుడు అంతమవుతుంది? సామ్రాజ్యవాద దురంతాలు ఎప్పుడు నశించుతాయి" అని అనేకమంది ప్రశ్నించుకున్నారు.

యూదు నాయకత్వంగాని, అరబ్బు నాయకత్వంగాని, సామ్రాజ్యవాదాన్ని అంతరింపచేసి, పాలస్తీనాకు శాంతిని సమకూర్చే స్థితిలోలేదు. పాలస్తీనాపై సామ్రాజ్యవాదులు ఎన్నిన వలమరింత విస్తరించడానికి వారి కృత్యాలు పనికివస్తున్నాయి

యూదునాయకులు అట్లీ-బెవిన్ ఆఫీసుల చుట్టూ, ట్రూమన్ బైర్నస్ ఆఫీసులచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ కార్యక్రమానికి సహాయపడమని ప్రార్థిస్తూ, వారికి అండగావుంటామని హామీ ఇస్తున్నారు. ఈ యూదునాయకులు కోరేదేమిటి? యూదు రాజ్యం (స్టేట్) అంటే, పాలస్తీనాను విభజించడం అన్నమాట.

అమెరికాపై అడియాస

యూదు నాయకులు ఇప్పుడొక కొత్త "అపద్బాంధవుని" కనుగొన్నారు. అది అమెరికా సామ్రాజ్యవాదం.

కాని ఒక సామ్రాజ్యవాదానికి మరో సామ్రాజ్యవాదానికి తేడా ఏమైనా ఉంటుందా? ఉండదు.

సామ్రాజ్యవాదాలు ఇక్కడ మా వెంట గమలకోసమే తాపత్రయ పడుతున్నాయి. ఇందుకు ఉదాహరణ: సౌదీ-అరేబియానుండి హైఫావరకు నూనె సంపును వేస్తోంది అమెరికా. బ్రిటను - అమెరికాలక్రిందవున్న పశ్చిమ జర్మనీలో యూదులపైన అనేక హింసకృత్యాలు జరుగుతున్నాయి. అలాంటప్పుడు యూదులకు సామ్రాజ్యవాదులు సహాయం చేస్తారనుకోడం వెర్రితనం.

సామ్రాజ్యవాద పునాదులను కదలించే శక్తి గల్గినదానినే సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధం అంటాము. సామ్రాజ్యవాద పునాదులలో పాలస్తీనా ముఖ్యమైనది. అట్టివానిలో యూదు - అరబ్బుల మధ్య విభేదాలున్నాయి.

ఐక్యపోరాటం సల్పాలి

పాలస్తీనాలో పరప్రభుత్వానికి వ్యతిరేకంగా జయప్రదంగాపోరాటంజరపాలంటే యూదులు అరబ్బులు కలిపి ఐక్య పోరాటం సాగించాలి స్వాతంత్ర్యం అవిభాజ్యం. యూదులు అరబ్బులు కలిపి తమ స్వాతంత్ర్యాన్ని సంపాదించాలి. లేదా వలసరాజ్య పీడన క్రింద ఉభయులూ నలిగి చావాలి.

పంటెనలను రైళ్ళను విధ్వంసం చేసిన సందర్భంలోని బాంబుల ప్రయోగం ఫలితం కన్నా యూదు అరబ్బు కార్మికులు కలిపి వేరాదిగా సమ్మె చేయడంవల్ల కల్గిన ఫలితమే ఎక్కువగా వుంది. సమ్మెలవలన ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించి పోయాయి.

సామ్రాజ్యవాదుల కుట్రలను ఓడించాలంటే ముఖ్యసాధనం యూదు - అరబ్బుల ఐక్యతయే.

తమ రక్షణ కోసం, తమ భవిష్యత్తు కోసం, యూదు జనసామాన్యం, అరబ్బు ప్రజానీకం జాగ్రత్తగా ఉండవలెనని కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించుతోంది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు, వారి సోదరులైన అమెరికా సామ్రాజ్యవాదులు ఆటు యూదులకూ అనుకూలురుకారు - ఇటు అరబ్బులకు అనుకూలురుకారు. తమ సామ్రాజ్య ప్రయోజనాలకోసం, అరబ్బులనీ యూదులనీ భేదంలేకుండా అందరినీ రక్తసముద్రంలో ముంచడానికి సిద్ధంగావున్నారు. వారికి చక్కని ఆయుధం, యూదులకు - అరబ్బులకు మధ్య ఉన్న విభేదం.

అరబ్బు - యూదులరాజ్యంకోసం ఐక్యమవాలి

యూదునాయకులు యూదు రాజ్యాన్ని స్థాపించాలని, అరబ్బు నాయకులు అరబ్బు రాజ్యం కావాలంటున్నారు. ఒకరు యూదురాజ్యం కావాలంటే మరొకరు అరబ్బు రాజ్యం కావాలంటున్నారు. ఒక వంక పోటాపోటీ అంటూ బెదరిస్తూనే మరొకప్రక్క సామ్రాజ్యవాదులతో మంతనాలు జరుపు...

పాలస్తీనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ విజ్ఞప్తి

లౌక్యరి రాజ్యమే ఉండాలని అనడంవలన ఈ విభేదం మరింత హెచ్చుతోంది.

ప్రజాతంత్ర పద్ధతులపైన ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. అరబ్బులూ యూదులూ సమానహక్కులతోను గౌరవంగాను సంపదలతోను నివసించే అరబ్బు యూదు రాజ్యాంగం ఏర్పరచడానికి కృషిచేయాలి. యూదులూ అరబ్బులూ స్వేచ్ఛగా తమజాతీయాభివృద్ధి గావించుకొనేందుకు అవకాశమిచ్చే అరబ్బు యూదు రాజ్యాంగాన్ని నిర్మించడానికి ప్రయత్నించాలి.

శాంతిని కాపాడాలంటే, మొదట శాంతికి భంగాన్నికల్గించే ముఖ్యఅపాయాన్ని తొలగించాలి. అదిమాండేటరీ పరిపాలన. ఇంగ్లండు అమెరికాల కులోంకష సవిస్తర చెప్పమని, పాలస్తీనాప్రజలుకోరాలి. పాలస్తీనాసమస్యను మిత్రరాజ్యసమితిలో చర్చించాలని కోరాలి. మిత్రరాజ్యసమితిలో మనలాంటి పరాధీనదేశాల విషయమై సోవియటు తగిన శ్రద్ధ తీసుకొంటున్నది. పాలస్తీనా శాంతి, స్వాతంత్ర్య, సౌభాగ్యాలకు ఇదే చక్కని పంథా. ఇదొక్కటే కర్తవ్యం.

— యూదు-అరబ్బు ఐక్యత కోసం మనం కృషిచేయాలి.

— భద్రతా సంఘంలో పాలస్తీనా సమస్యను చర్చించాలని ఆందోళన చేయాలి.

— యూదుల - అరబ్బుల మధ్య సామరస్యంకోసం కృషి చేయాలి. 21—6—46

పాలస్తీనా సమస్యను మిత్రరాజ్య సమితిలో చర్చించాలి

అమెరికా బ్రిటన్‌లలో యూదులకు వసతులు కల్పించాలి.

తదితర పరాధీన దేశాలలోవలెనే, పాలస్తీనాలో స్వాతంత్ర్య ఉద్యమం విజృంభించుతోంది. కాని ఈఉద్యమాన్ని పెడమార్గంను పట్టించడానికి సామ్రాజ్యవాదులు చేయగల్గిన దంతా చేస్తున్నారు. పాలస్తీనాలోని అరబ్బు-యూదు విభేదాలను బాగా ఉపయోగించుకొంటున్నారు. దీనికి తగినట్లే, ఆయాజాతుల నాయకులుకూడా అరబ్బు - యూదు ప్రజాసామాన్యం మీద ఆధారపడక, సామ్రాజ్యవాదులవంక ఆత్రులు చూస్తున్నారు. ఒకప్పుడు బ్రిటన్‌వంక మరొకప్పుడు అమెరికా వంక, నోరు తెరచుకొని చూస్తున్నారు. అరబ్బులు యూదులు, తమ తమ జాతీయ వికాసానికి అడ్డులేని ప్రజాతంత్ర యూదు - అరబ్బు రాజ్యాంగాన్ని ఏర్పరుచుకోడానికి సాయపడక, ఈ నాయకులు పెడమార్గాలు పడుతున్నారు. ఒకరు యూదురాజ్యం కావాలంటే మరొకరు అరబ్బు రాజ్యం కావాలంటున్నారు. ఒక వంక పోరాటం అంటూ బెదరిస్తూనే మరొకప్రక్క సామ్రాజ్యవాదులతో మంతనాలు జరుపుతున్నారు. ఈ పరిస్థితులను బ్రిటిషు సామ్రాజ్యవాదం చక్కగా ఉపయోగించుకొంటున్నది.

అరబ్బులను వలలో వేసికొనే యత్నం

ఇదివరదాకా అరబ్బు ఉద్యమాలను తీవ్రంగా అణచివేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇపుడు యూదులపై నిర్బంధం కొనసాగిస్తున్నారు. అభివృద్ధి నిరోధక అరబ్బు నాయకులను కూడగట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసమే ప్రాన్సునుంచి మఫ్తీని బ్రిటన్ తప్పించినట్లు ఇపుడు స్పష్టపడుతోంది. 6 ఏండ్లు మొదలు యావజ్జీవ శిక్షవరకూ అనుభవించు తున్న 31 మంది అరబ్బులను, 16 వ తేదీన బ్రిటిష్ హైకమిషనర్ వదలిపెట్టారు. (వీరితోపాటు కొద్దిమంది యూదులను వదిలిపెట్టక పోలేదు) బ్రిటిష్‌వారి వలలో పడే మితవాద అరబ్బు నాయకులు లేకపోలేదు.

(మిగతా 14 వ పేజీలో)

జర్మనీలో జమీందార్ల భూమి

రైతులకు పంచింది సోవియటు
జమీదార్ల క్రిందనే ఉంచాయి బ్రిటన్ అమెరికాలు

సోవియట్లస్వాధీనంలోవున్న భాగంలో పెద్ద పెద్ద ఎస్టేట్లన్నీ రైతులకి పంచిపెట్టేరు. దీనితో జర్మను సైనిక వ్యవస్థకి మూలమైనా అని చెప్పదగ్గ భూస్వాముల కోరలు పీకినట్లు అయింది.

కాని, బ్రిటిష్‌వారి చేతిలోవున్న భాగంలో అటువంటిదేమీ జరగలేదు. సోవియట్లచేతిలో వున్న తూర్పు జర్మనీలో చాలమంది పెద్ద భూస్వాములున్నారనీ, పడమటి జర్మనీలో అట్లాంటివాళ్లు లేకగనక అసలు చెయ్యవలసిన పని లేకపోయిందనీ బ్రిటిషువారు సాకు చెప్తున్నారు.

నిజంగా ఇది సాకే.

సోవియటు స్వాధీన భాగంలోని జర్మనీలో పెద్ద పెద్ద భూస్వాము లున్నమాట నిజం. వారి సంఖ్య కూడా తక్కువ కాదు. అక్కడ 9690 ఎస్టేట్లకి చెందిన 45.40 వేల ఎకరాలభూమి 18,89,519 గురు వ్యక్తులకి (కుటుంబంలోని సభ్యుల సంఖ్యలు కలిపి) సోవియటుపంచింది. ఈ వేళ ఆప్రదేశంలో ఒక్క పెద్ద జమీందారుకూడా లేకుండా తుడిచి వెయ్యబడ్డారు.

బ్రిటిష్ జోన్‌లో భూస్వాములు

1930 నాటి స్టాటిస్టికల్ ఇయర్‌బుక్‌లో బ్రిటిష్ జోన్‌లోవున్న రాష్ట్రాలలో 250 ఎకరాలకి పైబడ్డ ఎస్టేట్లు 1997 వున్నాయనీ, వాటివైశాల్యం 1012 వేల ఎకరాలని వుంది.

హిట్లరు అధికారంలో వున్న కాలంలో అతడు భూస్వాములపై పూర్తి అభిమానం చూపించివుండడంచేత, ఆ ఎస్టేట్ల సంఖ్య, వాటి వైశాల్యమూకూడా ఇప్పటికంటె చాలా ఎక్కువగా వుండి వుంటుందని సోవియటు జోన్‌లోని పరిస్థితుల్నిబట్టి వూహించవచ్చు

సోవియట్ జోన్‌లోవున్న మూడు రాష్ట్రాలలోనూ 1930నాడు 250 ఎకరాలకి పైబడ్డ ఎస్టేట్ల మొత్తవు వైశాల్యం 20 లక్షల ఎకరాలు. అది "ఇయర్‌బుక్"లో వుంది. కాని 1945 లో భూమి పంచినప్పుడు అటువంటి ఎస్టేట్ల వైశాల్యం 29 లక్షల ఎకరాలకి పైగా తేలింది. అంటే మాటికి 3 6 3 పైగా పెద్దభూస్వాముల ఎస్టేట్ల వైశాల్యం పెరిగిందన్నమాట. ఈ పెరుగుదల బ్రిటిష్ జోన్‌లోని రాష్ట్రంలోమాత్రం లేదనగలమా?

బ్రిటిష్ జోన్‌లో భూమిపంపకం జరిగితే ఎంతైనా ప్రయోజనం వుంది.

జర్మను సైనిక వ్యవస్థకి పట్టుగొమ్మలు అనదగ్గ 2 వేలమంది పెద్దభూస్వాములు నిర్మింపబడిపోతారు. జర్మను ప్రజల్లో ప్రజాతంత్ర భావాల వెల్లింపుటకి అరికట్టగల శక్తి వారికి వుండదు.

1925 నాటి లెక్కల్నిబట్టిచూసినా అధమం 64 వేల కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంబానికి 18½ ఎకరాల చొ॥ యివ్వొచ్చు. సోవియటు జోన్‌లో భూమిపట్టి కుటుంబానికి 12 నుంచి 25 ఎకరాల వరకూ ఇచ్చేరు.

125 కంటె ఇప్పుడు మాటికి 37 వంతుల భూమి మాత్రమే అదనంగా భూస్వాములచేత పడి వుంది. తక్కిన 75 వేల కుటుంబాలకి అంటే 25 లక్షలమందికి భూమివ్వగలుగుతారు.

సాగు చెయ్యకపోవడం వరికదా, చెయ్యవలసిన అగత్యంకూడా లేదట. బ్రిటిషు వారికి.

బ్రిటన్‌కా ఉద్దేశ్యంలేదు

సోషల్ డెమాక్రాటిక్‌పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు భూమి సంస్కరణనిగూర్చి ఇచ్చిన సూచనలు గత 6.7 తేదీలలో శ్లెస్విగ్-హోల్‌స్టీన్ రాష్ట్రకౌన్సిలులో చర్చకు వచ్చినప్పుడు "హాకెప్పే" అనే పెద్ద భూస్వామి ఆ సూచనలని తీవ్రంగా ఎదిరించాడు, దాని మీద బ్రిటిష్ అధికారులు తమ మామూలు కాలయాపన పద్ధతులుపయోగించి, ఆ విషయాన్ని సమాలోచించడానికి ఒక కమిటీని వేసి దానికి వదిలిపెట్టారు.

అమెరికను జోనులోనూ అంతే

అమెరికన్ జోనులోని పరిస్థితులుకూడా ఇంత అధ్వాన్నంగా నేవున్నాయి. బవేరియాలో 5 లక్షల ఎకరాల వైశాల్యం గల భూమి 113 గురు భూస్వాములచేతిలోవుంది. అయినా అమెరికాప్రభుత్వంచేత వ్యవసాయ శాఖ మంత్రిగా నియమించబడిన డా॥ బామీగార్డనర్ ఆ రాష్ట్రంలో పెద్ద భూస్వాములు లేనే లేరంటున్నారు.

హిట్లరుకి ఆర్థిక మంత్రి, యస్. యస్. సైన్యాలలో జనరల్ హోదాగలవాడూ అయిన కర్ట్ విస్లిమిట్ ఇవ 1860 ఎకరాల వైశాల్యం గల ఎస్టేటులో సుఖంగా కాలం గడుపుతున్నాడు. పాపానికి అతడు చేసిన దుష్కార్యాలకి, అన్ని లాక్కుని, విచారించి శిక్షించడం అవసరం.

అల్లాగ జరగక పోవడమేకాదు. ఇంకా ఎక్కడినుంచయినా పెద్దభూస్వాముల్ని తీసుకువచ్చి వారికి భూములు కట్టిపెడుతున్నారు కూడా. సోవియటు అధీనంలోనిజర్మనీనుంచి పారిపోయవచ్చిన జమీందార్లకి నామమాత్రపు అద్దెకి విశాలమైన పొలాలు కట్టబెడుతున్నారు. హిండెన్‌బర్గ తమ్ముడుకొడుకు ఆస్తి సోవియట్ జోన్‌లో పంచివేయబడింది. అతనికి హానోవర్‌లో పెద్దపొలం ప్రత్యేకించి కేటాయించి వుంచారు. అల్లాంటిభూస్వామికే మరొకరి ఎస్టేటు సోవియటుజోన్‌లో రైతులకు పంచివేయబడింది. అతనికి బ్రిటిష్ జోన్‌లో రెండు ఎస్టేట్లు కట్టిపెట్టేరు. ఈ విధంగా అక్కడి జమీందార్లు పనిపడనట్లు పైనుంచి కూడా తీసుకొచ్చి రైతుల గొంతు పిసుకుతున్నారు.

అన్నీ రైతుల నెత్తికే

సోవియటు జోన్‌లో భూస్వాముల ఎస్టేట్లు పంచిపెట్టడమేకాకుండా రైతులకు వ్యవసాయ పరికరాలూ, విత్తనాలూ, ఇతరవస్తువులుకూడా సప్లయి చేసేరు. దీనివలన అంతవరకూ వ్యవసాయం చేయబడ్డవీ, చేయబడనివీ కూడా త్వరలో వ్యవసాయంలోకి తెచ్చేటందుకు రైతులు ఆతురత చూపించేరు. దానితోడు ఆహార పదార్థాలకొరతలో వారికి స్థానం లేకుండా చేసెయ్యడంవలన వారివేపునుంచి కూడా ప్రమాదం లేకపోయింది.

కాని పడమర జర్మనీలో అలాగకాదు. బ్రిటిష్‌జోన్‌లో వ్యవసాయశాఖకి డైరక్టరుగా నియమించబడినతడు ఒక పెద్ద జమీందారు. ఆయన రైతుల వ్యవసాయం చేయాలనే ప్రోత్సాహం కలిగించడానికి బదులు నిరుత్సాహం కలిగించేడు. రైతుల వుత్పత్తికి తక్కువ ప్రతిఫలం నిర్ణయించడం పన్నులు ఎక్కువచేయడంతో రైతాంగం "మన కెందుకొచ్చిన గొడవా" యిది అనే స్థితికి వచ్చేరు.

ఫలితంగా వారిలో వ్యవసాయంచెయ్యాలి, ఎక్కువ పంట పండించాలి అనే ఉత్సాహం నశించింది. దానికి ఫలితం ఆహార పదార్థాల కొరత,

సోవియట్లపై రుద్దుతున్నారు

తాము అవలంబించిన ఈ కుటిల నీతివలన ఏర్పడిన దుస్థితికి సోవియటు యూనియను సాయపడ్డంలేదని బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలు గోలపెట్టుతున్నాయి. జర్మనీదేశం అంతా ఏకముఖంచేసి, ఒకే ఒక ఆర్థికనీతి నవలంబించి ఎగుమతి దిగుమతులు సాగిస్తే తప్ప పడమర జర్మనీలో ఆహారస్థితి బాగు పడ్డానికి అవకాశంలేదని వారు చెప్తారు. దానికి వాదంలో బలంకోసం జర్మనీయొక్క ఆహార పదార్థాలు ఎప్పుడూ తూర్పు జర్మనీలోనే వుత్పత్తి అయ్యేవని చెప్తున్నారు.

ఇది అంతా తమ బాధ్యతల్ని ఎవరిమీదనైనా రుద్దెయ్యాలనే ఆతురత తప్ప మరేమీ కాదు.

తూర్పు జర్మనీలో జర్మన్లు చాలా తీవ్రముగా ప్రతిఘటించేరు. ఫలితంగా భయంకర యుద్ధాలు జరిగి సర్వమూ విధ్వంసం అయింది. అయినా విద్రోహశక్తుల్ని నాశనం చేసి, ప్రజాతంత్రశక్తులకి ప్రోత్సాహం ఇచ్చి అధికారంలోకి తేవడంవలన తూర్పుజర్మనీలో ప్రజలు తిండి తినగలుగుతున్నారు

పడమర జర్మనీ విషయం అలా కాదు. అవైపున జర్మనుసేనా నాయకులు ప్రతిఘటన ఇవ్వకుండా లొంగిపొయ్యేరు. అవైపున జర్మను భూభాగంలో చెప్పదగిన యుద్ధాలేవీ జరగలేదు. అంతేకాదు. శ్లెస్విగ్ హోల్‌స్టీన్ మొదలయిన రాష్ట్రాలు ఇతరచోట్లకి ఎగుమతి చేసేందుకు తగినంత ధాన్యాన్ని వుత్పత్తిచేసేవి ఇదివరకే. అలాంటప్పుడు హఠాత్తుగా సంక్షోభం ఎందుకు వచ్చింది? అక్కడ ప్రజలకిచ్చే రేషన్లు గత 3 మాసాల్లో రెండు మార్లు తగ్గించవలసిన అవసరం ఎందుకొచ్చింది?

కేవలం బ్రిటను, అమెరికాలు అవలంబించిన ప్రజాతంత్ర వ్యతిరేక పంథా తప్ప వేరుకాదు. చవకగా భూముల్ని రైతులు కమ్ముకొమంటూ, ఈ మధ్య పడమర జర్మనీలో భూమి సంస్కరణపేరిట మహా ప్రచారం చేస్తున్నారు. ఆ అమ్మేభూములు ఏదో పేరిట మళ్ళీ జమీందార్ల చేతులలోనే చిక్కుతాయిగాని రైతులకు అందవనీ, ఇదివట్టి బూటకసంస్కరణమనీ అందరూ ఎరుగుదురు.

కాని, అలాంటివి జరగడమే లేదు. పడమర జర్మనీలో బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలు జర్మను ప్రజాతంత్ర శక్తులకి ప్రోత్సాహం ఇవ్వదలచుకోలేదు. జర్మనీలోని విప్లవ వ్యతిరేకులకి మద్దతు నివ్వాలనే వారి సంకల్పం. అందుకే భూమిసంస్కరణలకి అంగీకరించకున్నది

సోవియటు వ్యతిరేకతే కారణం

జర్మనీలోని భూస్వాములకి ఇంగ్లండులో పలుకుబడిగల స్నేహితులున్నారు. సోవియటుకి విరుద్ధంగా కూటంగా ఏర్పడగల పడమటి రాజ్యాలలో, పశ్చిమ జర్మనీ ముఖ్యపాత్ర వహించాలని వారి యోచన. అందుకే జర్మను భూస్వాముల్ని కదపక పోవడంగా, రైతులకి ప్రోత్సాహం ఇవ్వక పోవడమూను

సోవియట్ వ్యతిరేక ప్రచారం

ప్రవ్దా విమర్శ

లండన్, జూలై 10

బ్రిటన్-అమెరికాలు తమ అధీన జర్మన్ ప్రాంతాలలో, సోవియట్ వ్యతిరేక సంస్థలను ప్రోత్సాహపరచి సహాయం చెస్తున్నాయని ప్రవ్దా అంటించింది.

(13 వ పేజీ తరువాయి)

యూదునాయకుల ధోరణి

యూదు నాయకుల ధోరణికి, డాక్టరు వీజ్‌మన్ (ప్రపంచ యూదు సంఘాధ్యక్షుడు) ఉదాహరణంగాలు. ఇతడు మొదటి ప్రపంచ యుద్ధకాలంనుండీ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని బలపరచిన వ్యక్తి. బ్రిటిష్ హైకమీషనర్ కన్నింగ్‌హామ్‌తో మంతనాలాడి యిప్పుడు అట్లీ మొదలైనవారితో మంతనాలాడటానికి లండన్ వెళ్ళాడు. "బ్రిటన్‌తో సహకారం చేయడమే యూదుల రాజనీతి." అని యితడన్నాడు. యుద్ధానంతరం తాను పాలస్తీనాకు వచ్చి, యూదు రహస్య సంస్థను (హగానా-మితవాదులది) అదుపు ఆజ్ఞలో పెట్టనన్నాడు.

అయితే పాలస్తీనా విషయంలో బ్రిటిష్-అరబ్బు సామ్రాజ్యవాదులకు ఘర్షణకూడా వస్తున్నది. కారణం పాలస్తీనాలో వారి స్వార్థమే.

బ్రిటన్ అమెరికాల స్వార్థం

పాలస్తీనాలోని ఘర్షణలకు కారణం బ్రిటన్ అమెరికాల స్వార్థమే అంటూ, మాస్కోరేడియో వ్యాఖ్యాత జూలై 3 న ఇలా విమర్శించాడు

"తమ పెత్తనాన్ని నిలబెట్టుకోడానికిగాను అరబ్బు - యూదుల మధ్య తగాదాలు పెంచ డానికై, బ్రిటన్ తీవ్రచర్యలు గైకొంది ఇక అమెరికాలో, యూదుల వోట్లను సంపాదించ డానికిగాను, వివిధ పోలీసులు, పాలస్తీనాలో యూదుల కోర్కెలను సమర్థించుతున్నాయి."

జూలై 6 వ తేదీన "డైలీ వర్కర్" (బ్రిటిషు కమ్యూనిస్టు పత్రిక) విలేఖరి ఇలా వ్రాస్తున్నారు:- "పడమటి ఆసియాలో బ్రిటన్, మితవాద అరబ్బునాయకులలో తమ పలుకుబడిని దృఢపరచు కోవాలని చూస్తోంది. ఇది అమెరికాకు ఇష్టంలేదు. గత వారం ట్రూమన్ ప్రకటన 13 వ తేదీం పాలస్తీనా విచారణ కమిటీ రిపోర్టుపై లండనులో చర్చలు ఎలావుంటాయో తెలియజేస్తుంది. ఏమైనాసరే యూదులను పాలస్తీనాలోకి పంపాలనీ అమెరికా పట్టుబడుతోంది."

బ్రిటన్ అమెరికాకు లొంగిపోతుందా?

13 వ తేదీన బ్రిటన్‌లో పాలస్తీనా విచారణ కమిటీ రిపోర్టును అమలుపరచే విషయం చర్చించడానికి అమెరికాఅధ్యక్షుడు మంత్రులతో ముగ్గురు రాయబారులను పంపాడు. అమెరికాకు లోకగా తమ ఆర్థిక విధానాన్ని ముడిపెట్టిన బ్రిటన్, కొంతవరకు అమెరికాకు లొంగక తప్పదు అప్పుడే అమెరికా పత్రికల్లో. జూలై 29న అరెస్టు చేసినయూదులను పాలస్తీనా ప్రభుత్వం వదిలివేసింది. సైనికులు గస్తీని మాని యథాస్థానాలకు పోయారు.

ఈపరిస్థితులలో పరిష్కారమార్గ మేమిటి?

పరిష్కార మార్గం

పాలస్తీనా సమస్యను మిత్రరాజ్యసమితిలో పెట్టాలని ఆదేశ కమ్యూనిస్టుపార్టీ కోరింది బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీకూడా ఈకోర్కెను సమర్థించుతూ జూలై 6 వతేదీన ప్రకటించింది.

"పాలస్తీనా యూదులఅరబ్బుల హక్కులను ప్రయోజనాలనుకాపాడే స్వతంత్ర రాజ్యంగాపరిణమించాలి. ఈ స్వతంత్ర పాలస్తీనా అరబ్బు యూదు జాతులు రెండింటికీ చెందినదై వుండాలి.

"ఈలోగా బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు తమతమ దేశాలకు యూదులవచ్చి నివాస మేర్పరచుకొనడానికి సౌకర్యాలు కల్పించాలి. పాసిస్టు అత్యాచారాలకు బలియైనవారిలో 1 00 000 మంది బ్రిటన్‌లోనివసించడానికి అనుమతిస్తున్నారు. అలాంటిది, యూరప్‌లో పాసిస్టుల బారినుండి బాధపడిన ఇతర దేశ యూదుల్లో కొంతమందికి ఇలాంటి సౌకర్యాలు కలిగించడం వీటికి కష్టంకాదు."

జర్మనీ విభజనకు మేము అంగీకరించము

జర్మనీని వ్యవసాయ దేశంగా చెయ్యడం మా అభిమతంగాదు

విదేశాంగ మంత్రుల సభలో మాలటోవ్

జూన్ 15 వ తేదీన ప్రారంభమయిన విదేశాంగ మంత్రుల (అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియటు) సమావేశం యీ నెల 12 వ తేదీ రాత్రితో ముగిసింది.

జర్మనీ, ఆస్ట్రియా సమస్యలపై ఒక నిర్ణయానికి రాకముందే సభ ముగించవలసి వచ్చింది.

ఇటలీ, రుమేనియా, బల్గేరియా, హంగరీ, ఫిన్లండు దేశాల సంధిపత్ర ముసాయిదాలలో ఇదివరకు చర్చించని వాటినన్నిటిని శాంతిమహాసభలోనే చర్చించడానికి అంగీకరించారు. వీటి అన్నిటిలోను ముఖ్యమైన ఇటలీ సంధిపత్రం విషయంలో, క్రిందటివారమే పరిష్కారం కుదిరింది. ఈ వారం విదేశాంగ మంత్రుల సభలో ప్రాముఖ్యంగా చర్చకు వచ్చిన విషయాలు రెండు. (1) శాంతి మహాసభ కార్యక్రమ నిబంధనావళి. (2) జర్మనీ సమస్య.

శాంతి మహాసభ

ఇటలీ సంధిపత్ర విషయంలో ఒక ఒడంబడిక కుదురగానే, ఇంకా కొన్ని సంధిపత్రాల వివరాలపై చర్చలు ముగియక పోయినా, శాంతి మహాసభను పిలవడానికి మాలటోవ్ తన అంగీకారం తెలియజేశాడు. జూలై 29 న శాంతిమహాసభను పిలవాలని 4 వ తేదీన అంగీకారం కుదిరింది.

శాంతి మహాసభకు ఆహ్వానాలతోపాటు, కార్యక్రమనిబంధనావళిని తయారుచేసి పంపాలని మాలటోవ్ కోరాడు. ఇందుకు బ్రిటన్ అమెరికాలు వ్యతిరేకించాయి. శాంతి మహాసభలోనే కార్యక్రమ నిబంధనావళి ఏర్పరచాలని పట్టుబట్టాయి.

ఇంతేగాక శాంతి మహాసభకు ఆహ్వానం పంపే హక్కు, విషయంలోగూడ, బ్రిటన్ అమెరికాలు కొత్తపేచీ లేవనెత్తాయి. మాస్కో ఒడంబడిక ననుసరించి, ఇటలీ మొదలయిన 5 యూరోపియన్ దేశాల సంధిపత్రాలనుగురించి చర్చించిన నాల్గు రాజ్యాలే (బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, సోవియటు) ఆహ్వానించే రాజ్యాలుగా ఉండాలని మాలటోవ్ అన్నారు. ఈ నాల్గింటి తరఫున ఫ్రాన్సు ఆహ్వానాలు పంపాలన్నారు.

బెవిన్ బైర్నెస్లు చైనాను కూడా ఆహ్వానం పంపే దేశాలలో కలపాలని పట్టుబట్టారు. ఇందుకు మాలటోవ్ అంగీకరించలేదు. ఇది మాస్కోఒడంబడికకు విరుద్ధమన్నాడు. సంధి పత్రాలు చర్చించడానికి సమావేశమయిన అగ్రరాజ్యాలు నాలుగే ఆహ్వాన సంఘంగా ఉండాలని అన్నాడు. అమెరికా ప్రోత్సాహంతో తమదేశంలోని కమ్యూనిస్టులపై దండయాత్ర సాగించుతున్న చైనాకు, మాస్కోఒడంబడికలో లేని ఈస్థానాన్ని ఇపుడు కల్పించవలసిన అవసరంలేదని మాలటోవ్ భావించియుండవచ్చు.

చైనావల్ల ఎంతో గౌరవం ప్రదర్శించినట్లు కనపడినట్లు, బ్రిటను అమెరికాల నిజతత్వం ఒక సమయంలో బయల్పడింది. కార్యక్రమ నిబంధనావళి నేర్పరుకుండా ఆహ్వానాలు పంపే పక్షంలో చైనాను వదలివేయడానికి, బెవిన్ బైర్నెస్లు తాము సిద్ధమన్నారు.

చివరకు మాస్కో నిర్ణయాలననుసరించి అగ్రరాజ్యాలు నాల్గింటి తరపుననే శాంతి మహాసభకు ఆహ్వానాలు పంపాలని నిశ్చయింపబడింది. 9 వ తేదీన ఫ్రాన్సు ఆహ్వానాలు పంపాలని 21 రాజ్యాలకు టెలిగ్రాముల ద్వారా పంపింది. అరోజు సాయంత్రమే విదేశాంగమంత్రులు అంగీకరించిన కార్యక్రమ నిబంధనావళినికూడా పంపింది.

ఈ నిబంధనావళిని మార్పు చేయడానికి శాంతి మహాసభకు హక్కు వుంటుంది. ఒక్కొక్క మాజీ శత్రుదేశసమస్యను చర్చించడానికి ఒక ఉపసంఘాన్ని. మొత్తం యావత్తు సభకూ 21 దేశాల ప్రతినిధులతో గూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు. ప్రత్యేక సమస్యలపై సలహా ఈయడానికి సైనిక, న్యాయ, ఆర్థికసంఘాలు మొదలైనవి నియమించబడ్డాయి.

జర్మనీ సమస్య

జర్మనీలో నాజీశక్తులను, అభివృద్ధినిరోధకశక్తులను నాశనంచేయడం, యుద్ధానికిపనికివచ్చే పరిశ్రమలను నిర్మూలించడం, తిరిగి యుద్ధానికి తలపడకుండా జర్మనీ ఆర్థిక విధానాన్ని అదుపులో వుంచడం, పోట్స్‌డం నిర్ణయాలలో (జర్మనీ విషయంలో) ముఖ్యమైనవి. యుద్ధ పరిశ్రమలను నిర్మూలించి, సోవియటుకు నష్టపరిహారాలక్రింద వాటిని బనుకట్టడముకూడ ఒక ముఖ్యనిర్ణయం.

కాని, సోవియటు అధీన ప్రాంతంలోతప్ప తక్కినవాటిలో ఇవి అమలు జరగడంలేదు. సోవియటు తన అధీనంలోని జర్మన్ జమీందార్ల భూమిని రైతులకు పంచిపెట్టింది. కాని బ్రిటన్, అమెరికాలు ఆ పని చేయలేదు. పరిశ్రమలలో, వెనుకటి హిట్లర్ అనుకూల పారిశ్రామిక వేత్తలనే డైరక్టర్లుగా బ్రిటన్ - అమెరికాల ప్రాంతాలలో నియమించుతున్నారు. సోవియటు తన ప్రాంతంలో, సోషలిస్టు - కమ్యూనిస్టు ఐక్యతను ప్రోత్సహించి, ప్రజాతంత్ర అభిప్రాయాలు తిరిగి తలయెత్తడానికి ప్రోత్సాహమిస్తోంది. కాని బ్రిటిష్ అమెరికా ప్రాంతాలలో, సోషలిస్టు - కమ్యూనిస్టుల మధ్య విభేదాలను కల్పించుకున్నారు. అనేకఏండ్లు నాజీ నిర్బంధాలకు గురిఅయిన సోషలిస్టు కమ్యూనిస్టు నాయకులకు కఠినశిక్షలు విధిస్తున్నారు. ఇంతేగాదు: సోవియటు వ్యతిరేక ప్రచారానికి, హిట్లరు అనుచరులకు ఈ ప్రాంతాలు కరణాలయినాయి. పోట్స్‌డం ఒడంబడిక నిర్ణయంప్రకారం తమ ప్రాంతాలలోని యుద్ధ పరిశ్రమలను నిర్మూలించి, సోవియటుకు ఈయవలసిన నష్ట పరిహారాలను ఈయకుండా ఎగవేస్తున్నారు. యుద్ధ పరిశ్రమలను నిర్మూలించడం అవివేకారు, తమకు అనేక కోట్ల పౌనులు ఖర్చవుతున్నదనీ, అందుచే ఇలా చేయవలసి వచ్చిందనీ సాకులు చెబుతున్నారు.

పోట్స్‌డం నిర్ణయాలను ఇలా అమలుపరచక ముందే, అంటే జర్మనీలో నాజీ శక్తులను నాశనం చేయకముందే, దానితో 25 ఏండ్ల ఒడంబడికను చేసుకోవాలని సూచించాడు. తిరిగి యుద్ధానికి తలపడే శక్తి జర్మనీకి లేకుండా చేయకముందే, జర్మనీలో ఒకే కేంద్రీకృత ఆర్థికవిధానం ప్రవేశపెట్టాలని బైర్నెస్ సూచించాడు. బెవిన్ కూడా ఇందుకు తాళంవేశాడు. ఇలా కేంద్రీకృత ఆర్థిక విధానం ప్రవేశపెట్టకపోతే, తమ అధీన ప్రాంతాలనుండి, సోవియటుకు ఇవ్వవలసిన నష్టపరిహారాలను చెల్లించమని బెవిన్ బెదిరించాడు.

జర్మనీని అనేక భాగాలుగా విభజించి ఒక ఫెడరేషన్‌గా చేయాలని బెవిన్ ఇదివరలో సూచించాడు. కాని ఈవారం చర్చలలో దాని విషయం తీసుకురాలేదు, కాని బైర్నెస్ సూచనలన్నిటికీ ఇతడు తాళంవేశాడు,

ఫ్రాన్సు, తాము జర్మనీనుండి రూర్, రైన్‌లాండ్, సార్‌లను విడదీయాలని కోరుతున్నామని చెప్పింది. అయినా తాత్కాలికంగా బైర్నెస్ సూచించే, కేంద్రీకృత ఆర్థిక విధానానికి తాము అంగీకరించ గలమని చెప్పారు.

మాలటావ్ జవాబు

మాలటావ్ తీవ్రంగా బైర్నెస్ ప్రతిపాదనను ఎదుర్కొన్నాడు. మాలటావ్ వాదనలోని ముఖ్యాంశాలివి.

(1) జర్మనీ తిరిగి ఆయుధాలను చేపట్టకుండా తగిన గ్యారంటీ బైర్నెస్ సూచనలో ఏమీలేదు. జర్మనీతో ఒడంబడిక 25 ఏండ్లు గాక 40 ఏండ్లు ఉండాలి, (2) జర్మను భారీ పరిశ్రమలను నిర్మూలించే విషయంలో, పోట్స్‌డం, యాల్టా ఒడంబడికల నిర్ణయాలకు ఇది అనుగుణ్యంగాలేదు. జర్మను యుద్ధ పరిశ్రమలను తొలగించే విషయం ఈ ఒడంబడిక (బైర్నెస్ సూచన) లో లేదు. (3) నాజీజం తిరిగి తల యెత్తకుండా తగిన గ్యారంటీనిచ్చే రాజకీయ వాతావరణాన్ని ఈ ఒడంబడిక సృష్టించడంలేదు. (4) సోవియటుకు జర్మనీ చెల్లించవలసిన యుద్ధ నష్టపరిహారాలను నిశ్చితం చెల్లించే నిబంధన ఇందులోలేదు. (5) జర్మనీని మిత్రరాజ్యాలు ఆక్రమించుకొనే కాలపరిమితిని ఈ ఒడంబడిక తగ్గించుతోంది. (6) జర్మనీలో నాజీతాన్ని ముందుకూడా రద్దుపరచే ప్రయత్నాలు ఇందులో లేవు.

తర్వాత, పశ్చిమ జర్మనీలో మిత్రరాజ్యాలు పోట్స్‌డం నిర్ణయాలను అమలు పరచడంలేదనిమాలటోవ్ అందించారు.

ఒక్క సోవియటు అధీన జర్మనీలోనే, భూమి రైతులకు పంచబడిందనీ, పశ్చిమ జర్మనీలో ఆపని చేయలేదని మాలటోవ్ అన్నాడు. జర్మను గుత్తవ్యాపార సంస్థలను కూడా పశ్చిమ జర్మనీలో రద్దుచేయలేదని మాలటోవ్ విమర్శించాడు. యుద్ధ నష్టపరిహారాల విషయమై పోట్స్‌డం సభలో గావించిన నిర్ణయాలను, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అమలుపరచలేదని మాలటోవ్ ఆక్షేపించాడు. ఇంతేగాక పశ్చిమ జర్మనీలో, సైనికులను నిరాయుధం చేయడం సరిగా జరపలేదన్నాడు. దురాక్రమణ చేయడానికి వీలులేకుండా జర్మనీ ఆర్థికపరిస్థితిని అదుపులో వుంచేందుకు, విదేశాంగ మంత్రులు ఒకప్లాను వేయాలన్నాడు. అప్లాను వేసేదాకా జర్మనీలో పరిస్థితులు విచారించడానికి విచారణ కమిటీలు వేయడంవల్ల లాభంలేదన్నాడు.

జర్మనీ పరిశ్రమలను పూర్తిగా నిర్మూలించాలని సోవియటు యెప్పుడూ చెప్పలేదనీ, యుద్ధపరిశ్రమలను మాత్రం తొలగించాలని అన్నదనీ మాలటోవ్ చెప్పాడు. జర్మనీని వ్యవసాయ దేశంగా మార్చడానికి తాము ప్రతికూలురమని అన్నాడు. జర్మనీనుండి రూర్‌ను విడదీయడాన్ని కూడా, మాలటోవ్ పూర్తిగా వ్యతిరేకించాడు.

జర్మనీవిషయంలో రష్యా విధానాన్ని విదేశాంగ మంత్రుల సభలో మాలటావ్ వివరిస్తూ, జర్మన్ ప్రజల అనుమతిలేకుండా జర్మనీలో ఫెడరేషన్ స్థాపించడంగాని, విడదీయడం గాని జరగరాదన్నాడు.

పరాజితుడైన శత్రువుపై ప్రతీకారం సక్రమమైన విధానం కాదని, జర్మనీని వ్యవసాయక ప్రధానమైన దేశంగాగాక, పరిశ్రమలను పెంపొందించాలని అన్నాడు.

జర్మనీ శాంతి పరిశ్రమలనుకూడా అభివృద్ధిచెయ్యాలని, అయితే జర్మన్ పరిశ్రమలు తిరిగి యుద్ధ పరిశ్రమలుగా మారకుండా జాగ్రత వహించాలని అతడు అన్నాడు.

జర్మనీ తరఫున మిత్రరాజ్యాలతో, శాంతి ఒడంబడికపై సంతకం చెయ్యగల కేంద్ర ప్రభుత్వ స్థాపనకు ప్రాతిపదికగా కేంద్ర పరిపాలక సంస్థలను నెలకొల్పాలని మాలటావ్ అన్నాడు.

ఈజిప్టులో అతివాదులపై దాడి

బ్రిటిష్ ఆక్రమణ నిరసన దిన సందర్భంలో


1882 లో, (64 ఏండ్ల క్రితం) జూలై 11 వ బ్రిటను ఈజిప్టును ఆక్రమించింది. తమ స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకున్న ఆ దుర్దినాన్ని శోకదినంగా పరిగణించి 11 వ తేదీన సమ్మెలు, ప్రదర్శనలు జరుపమని జాతీయ వాదులు, వాఫ్డిస్టులు (అతివాదజాతీయవాదులు) కొట్లా (వాఫ్డునుండి విడిపోయిన ఒక శాఖ) యువజన సంఘాలు సందేశమిచ్చాయి. ఈజిప్టు ప్రభుత్వం వాటిపై నిషేధం పెట్టింది. ప్రదర్శనలను పూర్తిగా మానివేయాలని హెచ్చరించింది. ప్రదర్శనలు చేయవలసిందని హెచ్చరించిన పత్రికలను అలెగ్జాండ్రియాలో, ఇవాళ పోలీసులు స్వాధీన పరచుకొన్నారు.

ఈజిప్టు ప్రభుత్వం సమ్మెను భగ్నం చేయడానికి ఈ వేళ 1000 మందిని అరెస్టు చేసింది. వారిలో 200 మంది అతివాద పక్షాలకు చెందిన యువజన నాయకులు. కైరోలో ప్రొద్దు పొడిచీ పొడవంతోనే, పోలీసులు కొన్ని ఇండ్లను సోదాచేసి కమ్యూనిస్టులను, వాఫ్డుపార్టీవారిని మొత్తం 160 మందిని అరెస్టుచేశారు. కొంత కమ్యూనిస్టు సాహిత్యాన్ని, కరపత్రాలను పట్టుకొన్నారు. ఈజిప్టు ప్రధాని అలెగ్జాండ్రియా నుండి ప్రత్యేకంగా ఈసోదాలను, అరెస్టులను చేయించడానికి ఇక్కడికి వచ్చాడట. ఈజిప్టు ప్రధాని సిద్ధికిపాషా ఒక ప్రకటనచేస్తూ, దేశంలో శాంతి భద్రతలను కాపాడ్డానికి కమ్యూనిస్టుల్ని అరెస్టుచేయడం, వారి ఆపీసులను స్వాధీనపర్చుకోవడం అవసరమయా యని తెలియజేశాడు. ప్రస్తుత ప్రభుత్వంవల్ల ప్రజల్లో ద్వేషభావం కలిగించి, సాంఘిక విప్లవం తేవడమే కమ్యూనిస్టుల ఉద్దేశ్యమన్నాడు.

రాయబారాలు మానివేయండి

సుడాన్ ప్రతినిధుల నాయకుడు ఇస్మాయిల్ ఎల్ అజరి, ప్రధాని సిద్ధికిపాషాకు ఒక లేఖ వ్రాస్తూ బ్రిటనుతో రాయబారాలు మానివేయండని సలహానిచ్చాడు.

1936 ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడికను రద్దుచేయాలని: ఈజిప్టునుండి బ్రిటిషు సేనలు వెళ్ళిపోయే సమస్యను ఈజిప్టుతో సుడాన్ను కలపాలనే సమస్యను భద్రతాసంఘంలో పెట్టవలసిందని కూడా కోరాడు.



మా తీర్మానాన్ని (రాజ్యాంగ నిర్మాణసభమీద) అంగీకరించక తప్పదని పటేలు ఉపన్యాసం: దానిని ఆజాదు బలపర్చడం: గాంధీజీ నైతికసమర్థన: జయప్రకాష్ పల్లీలు: పటేలు సన్నిధికి రంగా చేరుకోవడమూ చూడండి పై చిత్రంలో

★

ఆంధ్రలో రైతు ఉద్యమం

వెలువడింది — వెల 0—6—0

రచయిత: నండూరి ప్రసాదరావు

ఆంధ్రలో రైతు ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది? రైతులు సాగించిన పోరాటాలు ఏమిటి? ఆనాటికి, ఈనాటికి రైతు ఉద్యమంలో వచ్చిన మార్పులు ఏమిటి? నేడు రైతు ఉద్యమము ఎంత బలమైన ఉద్యమంగా నిర్మింపబడిందో తెలుసుకోవాలంటే చదవండి!

ప్రచురణకు:

ప్రజాశక్తి ప్రచురణాలయం,

బెజవాడ

★



ఆటంబాంబును చూపించి ప్రపంచాన్ని భయపెడుతోంది అమెరికన్ సామ్రాజ్యవాదం

Edited, Printed & Published by Katragadda Balagopala Rao at the Prajasakti Press Moghalrajapuram Bezwada
Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE